వరుసగా మూడవ ఏడాది..
“వైఎస్సార్ ఆసరా”
మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుండి ఏప్రిల్ 5 వరకు 10 రోజుల పాటు పండగ వాతావరణంలో అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ఏలూరు జిల్లా దెందులూరులో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం f: fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53, పేజీలు : 10+6 వెల : 6.50

వరుసగా మూడవ ఏడాది..
“వైఎస్సార్ ఆసరా”
నేడు అందిస్తున్న రూ. 6,419.89 కోట్లతో కలిపి “వైఎస్సార్ ఆసరా” క్రింద ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 19,178 కోట్లు..

## సంక్షేమం, సామాజిక న్యాయం, సాధికారత - జగనన్న ప్రభుత్వంలో మహిళలే మహారాణులు..

మాతృమూర్తులకు బిడ్డగా, ఆడపడుచులకు అన్నగా.. వేసే ప్రతి అడుగులోను, చేసే ప్రతి ఆలోచనలోనూ మహిళా పక్షపాతమే..

వరుసగా మూడవ ఏడాది..

# “వైఎస్సార్ ఆసరా”



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

గత ప్రభుత్వం రుణాలు కట్టొద్దు పొదుపు సంఘాల తరపున మేమే చెల్లిస్తామని 2014లో హామీ ఇచ్చి ఎగ్గొట్టిన కారణంగా..

.. రాష్ట్రవ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ.. 4 వాయిదాల్లో అదే అక్కచెల్లెమ్మలకు 2019 ఎన్నికల నాటికి SLBC తుది జాబితా ప్రకారం ఉన్న రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే చెల్లిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇప్పటికే 2 విడతల్లో రూ. 12,758 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న రూ. 6,419.89 కోట్లతో కలిపి “ వైఎస్సార్ ఆసరా” క్రింద ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 19,178 కోట్లు

**ఇప్పుడు మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుండి ఏప్రిల్ 5 వరకు 10 రోజుల పాటు పండగ వాతావరణంలో 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ఏలూరు జిల్లా దెందులూరులో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..**

గత ప్రభుత్వం ఒక వైపు రుణాలు మాఫీ చేస్తామని చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ పథకాన్ని సైతం ఎగ్గొట్టి రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. సుమారు రూ. 3,036 కోట్ల వడ్డీని అక్కచెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధ వడ్డీతో సహా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. తద్వారా “ఎ” గ్రేడ్ లో ఉన్న సంఘాలు కూడా “సి”, “డి” గ్రేడ్ ల్లోకి పడిపోయాయి.. NPAలు 18.36 శాతానికి చేరాయి..

జగనన్న ప్రభుత్వంలో “వైఎస్సార్ ఆసరా”, “వైఎస్సార్ సున్నావడ్డీ”ల ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు తిరిగి క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు (NPA) కూడా అప్పట్లో ఉన్న18.36 శాతం నుండి 0.45 శాతానికి తగ్గాయి.. 99.55 శాతం రికవరీతో అక్కచెల్లెమ్మల ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు విరబూసాయి..




## అమ్మ కడుపులోని బిడ్డ నుండి...
## ఆప్యాయంగా ఆశీర్వదించే అవ్వల వరకు..
## అక్కచెల్లెమ్మలకు అన్ని దశల్లోనూ
## అండగా నిలచి ఆదుకొంటున్న జగనన్న ప్రభుత్వం..

- గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కొరకు "వైఎస్సార్ సంపూర్ణ పోషణ" ద్వారా సంపూర్ణ పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం పంపిణీ..
- మనబడి "నాడు - నేడు" ద్వారా కౌమార బాలికల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాఠశాలల్లో ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు రూపురేఖలు మారిన ప్రభుత్వ బడులు..
- "స్వేచ్ఛ" పథకం ద్వారా కిశోర బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్ కిన్స్ పంపిణీ..
- మహిళల భద్రత కోసం దిశయాప్, దిశ పోలీస్ స్టేషన్‌లు, గ్రామ/వార్డు సచివాలయాలలో మహిళా పోలీసులు..
- పేద తల్లిదండ్రులు తమ పిల్లలను కనీసం 10వ తరగతి వరకు చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించేలా ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం..
- అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీదే ఇళ్లపట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. ఇప్పటికే 30.76 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ. 22 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.. తద్వారా ప్రతి అక్కచెల్లెమ్మకు రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు లబ్ధి..
- 1వ తరగతి నుండి 12 వ తరగతి వరకు పిల్లలను బడికి పంపే పేద తల్లులకు " జగనన్న అమ్మఒడి " ద్వారా ఏటా రూ.15,000 ఆర్థిక సాయం..
- ఆర్థికాభివృద్ధి, సాధికారతే లక్ష్యంగా "వైఎస్సార్ ఆసరా".. గత ప్రభుత్వం మాఫీ చేస్తానని ఎగ్గొట్టిన దాదాపు రూ. 25 వేల కోట్ల రుణ బకాయిలను నాలుగు వాయిదాల్లో చెల్లిస్తూ పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి, తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయూత అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- అక్కచెల్లెమ్మల రుణాలపై వడ్డీ భారాన్ని జగనన్న ప్రభుత్వమే భరిస్తూ "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం..
- 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్ళలో అదే అక్కచెల్లెమ్మలకు రూ. 75,000 అందిస్తూ వారికి జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించి వారి కాళ్ళపై వారు నిలబడేలా "వైఎస్సార్ చేయూత" ద్వారా తోడ్పాటు..
- 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెల్లెమ్మలకు 5 ఏళ్ళపాటు ఏటా రూ.15,000 చొప్పున రూ. 75,000 ఆర్థిక సాయం అందించే "వైఎస్సార్ కాపు నేస్తం"..
- "వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ లతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) 3 ఏళ్లపాటు ఏటా రూ. 15,000 చొప్పున రూ. 45,000 అందజేత..
- వితంతువులు, ఒంటరి మహిళలు, 60 ఏళ్లు పైబడిన అవ్వలకు "వైఎస్సార్ పెన్షన్ కానుక" అందిస్తున్నాం.. దేశంలో ఎక్కడా లేని విధంగా తోడుగా నిలబడుతూ..
- ఇవి కాక జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ఆర్థిక సాయం తల్లుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా వారి బిడ్డల ఉజ్వల భవితకు భరోసా కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- బెల్టు షాపుల రద్దు ద్వారా అక్కచెల్లెమ్మల కుటుంబాల్లో సుఖశాంతులు..

**ఇది జగనన్న ప్రభుత్వం.. మహిళా పక్షపాత ప్రభుత్వం...**

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా.. అమూల్, హిందూస్తాన్ యూనిలివర్, ఐ.టి.సి., పి & జి, అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, కాలీగుడి, జియాన్, నినె, ఇర్మా, ఆయేకార్ట్, మహీంద్ర & ఖేతి వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపార మార్గాలు చూపించడంతో పాటు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్న ప్రభుత్వం..

కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులతో అనుసంధానం చేసి జగనన్న ప్రభుత్వం అందించిన సహకారంతో ఇప్పటి వరకు 9,86,616 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర వ్యాపారాలు చేపట్టి నెలకు రూ. 7,000 నుండి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు.. అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్‌లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ. 5 నుండి రూ.15 వరకు అదనపు ఆదాయం...

### అక్కచెల్లెమ్మలకు ఉద్యోగ, రాజకీయ సాధికారత

- వాలంటీర్ ఉద్యోగాలు 2.65 లక్షల మందికి ఇస్తే వీరిలో 1.33 లక్షల మంది మహిళలే.. 1.34 లక్షల గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగాల్లో సైతం 51 శాతం మహిళలకే..
- రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టుల్లో ఏకంగా చట్టం చేసి మరీ 50 శాతం మహిళలకే కేటాయింపు.. నామినేటెడ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్లు గా 51 శాతం మహిళలకే.. డైరెక్టర్, మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్, రాజకీయ నియామకాల్లో 50% పైగా పదవులు అక్కచెల్లెమ్మలకే..
- శాసన మండలిలో తొలిసారిగా డిప్యూటీ చైర్‌పర్సన్‌గా మహిళకు అవకాశం.. కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా, హోం మంత్రిగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు అవకాశం..
- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు మెంబర్, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ పదవుల్లో 50-60% పైగా మహిళలకే..

### వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు గత 45 నెలల్లో మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి...

| పథకం పేరు | మహిళా లబ్ధిదారులు | లబ్ధి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | |
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 19,674.34 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,56,143 | 1,518.03 |
| వైఎస్సార్ చేయూత | 26,39,703 | 14,129.12 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHG) | 1,02,16,410 | 3,615.28 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 33,689 | 225.95 |
| వైఎస్సార్ ఆసరా | 78,94,169 | 19,178.17 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 41,77,406 | 40,094.15 |
| వైఎస్సార్ రైతు భరోసా | 22,00,177 | 11,366.08 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 6,68,348 | 1,030.80 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 7,38,760 | 183.46 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 5,55,500 | 477.95 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 2,398 | 8.45 |
| జగనన్న వసతి దీవెన | 22,57,094 | 3,363.05 |
| జగనన్న విద్యా దీవెన | 26,98,728 | 9,947.84 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 30,736 | 87.97 |
| వైఎస్సార్ లా నేస్తం | 1,529 | 12.74 |
| MSME | 14,174 | 1,272.72 |
| అర్చకులు/ఇమామ్‌లు/మౌజమ్‌లు/పాస్టర్లు | 3,865 | 1.89 |
| జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు) | 1,84,665 | 390.37 |
| వైఎస్సార్ బీమా | 68,172 | 1,026.66 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 9,23,331 | 503.33 |
| వైఎస్సార్ EBC నేస్తం | 3,93,537 | 595.86 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 10,41,191 | 3,361.30 |
| నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు | 21,31,564 | 9,151.79 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా | 4,536 | 38.18 |
| **DBT మొత్తం** | **4,36,84,690** | **1,41,255.48** |
| **Non - DBT** | | |
| జగనన్న తోడు | 11,79,137 | 1,902.09 |
| జగనన్న గోరు ముద్ద | 21,63,391 | 1,795.00 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 17,67,200 | 2,992.08 |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు | 30,76,018 | 75,670.05 |
| 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు | 3,48,554 | 460.85 |
| జగనన్న విద్యా కానుక | 25,12,423 | 1,255.21 |
| **Non - DBT మొత్తం** | **1,10,46,723** | **84,075.28** |
| **మొత్తం (DBT + Non - DBT)** | **5,47,31,413** | **2,25,330.76** |

అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి అక్షరాల రూ. **2,25,330.76** కోట్లు..

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి | వైఎస్సార్ ఆసరా - పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసట | శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 25 మార్చి , 2023 నాడు ఉదయం 11 గంటలకు ఏలూరు జిల్లా, దెందులూరులో "వైఎస్సార్ ఆసరా" మూడవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

25-03Pg2exHMNWJQE:Layout 1 3/25/23 12:56 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు నామా నాగేశ్వరరావు తదితరులు

# అనర్హత వేటు

≫ ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పరిగణించబడతారు. ప్రజాప్రతినిధులు దోషులుగా తెలినవేంటనే అనర్హులుగా పరిగణించాలని 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకే లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసినట్లు తెలుస్తోంది. కేరళలోని వాయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి ఎన్నికైన రాహుల్‌గాంధీ ఆర్‌పి చట్టంలోని 102(1)(4)లోని నిబంధనప్రకారం దోషిగా తేలిన తేదీనుంచి అనర్హుడైనట్లు లోక్‌సభ ప్రకటించింది. అయితే లోక్‌సభ సచివాలయానికి అధికారాలు లేవని, ఒక ఎంపిపై అనర్హత వేటు రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌తో సంప్రదించిన తర్వాతనే చేయాల్సి ఉంటుందని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు. లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ట్వీట్‌చేసింది. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఆయన మీకోసం, ఈ దేశం కోసం వీధులనుంచి పార్లమెంట్‌వరకూ నిరంతరపోరాటంచేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సాధ్యమైన ప్రతి ప్రయత్నంచేస్తున్నారని, ఎన్ని కుట్రలు జరిగినా సరే ఎట్టిపరిస్థితుల్లోనయినాసరే ఈ పోరాటం కొనసాగిస్తూనే ఉంటారని, న్యాయపరంగా ముందుకువెళతారని, పోరాటంకొనసాగుతుందని ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌కు ఇటీవల లోక్‌సభలో రాహుల్‌ప్రదర్శించిన మోడీతో ఆదాని ఉన్న ఓ చిత్రాన్ని జతచేసింది. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశానికి రాహుల్ హాజరయ్యారు. ఆ తర్వాత లోక్‌సభ ప్రారంభం కాగానే ఆ సమావేశంలో పాల్గొన్నారు. అయితే ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుకోసం మళ్లీ విపక్షాలు పట్టుబట్టడం, ఆపై అధికారపక్ష సభ్యులు రాహుల్ లండన్‌లోచేసిన వ్యాఖ్యలపై క్షమాపణలుచెప్పాలని పట్టుబట్టిన క్రమంలో సభను స్పీకర్ వాయిదా వేసారు. దీనితో రాహుల్‌కూడా సభనుంచి నిష్క్రమించారు. తదనంతరం లోక్‌సభసచివాలయంనుంచీ ఆయన్ను అనర్హుడిగాప్రకటిస్తూ నోటిఫికేషన్‌ను విడుదలచేసారు. రాహుల్‌పై అనర్హత వేటు నేపథ్యంలో దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. అత్యవసర సమావేశం నిర్వహించింది. వేటుపై అప్పీలుకు న్యాయకోవిదులతో సంప్రదింపులు జరుపుతోంది. పార్టీసీ నియర్లతోపాటు అనేక మంది సీనియర్ విపక్ష నేతలు సైతం అనర్హత వేటు అప్రజాస్వామికమని ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.

## ఎలాంటి మూల్యం చెల్లించడానికైనా సిద్ధమే: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 24:** పార్లమెంటు సభ్యుడిగా రాహుల్‌పై అనర్హత వేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు స్పందిస్తూ ఎలాంటి పోరాటా నికైనా తాను సిద్ధమేనని అన్నారు. భారత ప్రజల కోసమే తాను పోరాడుతున్నానని, ఇందుకు ఎలాంటి మూల్యం చెల్లించేందుకైనా తాను సిద్ధమే నని రాహుల్‌చేసిన ట్వీట్ వైరల్ అయింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోనివాయనాడు స్థానాన్ని కూడా ఖాళీ అయినట్లు ప్రకటించింది. ఎన్నికల సంఘం ఇపుడు ఈస్థానం కోసం ప్రత్యేక ఎన్నికను నిర్వహించేందుకు సిద్ధం అవు తోంది. అంతే కాకుండా రాహుల్ నెలరోజులలోపు ఆయనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను కూడా ఖాళీచేయాల్సి ఉంటుంది. బిజెపి ఈ చర్య న్యాయబద్ధమైనదేనని ఒక స్వతంత్ర కోర్టు తీర్పు చెప్పిందని, ఒబిసి కులాలన్నింటినీ రాహుల్ కించపరిచారని బిజెపి వాదించింది. రాహుల్‌పై లోక్‌సభ వేటుపట్ల అన్ని విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో స్పందించాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఇదంతా నియంతృత్వచర్యలకు నిదర్శనమని అన్నారు. అయితే రాహుల్‌గాంధీ టీమ్ దిగువకోర్టునిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేయనున్నది. అయితే రానున్న ఎనిమిదేళ్లపాటు రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హతను కోల్పోయారు.

# 77% పెరిగిన అంతర్గత రుణాలు

≫ ఉన్నాయి. 2021-22 ఆర్థికసంవత్సరంలో రెవెన్యూ ఖర్చులు 4.25శాతం మేర పెరిగాయి. మొత్తంగా రూ.26,380కోట్లు ఖర్చు చేయని నిధులు మురిగిపోయాయి. నిధులు ఖర్చుపెట్టకుండా రెవెనూ ్యలోటు, ద్రవ్యలోటు తగ్గించి చూపేలా ప్రయత్నం జరిగింది. సామాజిక ఆర్థికాభివృద్ధి పథకాల కోసం రుణాలపై ఆధారపడకుండా అదనపు రెవెన్యూవనరుల కోసం ప్రయత్నించాలి. ఆస్తుల కల్పన-ఆర్థికాభివృద్ధి కోసం మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచాలి. ఆశించిన ప్రయోజనాలు పొందేందుకు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలి. హామీలు ఇచ్చే ముందు సంస్థల రుణాల తీర్చే సామర్థ్యాన్ని లెక్కించాల్సి ఉంది. ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండానే రూ.2812కోట్లు ఖర్చు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక కోడ్‌కు విరుద్ధమైన లావాదేవీలు అనుమతించింది. ఆర్థిక సంఘం గ్రాంట్లను పంచాయతీల విద్యుత్తు బకాయిల పేరుతో రూ.1351 కోట్లు మినహాయించారు. స్థానిక సంస్థలకు చెందిన నిధుల్లో ఆర్థిక శాఖ కోత విధించటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. జీపీఎఫ్ ఖాతాల నుంచి రూ.413 కోట్ల డీఏ బకాయిలను డెబిట్ చేసారు. ఖజానా నియంత్రణను ఉల్లంఘించి సీఎఫ్ఎంఎస్ బ్యాక్ ఎండ్ ద్వారా ప్రత్యేక బిల్లులు, సర్దుబాట్లు నిలిపివేయాల్సి ఉంది. రాష్ట్రంలో 17 ప్రభుత్వరంగసంస్థలు, రూ.3,387 కోట్ల నష్టాన్ని చవి చూసాయి. ఏపీ డిస్కంలు గణనీయమైన నష్టాలను నమోదు చేసాయి. డిస్కమ్‌లకు, నీటి పారుదల ప్రాజెక్టులకు చెల్లించాల్సి బకాయిలు మరో రూ.17,804 కోట్లుగా ఉంది. వీటిని బడ్జెట్‌లో చూపక పోవడంతో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనా నిధులపై శాసనసభ నియంత్రణ కోల్పోయేందుకు కారణమైంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఏపీ 18.47శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటు నమోదు చేసింది. 2021లో ఏపీ ఎఫ్ఆర్బీఎం చట్టాన్ని సవరించింది. తద్వారా ఆర్థిక రుణపరిమితి పెంచుకునే ప్రయత్నం జరిగిందని కాగ్ రిపోర్టు పేర్కొంది. రూ.688 కోట్లు రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయమని తప్పుగా వర్గీకరించారు. నవరత్నాల్లో భాగంగా వైఎస్ఆర్ గృహావసతి పథకాన్ని మూలధన వ్యయంగా ప్రభుత్వం చూపింది. లబ్ధిదారులకు ఇచ్చే ఇళ్ళ స్థలాలు ఇళ్ళను రెవెన్యూ వ్యయంగా చూపాల్సి ఉంది. బడ్జెట్‌లో చూపని అదనపు రుణాలు పరిమితం కంటే అధికంగా ఉన్నాయని తెలిపింది.

# వైఎస్సార్సీకి షాక్ ఇచ్చిన 'ఎమ్మెల్సీ'లు

≫ కీలకపాత్ర పోషించారు. మొత్తం 97 వార్డుల్లో పర్యటించి , బహిరంగ వేదికల్లోనే ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకెఉని అనంతరం జివిఎంసి అధికారులను సమన్వయపరిచి కేవలం రోజుల వ్యవధిలోనే సమస్యలు పరిష్కరించి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచారు.. అంతేకాదు వార్డుల వారిగే, ముఖ్యనా యకులతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. దీంతో తెదేపాకు కంచుకోటగా పేరొందిన జివిఎంసిని తొలిసారిగా వైకాపా కైవసం చేసుకుని ఇటు పార్టీ నేతల్లోనూ, అటు కార్యకర్తల్లోనూ కొత్త జోష్ నింపారు.. ప్రతి గడపలోనూ అడుగుపెడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ విశాఖ రూపురేఖలు మార్చేందుకు ఏమి చేయబోతున్నామనే విషయాన్ని వివరించి విజయం వైపు నడిపించారు. అనంతరం జరిగిన పరిణామాల్లో విజయ సాయిరెడ్డిని పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి కీలక బాధ్యతలను అప్పించారు.. ఆయన స్థానంలో పార్టీ అధిష్ఠానం శ్రీకాకుళం బాధ్యతలను బొత్స సత్యనారాయణకు, విశాఖ, విజయనగరం జిల్లాల కోఆర్డినేటర్ బాధ్యతలను తితిదే చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది.. అయితే విజయసాయిరెడ్డి ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో నిత్యం ప్రజల్లో కన్పిస్తూ , మరోవైపు ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరటించటంతో ఊపుమీదున్న కేడర్‌లో జోష్ అనంతరం జరిగిన పరిణామాలతో క్రమంగా తగ్గుతూ వచ్చింది.. మరోవైపు సమన్వయం కూడ లోపిస్తుందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.. ఇపుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితం పార్టీలో మరింత నిరుత్సాహం కల్గించింది.. ఈ క్రమంలో విజయసాయిరెడ్డికి తిరిగి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తే, పార్టీలో మునుపటి జోష్ కన్పిస్తుందని అంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ దిశగా ఆలోచిస్తే ఉత్తరాంధ్రలో మరోమారు వైకాపా జెండా రెపరెపలాడుతుందని అంతేకాకుండా ఈ ప్రాంతం మరలా పార్టీకి కంచుకోటగా రూపుది ద్దుకోనుందని అం టున్నారు. ఇదిలా ఉండగా ఇదే వాదనను బలపరుస్తూ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులు ఇపుడు వైరలై కూర్చున్నాయి..

## SINGAM KUIL ORANGE FRIDAY

DrawDate on:24/03/23

| DAY - SINGAM SERIES Dr No:179 | DAY - KUIL SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 964562 | 1st Prize Rs.100000/- 329241 |
| 2nd Prize Rs.7000/- 49323 | 2nd Prize Rs.7000/- 69733 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02993 27539 32306 37595 51778 | 07131 13008 13584 22607 34009 |
| 54098 68211 74343 77831 95165 | 34302 53385 59208 76454 95424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0524 3085 3969 5805 7987 8401 8451 | 0411 1885 3713 4648 5122 6494 8161 |
| 9125 9446 9451 | 9223 9250 9601 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0650 1187 1985 2588 3360 3535 3792 | 1335 3230 3563 3820 5073 5935 6888 |
| 5443 7435 8984 | 8907 8955 9899 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 2051 3500 5113 6167 7619 8633 | 0208 1263 3656 5028 6007 7837 8663 |
| 0095 2185 3582 5251 6200 7751 8804 | 0264 1749 3720 5034 6070 7852 8669 |
| 0413 2203 3695 5376 6544 7915 8806 | 0271 1771 3890 5061 6219 7856 9051 |
| 0519 2275 3851 5404 6551 7931 9203 | 0282 1810 4073 5190 6330 7894 9285 |
| 0763 2355 4149 5419 6703 8031 9354 | 0314 1949 4158 5257 6526 8052 9348 |
| 1037 2508 4190 5469 6727 8069 9470 | 0338 2029 4196 5372 6583 8087 9760 |
| 1060 2540 4206 5567 6737 8102 9563 | 0406 2198 4243 5419 6665 8152 9795 |
| 1126 2698 4298 5676 6759 8123 9673 | 0434 2424 4543 5645 6666 8177 9838 |
| 1307 2751 4327 5723 6762 8132 9822 | 0556 2497 4596 5661 6736 8224 9981 |
| 1318 2835 4353 5753 7014 8185 9991 | 0578 2938 4597 5701 6822 8272 9996 |
| 1551 2840 4641 5879 7015 8225 | 0772 3141 4664 5725 6867 8340 |
| 1588 3077 4763 5881 7023 8352 | 0941 3189 4713 5783 7327 8389 |
| 1677 3107 4874 5999 7236 8364 | 0997 3201 4963 5820 7426 8441 |
| 1890 3292 4973 6111 7407 8393 | 1094 3210 4975 5830 7623 8514 |
| 1955 3437 4983 6130 7410 8414 | 1211 3449 4998 5895 7734 8629 |

## ROSA DEAR GOLD FRIDAY

DrawDate on:24/03/23

| DAY - ROSA SERIES Dr No:179 | DAY - DEAR SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 532189 | 1st Prize Rs.100000/- 625624 |
| 2nd Prize Rs.7000/- 25503 | 2nd Prize Rs.7000/- 37174 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18693 19957 34573 45749 63414 | 09717 27042 30536 42382 48068 |
| 76001 80648 83913 88944 92268 | 56796 70868 83314 83991 89796 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1305 2665 2739 4941 5121 6150 8691 | 0253 0592 1061 1271 1416 1792 2598 |
| 8865 9228 9458 | 4358 4496 5083 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0278 0584 1077 1451 4387 5157 6668 | 0678 3024 3265 3510 4037 4331 4902 |
| 6683 7438 8815 | 6597 8318 9354 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 2329 3448 4819 6048 7336 9179 | 0026 1875 2676 3889 5279 6865 8355 |
| 0147 2648 3460 4859 6054 7437 9224 | 0029 1914 2708 4067 5302 6866 8519 |
| 0338 2649 3463 4923 6102 7485 9226 | 0092 1926 2728 4125 5478 6968 8529 |
| 0388 2733 3712 4938 6309 7552 9354 | 0119 1965 2733 4145 5792 6986 8679 |
| 0419 2741 3734 4995 6431 7830 9574 | 0239 2160 2789 4274 5799 7031 8722 |
| 0420 2829 3784 5230 6610 7961 9602 | 0264 2211 2804 4313 5952 7075 8837 |
| 0616 2841 3878 5493 6732 8069 9715 | 0295 2296 2975 4570 6000 7541 8888 |
| 1105 2960 4088 5541 6747 8195 9818 | 0625 2316 3204 4600 6045 7569 8971 |
| 1179 3059 4099 5611 6857 8203 9830 | 0702 2379 3261 4607 6063 7815 9740 |
| 1287 3086 4133 5629 6866 8386 9956 | 0823 2394 3357 4702 6066 7824 9875 |
| 1721 3251 4196 5779 6959 8552 | 1312 2474 3425 4763 6252 7846 |
| 1794 3296 4347 5862 7004 8573 | 1362 2489 3492 4813 6263 7937 |
| 1972 3387 4679 5900 7090 8704 | 1487 2542 3517 5038 6502 7982 |
| 2072 3395 4732 5911 7124 8862 | 1615 2620 3567 5132 6527 8056 |
| 2090 3421 4747 6021 7277 9032 | 1765 2656 3844 5252 6535 8064 |

## THANGAM VAIRAM CHARM FRIDAY

DrawDate on:24/03/23

| DAY - THANGAM SERIES Dr No:179 | DAY - VAIRAM SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.100000/- 423173 | 1st Prize Rs.50000/- 272437 |
| 2nd Prize Rs.7000/- 63724 | 2nd Prize Rs.7000/- 21083 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12896 20071 31442 32802 45840 | 11311 11702 12719 15313 15616 |
| 55841 61342 63307 72085 72414 | 23730 30547 50847 53704 67501 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1020 1171 1867 3800 4025 5517 7117 | 1094 2105 2533 4058 5666 5958 6333 |
| 7959 9055 9459 | 7909 8677 9718 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1120 2974 3305 3522 5526 8028 8305 | 3940 4143 4296 4491 4492 4952 6485 |
| 9027 9111 9825 | 9455 9468 9775 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1891 3252 4872 6011 7570 8939 | 0128 1714 3701 4854 5836 6998 8541 |
| 0246 1926 3262 4920 6048 7585 8966 | 0416 1891 3791 4870 5864 7099 8681 |
| 0258 2333 3366 4947 6145 7611 9139 | 0557 1938 3929 4895 5973 7181 8735 |
| 0334 2336 3444 5072 6197 7786 9161 | 0584 2261 4018 5054 5979 7189 8739 |
| 0364 2364 3511 5121 6222 7787 9252 | 0666 2390 4020 5264 6008 7277 8817 |
| 0431 2434 3535 5130 6444 7842 9255 | 0715 2406 4067 5298 6022 7452 9533 |
| 0453 2494 3907 5258 6793 7901 9426 | 0782 2539 4080 5301 6462 7479 9546 |
| 0746 2509 3955 5417 6990 7994 9589 | 0861 2687 4256 5443 6463 7633 9548 |
| 0824 2527 3956 5460 7039 8094 9821 | 0912 2859 4279 5522 6552 7729 9629 |
| 0946 2765 3961 5496 7098 8249 9921 | 0922 3046 4304 5542 6561 7808 9932 |
| 1105 2973 4028 5570 7252 8283 | 0942 3087 4433 5549 6668 7813 |
| 1191 3169 4309 5607 7262 8447 | 1066 3279 4600 5638 6671 7851 |
| 1411 3171 4316 5608 7326 8477 | 1375 3414 4641 5651 6804 8239 |
| 1607 3174 4589 5755 7364 8603 | 1406 3470 4809 5785 6815 8469 |
| 1869 3175 4753 5767 7463 8816 | 1631 3664 4828 5805 6901 8537 |

## NALLANERAM MANI CHARM FRIDAY

DrawDate on:24/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:179 | DAY - MANI SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 267235 | 1st Prize Rs.50000/- 882169 |
| 2nd Prize Rs.7000/- 74252 | 2nd Prize Rs.7000/- 48873 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05651 06446 17478 30588 39702 | 02130 03281 04083 21664 22132 |
| 62364 79756 80018 81623 98487 | 41442 43175 49861 64088 81961 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0872 1004 1306 1811 3187 3432 4047 | 1025 2253 3867 4154 4366 5350 6355 |
| 4756 5537 6664 | 7579 9187 9619 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2201 2767 3043 4096 5037 5300 8341 | 0710 1462 1889 2006 2212 2671 2842 |
| 8446 8671 9194 | 4358 5130 9318 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0263 2207 3204 4429 5716 7399 8601 | 0066 1562 3073 3923 5587 7485 8982 |
| 0271 2215 3211 4484 5947 7709 8645 | 0094 1897 3077 3932 5789 7543 8996 |
| 0347 2358 3214 4517 6009 8017 8888 | 0257 1970 3091 4174 5927 7572 9061 |
| 0473 2401 3357 4527 6015 8046 8905 | 0267 2015 3112 4180 5948 7600 9165 |
| 0800 2436 3404 4692 6047 8081 9182 | 0347 2196 3159 4495 6236 7664 9350 |
| 0880 2468 3437 4708 6077 8251 9241 | 0518 2307 3409 4701 6391 7870 9399 |
| 0942 2574 3737 4790 6188 8268 9555 | 0546 2382 3424 4719 6455 8009 9492 |
| 1043 2599 3747 4886 6354 8294 9728 | 0906 2437 3525 4866 6478 8080 9502 |
| 1131 2818 3860 5075 6648 8296 9783 | 1215 2442 3585 4918 6645 8334 9608 |
| 1224 2844 3975 5141 6691 8325 9787 | 1217 2463 3604 4973 6743 8430 9927 |
| 1323 2885 4040 5331 6815 8363 | 1324 2551 3613 5013 7128 8485 |
| 1372 2894 4137 5478 6877 8372 | 1357 2698 3734 5075 7157 8603 |
| 1724 2937 4281 5481 6912 8412 | 1428 2783 3743 5125 7270 8632 |
| 1916 3131 4327 5576 7119 8534 | 1458 2957 3783 5161 7430 8678 |
| 2050 3140 4379 5682 7363 8546 | 1512 3047 3810 5496 7472 8875 |

## KUMARAN VISHNU STORM FRIDAY

DrawDate on:24/03/23

| DAY - KUMARAN SERIES Dr No:179 | DAY - VISHNU SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.50000/- 353967 | 1st Prize Rs.50000/- 432351 |
| 2nd Prize Rs.7000/- 76587 | 2nd Prize Rs.7000/- 27594 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07059 10072 19739 21033 23297 | 03951 28427 43134 43768 44647 |
| 41552 46518 47787 87472 97372 | 54769 60248 63596 88633 96395 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1237 2285 2637 3935 4664 4954 6671 | 0969 1357 1470 2218 7434 7507 8348 |
| 7434 8257 8579 | 8523 8626 9902 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3706 4091 4196 4822 5572 6055 6220 | 0593 1399 1483 3640 4681 6134 6298 |
| 9211 9556 9581 | 6504 6777 9498 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1485 3603 5665 6465 7692 9122 | 0256 1379 3103 4495 6219 8007 9052 |
| 0207 1788 3669 5790 6516 7808 9217 | 0260 1556 3168 4536 6322 8034 9075 |
| 0247 2092 3810 5800 6517 7942 9319 | 0313 1629 3212 4626 6486 8065 9107 |
| 0480 2169 3971 5842 6670 8016 9419 | 0327 1674 3226 4630 6807 8109 9128 |
| 0738 2185 4026 5864 6831 8046 9521 | 0361 1978 3406 4826 6853 8176 9147 |
| 0760 2394 4330 5903 6876 8298 9624 | 0478 2184 3411 4831 6960 8219 9312 |
| 0818 2463 4464 6115 7011 8312 9784 | 0488 2283 3482 4929 6994 8307 9490 |
| 0943 2634 4724 6141 7177 8313 9846 | 0749 2289 3819 5034 7075 8566 9510 |
| 1054 2955 4864 6153 7188 8401 9849 | 0757 2316 3845 5064 7145 8645 9574 |
| 1071 3015 4872 6272 7386 8511 9875 | 0824 2519 4016 5283 7184 8678 9775 |
| 1270 3030 5171 6307 7500 8630 | 0910 2561 4019 5324 7270 8705 |
| 1284 3225 5471 6347 7544 8717 | 1148 2565 4044 5430 7337 8919 |
| 1289 3449 5538 6365 7553 8831 | 1150 2700 4123 5844 7918 8927 |
| 1324 3450 5594 6377 7644 8888 | 1165 2939 4175 5926 7921 8932 |
| 1365 3544 5603 6457 7678 9091 | 1187 3061 4353 6203 7985 8945 |

## SWARNALAXMI LION DIAMOND FRIDAY

DrawDate on:24/03/23

| SWARNALAXMI SERIES Dr No:179 | DAY - LION SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173948 | 1st Prize Rs.50000/- 237258 |
| 2nd Prize Rs.7000/- 37589 | 2nd Prize Rs.7000/- 14769 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13232 29702 31689 42355 53795 | 19307 28950 35896 52791 58326 |
| 68421 75239 83506 89453 96311 | 63422 63524 72542 89464 95358 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2126 3718 3940 4614 4681 6108 6717 | 0010 4153 4612 5672 7273 7850 8119 |
| 8461 8899 9032 | 8632 9698 9745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0119 1086 3206 4839 6449 6688 7068 | 2699 2701 3008 3882 4664 5226 5474 |
| 7322 8053 8299 | 9042 9270 9383 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1376 3820 4571 5847 7329 9018 | 0124 1375 2874 4176 6168 8051 9190 |
| 0123 1451 3872 4607 5915 7400 9095 | 0131 1874 2901 4334 6300 8136 9219 |
| 0398 1507 3968 4720 5929 7407 9105 | 0174 1878 2952 4379 6346 8230 9431 |
| 0404 1553 3978 4909 6137 7692 9179 | 0198 1888 2981 4484 6420 8307 9510 |
| 0442 1824 4008 5018 6171 7760 9187 | 0471 1925 3140 4500 6660 8310 9654 |
| 0485 1951 4013 5121 6315 7839 9321 | 0482 1979 3285 4649 6832 8379 9696 |
| 0566 2038 4057 5128 6382 7895 9516 | 0749 2117 3366 4916 6911 8447 9743 |
| 0778 2619 4061 5134 6431 7961 9631 | 0923 2148 3510 4922 7051 8463 9768 |
| 0807 2797 4076 5135 6678 8154 9711 | 1016 2255 3605 4966 7104 8493 9864 |
| 0895 2829 4097 5145 6866 8301 9891 | 1025 2442 3750 5106 7185 8506 9937 |
| 0966 2860 4137 5325 6996 8332 | 1049 2489 3825 5145 7285 8559 |
| 0981 3153 4308 5420 7015 8383 | 1050 2497 3836 5267 7359 8695 |
| 1051 3174 4395 5686 7147 8507 | 1132 2501 3837 5331 7437 8807 |
| 1328 3369 4407 5804 7223 8903 | 1133 2730 3860 5512 7497 8972 |
| 1372 3807 4499 5827 7249 9014 | 1319 2795 4161 5634 7769 9052 |



శుక్రవారం వారణాసిలో 'వన్ వరల్డ్ టిబి సమ్మిట్'లో పాల్గొన్న ప్రధాని మోడీ, సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# మూడంచెల పోరాటం

≫ తెలిపారు. ఇదిలా ఉంటే న్యాయపరమైన కసరత్తులుకూడా చేస్తున్నట్లు సీనియర్ న్యాయవాది కూడా అయిన అభిషేక్‌సింఘ్వి తెలిపారు. ఉన్నతన్యాయస్థానంలో రాహుల్ శిక్షను సవాల్‌చేస్తామని ఆయన పేర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వంలో నియంతృత్వవైఖరి కొనసాగుతోందని, అందువల్లనే అప్రజాస్వామికంగా అనర్హత వేటు వేసారని ఆయన పేర్కొన్నారు. కాగా సమావేశంలో సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, రాజీవ్‌శుక్లా, తారిక్ అన్వర్, సీనియర్ నాయకులు ఆనంద్‌శర్మ, అంబికాసోని, ముకుల్ వాస్నిక్; సల్మాన్‌కుర్షీద్, పవన్‌కుమార్ బన్సాల్ తదితరులు కూడా ఈ అత్యవసర సమావేశంలోపాల్గొన్నారు. తీర్పు వెలువడిన రోజునుంచే రాహుల్ అనర్హతకు లోనయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దీనిపై రాహుల్‌కూడా స్పందించి భారత ప్రజల వాణివినిపించేందుకే నాపోరాటం అని ఎలాంటి మూల్యం చెల్లించేందుకు అయినా తాను సిద్ధమేనని తెలిపారు. అయితే వాస్తవానికి సూరత్‌కోర్టు తీర్పుపై గుజరాత్ జిల్లాకోర్టులో అప్పీలుచేయాల్సి ఉంటుంది. తీర్పు ఇచ్చిన కోర్టు ప్రధానిమోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అనేకమందిప్రాతీయ పార్టీలనాయకులుసైతం లోక్‌సభలో అనర్హతవేటు హడావిడిగా వేయడాన్ని తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. బిజెపి ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని వ్యతిరేకిస్తున్నందువల్లనే ఈ చర్యలు తీసుకున్నారని పలువురు విపక్షనాయకులుసైతం ఆరోపించారు. రాహుల్‌కేసుపై అప్పీలుకోసం పార్టీ సీనియర్లు ఇప్పటికే రాజ్యాంగనిపుణులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయకోవిదులను సంప్రదిస్తున్నారు. ఈలోపు పార్టీకూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను నిరసన ప్రదర్శనలకు సిద్ధం అయింది. పార్టీ స్టీరింగ్‌కమిటీ సభ్యులు, సిఎల్‌పి నాయకులు, ఇతరులతో సమావేశంకూడా నిర్ణయించింది. ప్రతిపక్ష నపార్టీల నాయకులు కొందరు విజయ్‌చౌక్‌కు ర్యాలీ తీసి నిరసన తెలిపారు.

## ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి రోజు: తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** రాహుల్‌గాంధీపై అనర్హత వేటుపై బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పందించారు. రాహుల్‌పై అనర్హత వేటు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని, రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్టని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్విని యోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్‌ను సైతం తమ హేయమైన చర్యల కోసం మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం గర్హనీయమని తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురిం చిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై లోక్‌సభకు రాకుండా అనర్హత వేటు వేయడంతో మోడీ పాలన ఎమర్జెన్సీని మించి పోతుందని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులను వేధిం చడం పరిపాటిగా మారిపోయిందని, నేరస్తులు, దగాకో రుల కోసం ప్రతిపక్ష నాయకు లపై అనర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చు కుంటున్నారు. పార్టీల మధ్య వుండే వైరుధ్యా లకు ఇది సందర్భం కాదు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.

**మంత్రి కెటిఆర్ ట్వీట్:** అంతకు ముందు ఈ విషయంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం

≫ నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు. డిబిటి ద్వారా రూ.1,97,473 కోట్లు లబ్దిదారులకు అందించామన్నారు. గడప, గడపుకు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు ఇంకా చేయాల్సి న, కావాల్సి నవి అడుగుతున్నామన్నారు. రాష్ట్రంలో జిల్లాల పెంపుతో సేవలు మరింత చేరువయ్యాయన్నారు. సచివాలయాల్లో దాదాపు 600 సేవలను అందుతున్నాయన్నారు. ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ సేవలందిస్తున్నా రన్నారు. 15004 గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి ఇంటికి 2.60లక్షల మంది వాలంటీర్లు మంచి చేస్తున్నారన్నారు. రైతన్నలకు అండగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు తీసుకుని వచ్చిన ఘనత మనదన్నారు. దేశంలో తొలిసారిగా 10,778 ఆర్బీకెలు ఏర్పాటు చేసామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు 98.8శాతం విజయాలను అందించారన్నారు. చంద్రబాబు కడుపు మంట, కుళ్ళుతో సంక్షేమ పథకాలను అపహాస్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. రైతన్నలను చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థ గ్రామ స్థాయిలో ఉందన్నారు. వైఎస్ఆర్ జలకళ కింద 18లక్షల మందికిపైగా రైతులకు లబ్ది చేకూరిందన్నారు. రూ.2,340 కోట్ల ఆర్థిక వ్యయంతో నాలుగు సంవత్సరాల వ్యవధిలో రెండు లక్షల ఉచిత బోరు బావులను వేయడానికి ప్రణాళిక రూపొందించబడిందని వెల్లడించారు. 2022-2 ఆర్థిక సంవత్సరంలో రూ.188,84 కోట్లు వ్యయంతో ఇప్పటి వరకు 6,931 బోరు బావులను తవ్వడం జరిగిందన్నారు, తద్వారా 9,629 మంది లబ్దిదారు ప్రయోజనం పొందారని వివరించారు. పోలవరం, పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు, రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని గవర్నర్ తెలిపారు. జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్ట్ లలో 14 ప్రాజక్టులు పూర్తయినట్లు తెలిపారు. రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయ న్నారు. రాబోయే నాలుగు ఏళ్ళలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. పోలవరం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాన డ్యాం పనులతో పాటు, కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు. అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు. జీఎస్‌డీపీలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నా మన్నారు. డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్, మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366 కోట్లు పంపిణీ చేసామన్నారు. కడపలో డాక్టర్ వైఎస్సా ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు. విజయనగరంలో జెఎనీటీయూ-గురజాడ. ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటుచేసామన్నారు. కర్నూలులో క్లస్టర్ యూనివర్శిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫా ్యమిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేసా ్తమన్నారు, వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్‌కు వస్తారన్నారు. పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు. వైఎస్సా ర్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ళు ఇస్తామన్నారు. మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు. వైఎస్సా ర్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు, 81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు, జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీ చేసామన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు. రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పోరేషను ్ల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సీఎం పదవి ఇచ్చామన్నారు, ఎస్సీల కోసం మూడు, ఎస్టీల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు. చంద్రబాబు హయంలో అమరావతి నిర్మాణాల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. మొదటిసారిగా ఐటి సోదాలు షాపూర్‌జీ పల్లోంజి ప్రతినిధి మనోజ్ అనే వ్యక్తి మీద జరిగాయి. నవంబర్ 2019 జరిగాయి. అక్కడి నుంచి ఐటి శాఖకు సమాచారం దొరికిందన్నారు. ఆ తరువాతే చంద్రబాబు పీఏ శ్రీని వాస్‌పై ఐటీ దాడులు చేసిందన్నారు. పీఏ శ్రీని వాస్, చంద్రబాబు మనోజ్‌వాసుదేవ్‌తో డీల్‌పై చర్చిం చారన్నారు. బోగస్ కంపెనీలతో నిధులు మళ్ళిం చారన్నారు. ఎల్అండ్‌టీ నుంచి డబ్బులు ఇప్పిం చేందుకు మనోజ్ ప్రయత్నించాడన్నారు. మనోజ్ దుబాయ్‌లో సీబీఎన్‌కు రూ.15.14కోట్లు చెల్లించినట్లు తెలుస్తుందన్నారు. ఓ పత్రికాధిపతి కొడుకు వియ్యంకుడు రఘు కుడా దీంట్లో భాగస్వామి అని సీఎం జగన్ తెలిపారు. సీఎం జగన్‌కు ముందు ఈ చర్చను ఐటిశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించి పలు విషయాలు వెల్లడిం చారు. ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి ప్రసంగం అనం తరం సభను స్పీకరు తమ్మినేని నిరవధికంగా వాయిదా వేసారు.

# దేవుడు అసలైన స్క్రిప్ట్ రాశాడు..

≫ బాణాసంచా కాలి గాయపడిన వారికి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులతో మాట్లాడి, వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరామని చెప్పారు. మనకోసం వచ్చినవారికి అలా జరగడం నిజంగా చాలా బాధగా ఉందని చంద్రబాబు అన్నారు.

**వచ్చే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలోని 10స్థానాలు టిడిపి గెలుస్తుంది: కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి**

తెలుగుదేశం కుటుంబంలో నన్ను భాగస్వామిని చేసిన చంద్రబాబుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరం, అందరి సలహాలు, సూచనలు తీసుకున్నాకే టిడిపిలో చేరానన్నారు. నెల్లూరు జిల్లాలోని 10అసెంబ్లీ స్థానాలను వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

**25-3-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కారి ఉత్తరాభాద్ర
చవితి సా.06-51; భరణి మ.03-46
వర్జ్యం తె.04-03 ల 05-41
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన.

**తుల:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే సూచనలున్నాయి. వివాదాల జోలికి వెళ్లకండి.

**వృశ్చికం:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభకార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులు అధిక రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53, పేజీలు : 10+6 వెల : 6.50


రేపు 'షార్'నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం 13లో

రూ. 45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

## ఎంపిగా రాహుల్ గాంధీపై
# అనర్హత వేటు
## లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటన



- పరువు నష్టం కేసులో ముందురోజు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు
- దానిపై చర్య తీసుకున్న లోక్‌సభ
- కేరళలోని వాయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్
- ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రగా అభివర్ణించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీపై అనర్హతవేటు పడింది. గుజరాత్‌లోని సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్లపాటు జైలుశిక్ష జరిమానా విధిస్తూ ముందురోజు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాహుల్‌పై లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఉత్పల్‌కుమార్‌సింగ్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసారు. క్రిమినల్ పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని పరిశీలించిన అనంతరం ఈనిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ వ్యాఖ్యానించారని గుజరాత్‌లోని బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ సూరత్ కోర్టులో దాఖలుచేసిన పరువునష్టంకేసులో కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసిన కోర్టు అప్పీలుకుకూడా అవకాశం కల్పించింది. ఈలోపే లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఈ ఉత్తర్వులు జారీచేయడం పార్టీకి పెద్ద షాక్ తగిలింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత వెలువరించిన ఈతీర్పుపై ఇపుడు అప్పీలుచేయాల్సి ఉంటుంది. అయితే ఈలోపే వెనువెంటనే అనర్హత వేటు వర్తిస్తుందన్న ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్లను అనుసరించి లోక్‌సభ సచివాలయం ఉత్తర్వులు జారీచేసింది. జైలు శిక్షాకాలంతోపాటు మరో ఆరేళ్లపాటు అంటే ఇపుడు ఎనిమిదేళ్లపాటు ≫2

### మాది ప్రజాస్వామ్యంకోసం రక్తం ధారపోసిన కుటుంబం: ప్రియాంక



**న్యూఢిల్లీ, మార్చి 24:** వాయనాడు ఎంపి లోక్‌సభ సభ్యుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేస్తూ లోక్‌సభ సచివాలయం తీసుకున్న నిర్ణయంపై ఆయన సోదరి కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్యం కోసం తమ కుటుంబం రక్తాన్ని ధారబోసిందని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని నేడు మోడీ సర్కారు అణిచివేస్తోందని మోడీ ఒకనియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీజీ అమరవీరుడైన ఓ ప్రధాని కుమారుడిని దేశద్రోహి అంటూ మీవాళ్లు విమర్శించారు. రాహుల్‌లాంటి నిజమైన దేశభక్తుడు ఈ కుంభకోణాలగురించి ప్రశ్నించారు. తరతరాలుగా నిజం కోసం పోరాడుతోంది. అదే రక్తం మా నరనరాల్లోప్రవహిస్తోందని ఆమె పేర్కొన్నారు.

## మూడంచెల పోరాటం
### ఎఐసిసి అత్యవసర సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి 24:** సూరత్‌కోర్టు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో అనర్హత వేటుకు గురయిన రాహుల్‌గాంధీ భవిష్యత్తు కార్యాచరణ కోసం ఎఐసిసి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఎఐసిసి మాజీ అద్యక్షురాలు సోనియా గాంధీతోపాటు కాంగ్రెస్ చీఫ్ మల్లి ఖార్జున్‌ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, ఇతర సీనియర్లు పాల్గొన్నారు. రాహుల్ అనర్హతవేటు అప్రజాస్వామికమని ఓపక్క విపక్షాలు సైతం రాహుల్‌కు మద్దతుగా నిలిచాయి. పార్టీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో జాతీయ స్థాయిలో ఒక ఉద్యమంగా నిరసనలు తెలపాలని కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం నిర్ణయించింది. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా మూడంచెల ఉద్యమం నిర్వహిస్తామని, ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని కాంగ్రెస్ నేతలు అభిషేక్‌మనుసింఘ్వి, జైరామ్‌రమేష్‌లు తెలిపారు. పార్టీపరంగానే కాకుండా భావసారూప్యతకలిగిన, కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకుని ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఇందుకోసం ముగ్గురు సీనియర్లతో కమిటీని కూడా ఏర్పాటుచేయనున్నారు. భవిష్యత్ కార్యాచరణ వివరాలను మరో రెండురోజుల్లో వెల్లడిస్తామని జైరామ్ రమేష్ ≫2



ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి

## నలుగురు ఎమ్మెల్యేలపై
# వైఎస్సార్సీ వేటు
### ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి సస్పెన్షన్
### క్రాస్ ఓటింగ్ వల్లనే వారిపై చర్య: సజ్జల

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్ పాల్పడ్డారన్న కారణంగా అనుహ్యంగా నలుగురు ఎమ్మెల్యేలపై అధికార వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ చర్యలకు దిగింది. ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలను పార్టీ నుంచి వైకాంగ్రెస్‌పార్టీ సస్పెండ్ చేసింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ విషయాన్ని శుక్రవారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. ఈ మేరకు వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ కమిటీనిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీ అధ్యక్షులు, సీఎం జగన్‌తో చర్చించిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.10నుంచి రూ.15కోట్లు ఇచ్చి చంద్రబాబు కొనుగోలు చేసారని బలమైన సమాచారం తమ దగ్గరుందన్నారు. ఇలాంటి కొనుగోలు వ్యవహారాలు ఏ పార్టీకైనా నష్టమేనన్నారు. రోగకారణాన్ని తక్షణం గుర్తించి ఇలాంటి వాటిని తొందరగా తొలిగించుకోవాలన్నారు. అందుకే మా పార్టీ అధ్యక్షుడు సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. విశ్వాసం లేనప్పుడు పార్టీలో ఉంచడం అనవసరమన్నారు. అందుకే వారితో అవసరంలేదని తొలిగించామన్నారు. పార్టీ విప్‌ను ఉల్లంఘించి ఆ నలుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పార్టీ నమ్మింది కాబట్టే వారిని సస్పెండ్ చేసామన్నారు. కేవలం అసంతృప్తి వల్ల బయటకు వెళ్లి పోక ప్రలోభాలకు గురి చేస్తేనే వారు క్రాస్ ఓటింగ్ చేసారన్నారు.

చంద్రబాబుకు నైతిక విలువలు ఎక్కడున్నాయన్నారు. ఆయన గతంలో తమ పార్టీ ఎంఎల్‌ఏలను కొనుగోలు చేసిన పరిస్థితి గమనించే ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. సస్పెండ్ అయిన శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామా చేస్తారని చెప్పలేమన్నారు. వారి పనితీరు బాగోలేనందునే సీఎం జగన్ మార్చుకోమన్నారన్నారు. డబ్బుతో పాటు వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తామని టీడీపీ వారిని ప్రలోభ పెట్టిందన్నారు. ఎప్పటికప్పుడు సీఎం శాసనసభ్యుల, మంత్రుల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారన్నారు. పార్టీ నుంచి గెలిచి, తమకు ఏదో గొప్పతనం ఉందని, ఆ పదవి రాలేదని భ్రమలో పడటం వారి అవివేకమన్నారు. తెలుగుదేశం నుంచి వచ్చిన వాళ్లు మాపై అభిమానంతో వచ్చారన్నారు. తెలుగుదేశం నుంచి బయటకు రావడానికి పార్టీలో అసంతృప్తే కారణం అన్నారు.

## 11మంది టిడిపి సభ్యులు
# మళ్లీ సస్పెన్షన్
### అసెంబ్లీలో రభసరభస

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో శుక్రవారం 11 మంది టీడీపీ సభ్యులు సస్పెండయ్యారు. ఏపీ శాసనసభా బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజు దగ్గరనుంచి శాసనసభనుంచి టీడీపీ సభ్యులు సస్పెండ్ అవుతున్నారు. ఈ పరిస్థితుల నడుమ స్పీకరు కొత్త రూలింగ్ తీసుకుని వచ్చారు. స్పీకరు పోడియం చుట్టూ రెడ్ లైన్ ఏర్పాటు చేసారు. ఈ లైన్‌దాటిన సభ్యులు ఆటోమెటిక్‌గా సస్పెండ్ అవుతారు. నేడు జీవో నెంబర్ 1పై వాయిదా తీర్మానాన్ని కోరుతూ రెడ్‌లైన్ ఇవతలే నిలబడి ఆందోళన చేసారు. టీడీపీ సభ్యుల ఆందోళన మధ్య ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసింది. సభలో ఇతరంశాలపై చర్చకు వస్తున్నప్పుడు టీడీపీ సభ్యులు జీవోనెంబరు1పై వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని పట్టుబట్టారు. రెడ్‌లైన్ దాటి వారు పోడియంకు హద్దు చేస్తూ వేసిన రెడ్‌లైన్‌ను దాటారు. దాంతో వారు ఆటోమెటిక్ సస్పెండయినట్లు స్పీకర్ తమ్మినేని సీతారామ్ స్పష్టం చేసారు. వారు రెడ్‌లైన్ దాటడంతో పాటు పోడియం మీదకు రావడాన్ని స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. వెలగపూడి రామకృష్ణ, బెందాళం అశోక్, గద్దె రామ్మోహన రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నిమ్మకాయల, ఏలూరు సాంబశివరావు, చిన రాజప్ప, డోలస్వామి, మంతెన రామరాజులను సభ నుంచి సస్పెండ్ చేసారు.

# ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం
### వ్యవస్థలో పారదర్శకత తెచ్చాం
### క్యాలెండర్‌ను అనుసరించి సంక్షేమ పథకాలు అమలు: సిఎం జగన్



శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఒక నిర్దిష్టమైన విధానంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అమరావతిలో చంద్రబాబు హయంలో జరిగిన, నిర్మాణాల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. చంద్రబాబు హయంలో జరిగిన అవినీతి, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చల్లో సీఎం జగన్ మాట్లాడుతూ రాజకీయమే కీలకమని తమ ప్రభుత్వం భావించలేదన్నారు. రాజకీయాలకతీతంగా అందరికి సంక్షేమం అందాలని ప్రభుత్వం ఆశించిందన్నారు, ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేర వేర్చేందుకు ప్రతి బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు. అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రూపొందించి ప్రవేశపెట్టారు. అక్కచెలె ల్లమ్మలు, రైతన్నలు, గ్రామ స్వరాజ్యం కోసం నిర్దే శించిన బడ్జెట్ తమదన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అందని పేద కుటుంబాలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుమారు 32లక్షల మందికి ఉచితంగా నివేశన స్థలాలు, వారికి రెండు దశలో ఇళ్ళ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఏ నెల్లో ఏ సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తామో అవి ముందుగానే వెల్ఫేర్ క్యాలెండరు ద్వారా వెల్లడిస్తామన్నారు. వైఎస్సార్ ఆసరా కార్యక్రమం రేపటన్నుంచి మొదలవుతుందన్నారు. ఏప్రిల్ 5 వరకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం జరుగుతుందన్నారు. మేలో వైఎస్సార్ భరోసా, రైతు కిసాన్ కార్యక్రమం జరుగుతాయన్నారు. అదే నెలల్లో వైఎస్సార్ విద్యాదీవెన, కల్యాణలక్ష్మి, మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తామన్నారు. జూన్‌లో జగనన్న అమ ఒడి కార్యక్రమం జరుగుతుందన్నారు. వ్యవస్థలో పారదర్శకత తీసు కుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగింద న్నారు. దళిత క్రైస్తవులను ఎస్సీలు. బోయ/వాల్మీకి కులాలను ఎస్టీలు గుర్తించే విషయంలో తీర్మానం చేసామన్నారు. దీనిపై నియమించిన కమిషన్ రాయ లసీమ తదితరప్రాంతాల్లో పర్యటించి ఇచ్చిన నివే దిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5 శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాం తం, పార్టీని చూడకుండా పథకాలు అమలు చేశామ న్నారు. విలువలు, విశ్వసనీయతే పునాదులుగా పని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఇది తాను మనస్ఫూర్తిగా చెప్ప గలుగుతున్నానన్నారు. లంచాలకు ,అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరుగుతుందన్నారు. నిన్నటి కంటే నేడు, ≫2

# వైఎస్సార్సీకి షాక్ ఇచ్చిన 'ఎమ్మెల్సీ'లు
### నిరుత్సాహంలో పార్టీ కేడర్, సమన్వయ లోపమంటూ వ్యాఖ్యలు!
### అధికారంలోకి వచ్చాక తొలిసారి వ్యతిరేక ఫలితం!
### రానున్న సార్వత్రిక 'సమరం'లో విజయానికి అధిష్ఠానం దృష్టి సారించాలని కేడర్ వినతి!

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీ నేతలకు ఏమాత్రం మింగుడు పడటం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఈ పరిస్థితి విపరీతంగా ఉందని అంటున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో ఏ మాత్రం పోటీ ఇవ్వలేనిస్థితిలో ఉందని భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. తూర్పు, ఉత్తర రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే ఉత్తరాంధ్ర టిడిపి అభ్యర్థి అధికార పార్టీ అభ్యర్థిపై భారీ ఆధిక్యంతో గెలుపొందడం ఉత్తరాంధ్ర వైకాపా నేతలను ఆత్మరక్షణలో పడేసింది. గతంలో తెదేపాకు కంచుకోటగా ఉన్న ఉత్తరాంధ్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన చరిష్మాతో వైకాపాకు కంచుకోటగా మార్చారు. దీంతో ఉత్తరాంధ్రలో తెదేపాకు నామమాత్రం ప్రాతినిధ్యం మాత్రమే దక్కింది. అయితే సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత విశ్వాసపాత్రుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించటం కూడ పార్టీ విజయాల్లో కీలక అంశంగా నిలిచింది. ఆయన రాజకీయ చతురత, సమన్వయ సామర్థ్యం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జిల్లాల వారీగా , ప్రాంతాల వారీగా, నియోజకవర్గాల వారీగా నిత్యం సమావేశాలు, ప్రజల్లో తరచూ కన్పించటం వంటి కార్యక్రమాలతో పార్టీని ఏకతాటిపై నడిపించగలిగారు. కాగా, ఇదే స్ట్రాటజీతో అనంతరం జరిగిన ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లోనూ పార్టీ అనూహ్యంగా విజయ దుందుభి మోగించింది. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే అంశాన్ని తెదేపా తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి విజయసాయిరెడ్డి విశాఖపట్నం ఆర్టీసీకాంప్లెక్స్ నుంచి స్టీల్‌ప్లాంట్ వరకు భారీ ఎత్తున పాదయాత్ర చేపట్టి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి వైకాపా ఏమేరకు మద్దతు ఇస్తున్నదీ అనే అంశాని ఇటు ప్రజలకు, అటు ఉద్యోగ సంఘాలకు, పోరాట కమిటీలకు తెలిపారు. ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నేతలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోసమావేశ పరచటం, కేంద్రంలో పెద్దలకు కల్పించటంతో పాటు, వైకాపా ఎంపీల బృందం ప్రధాన మంత్రికి, ఇతర పెద్దలకు వినతిపత్రాలు అందించటం వంటి చర్యలు ప్రజల్లో, ఉద్యోగ సంఘాల్లో గట్టి నమ్మకాన్ని అపుడుకల్గించాయి..దీంతో వైకాపాపై ఆరోపణాస్త్రాలు చేసే తెదేపా యత్నంఒకింత బెడిసికొట్టింది.

**నాడు గడప గడపలో అడుగుపెట్టి.. జీవిఎంసి ఒడిసిపట్టి:** విశాఖ రాజధానిగా ప్రకటించిన వేళ అందుకు జివిఎంసి ఎన్నికలు రెఫరెండంగా భావించిపార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తల సమన్వయంతో విజయసాయి రెడ్డి ≫2

## దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టుకు 14 విపక్ష పార్టీలు 13లో

## 77% పెరిగిన అంతర్గత రుణాలు
### 17 ప్రభుత్వరంగ సంస్థలకు రూ. 3,387కోట్ల నష్టం

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడైంది. ఈ నివేదికను శుక్రవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టారు. నివేదికలోని అంశాలను గమనించినప్పుడు 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులు 3,72,503 కోట్లుగా ఉన్నాయని కాగ్ వెల్లడించింది. ఇందులో 90శాతం మేర రుణాలు, 13.9శాతం వడ్డీతో తీసుకున్నవేనని వివరించింది. 2018 నుంచి 2022 వరకు అంతర్గత రుణాలు 77.54శాతం మేర పెరిగాయి. గడిచిన అయిదేళ్ళలో తలసరి రుణం 61 శాతం మేర పెరిగింది. బడ్జేటేతర రుణాలు కుడా కలిపితే తలసరి రుణం భారం 61శాతం మేర పెరిగింది. బడ్జేటేతర రుణాలు కుడా కలిపితే తలసరి రుణభారం 92,797గా నమోదైంది. వచ్చే ఏడేళ్ళలోగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1,29,817 కోట్లు రుణాలన్ని తీర్చాలని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చిన రూ.6,35కోట్లు గ్రాంట్ మురిగి పోయింది. గత ఏడాదిత పోలిస్తే చెల్లించాల్సిన రుణాలు రూ.24,257 మే పెరిగాయి. రూ. 1,18,393 నిధులను ప్రవేశ పెట్టలేదని కాగ్ వెల్ల డించింది. ఇవి బడ్జేటేతర రుణాలుగా పేర్కొంది. 2021-22 ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల చేసింది. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం నిర్దేశించిన పరిమితి కంటే ఆఫ్ బడ్జెట్ రుణాలు 9.85శాతం ఎక్కువగా ≫2

## దేవుడు అసలైన
# స్క్రిప్ట్ రాశాడు..
### ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు



**మంగళగిరి, మార్చి 24, ప్రభాతవార్త :** 23ఓట్లతో 23వ తేదీన, 2023లో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం అసలైన స్క్రిప్ట్ దేవుడు తిరగ రాశాడని చంద్రబాబు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వైసీపీనేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అతని అనుచరులు శుక్రవారం మంగళగిరి తెదేపా కేంద్ర కార్యాలయంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అతని అనుచరులకు పసుపుకండువాలు వేసి పార్టీలోనికి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న గిరిధర్‌రెడ్డి టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరారన్నారు. వారితోపాటు కోవూరు, గూడురు, నెల్లూరు రూరల్, నెల్లూరుసిటి నియోజకవర్గాల వైసీపీ నేతలు, కొన్ని వందలమంది వైసీపీకి రాజీనామాలు చేసి, నేడు పసుపు కండువాలు కప్పుకున్నారు. అందర్ని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి రాష్ట్రమంతా గెలుస్తుంది. గిరిధర్‌రెడ్డి లాంటి వారు పార్టీలోనికి రావడం వల్ల ఇంకా పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జగన్మోహనరెడ్డి పని అయిపోయింది. గిరిధర్‌రెడ్డి లాంటి సేవాభావం ఉన్న వారే జగన్ పార్టీలో ఉండలేకపోతే, సామాన్య కార్యకర్తలు ఎలా ఉంటారు? అని ఎద్దేవ చేశారు. నమ్ముకున్న వారిని నట్టేటముంచే వాడు నాయకుడు కాలేడు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిని గెలిపించారని గుర్తుచేశారు. 23ఓట్లతో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలవడం కూడా దేవుడి స్క్రిప్టే...దేవుడి స్క్రిప్ట్. తిరగరాశా దన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఫలితాలు చూశాక, జగన్‌కు నిద్రపట్టడం లేదని, తాడేపల్లి ప్యాలెస్‌లో టివిలు పగులుతున్నాయని ఆరోపించారు. అమరావతి, పోలవరాన్ని సర్వనాశనం చేశాడని, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రజలకు ప్రశాంతతలేదు, ఎవరూ నిద్రపోయే పరిస్థితి లేదని విమర్శించారు. కార్యకర్తలు ఉత్సాహంతో బాణాసంచా కాలిస్తే, నలుగురికి గాయాలయ్యాయి. ≫2

వార్త

ఎంత ప్రచారం చేసినా అధర్మం ధర్మం కాదు.

–గాంధీజీ

# మనిషి చేస్తున్న ద్రోహమే ఇది!


తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా మానవాళితో ప్రకృతి వ్యవహరిస్తున్నది. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒక దానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తినష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నాపట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధిపేరుతో చివరకు ప్రభుత్వాలు చేస్తున్న,చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే అడవుల నరికివేత, కొండలను తొలచిప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద హరించుకుపోతున్నదని స్పష్టంచేసింది. భారత్‌లో దాదాపు రోజుకు 330ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికల్లోవెల్లడించింది. బొగ్గుగనులు,ధర్మల్ విద్యుత్ కేంద్రాలు,పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్‌సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవికాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోలు,డీజిల్ వంటి ఇంధనాలు వాడకం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.వాహనకాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది.పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీకలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలాప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్నందునే రుతువులు గతులు తప్పుతున్నాయి. సకాలంలో వర్షాలు కురవడం లేదు.కురిస్తే ఒకేసారి ఒకేప్రాంతంలో కుంభవృష్టికురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అకాలవర్షాలకు అంతే లేకుండాపోతున్నది. ఈ అకాలవర్షాలతో వ్యవసాయరంగానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. అవేకాదు వరదలు,తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి.యేటాదాదాపు 380కి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలుసంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఈఉపద్రవాలతో ప్రాణాలు వదులు తుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు.అయితే కొన్నిసందర్భాల్లో పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ప్రాణనష్టాలను తగ్గించగలుగుతున్నారు.కేవలం పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు.సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధిసాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు.గత వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానాం ప్రావెన్స్‌లో 2021లో ఒకటేరోజు 475 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేకదేశాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. తుఫాన్‌ల బారి నుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ఇక ఉత్తరాఖండ్ గురించి పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు, ఏ రూపంలో ముంచుకొస్తాయో భూకంపాలు విరుచుకుపడుతాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సి ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇలాంటి ప్రళయాలు తప్పవు. భారీమూల్యం చెల్లించక తప్పదు.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



**స్వామి వివేకానంద**

చెడుకు ప్రతీకారం చెడుద్వారానే తీర్చుకోవడం తమ హక్కు అనుకుంటారు మానవులు. అలా చేయలేకపోతే వాళ్ల స్వేచ్ఛకు భంగం వాటిల్లినట్లు బాధపడతారు.



**అరిస్టాటిల్**

# ప్రజావాక్కు

### ప్రత్యేక హోదాపై కుప్పిగంతులు!

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్ర మంత్రులు ఎవరికి తోచిన భాష్యం వాళ్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అసలు హోదా డిమాండ్ చేసింది. బిజెపి సీనియర్ నేతలు వెంకయ్యనాయుడుగారు, అరుణ్‌శౌరిగారు అదీ రాజ్యసభలో. వారిడిమాండ్‌మేరకు ఆనాటిప్రధాని అదేసభలోహామీ ఇచ్చారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఆ మేరకు పార్లమెంటులో బిల్లు పెట్టి హామీల అమలు చేయవచ్చు. విశ్వసనీయత, నిజాయితీ లేని పాలకులవలన ప్రజాస్వామ్యం వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది.ఒకరు ముగిసిన అధ్యాయంఅంటారు. మరొకరు ఏ రాష్ట్రానికి హోదా లేదంటారు. మరొకరు ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదా ఇస్తే దేశంలో అశాంతి వస్తుందంటారు. హోదా అడిగిన పెద్దలకు ఇవేమీ తెలియవా? మెడలు వంచి తీసుకువస్తామని ప్రజలను మభ్యపెట్టిన నేతలు తేలుకుట్టిన దొంగలా మొహంచాటేస్తున్నారు. నైతిక నిబద్ధత లేని నేతలకు ప్రజలు తగినబుద్ధి చెప్పాలి.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెరుగుతున్న వైరస్

తెలుగు రాష్ట్రాల్లో హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాపిస్తూ వేలాది మందిని తీవ్ర అస్వస్థకు గురిచేసే అవకాశం ఉందన్న జాతీయఆరోగ్యశాఖ హెచ్చరికల పట్ల రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. పెద్దఎత్తున సభలు, సమావేశాలు, రోడ్‌షోలు జరుగుతుండడం,పండుగల,తీర్థయాత్రలపేరిట ప్రజలు యాత్రలు చేస్తుండడం, ప్రజలు మాస్కులు ధరించకపోవడం ముఖ్య కారణాలుగా ఆరోగ్యశాఖ పేర్కొంది. పెద్దసంఖ్యలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు సదరు వైరస్ బారిన పడుతుండడం ఆందోళనకరం. ఈ వైరస్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సత్వర చికిత్సఅందించే ఏర్పాట్లు తక్షణంచేయాలి. వ్యాధి నిర్ధారణ కోసం కావాల్సిన కిట్లను అందుబాటులోకి తేవాలి. సదరు వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకురావాలి. ఇ

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వరకట్న వధ

ప్రజలకు సేవలు అందించడంలో కేరళ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందే ఉంటుంది.నేరాలు తిరస్కరింపబడతాయి. లేదా శిక్షింపబడతాయి.అయితే కేరళప్రభుత్వం నూతనంగా ఒక కొత్త నిబంధన తీసుకువచ్చింది.దానిప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా కట్నం తీసుకోలేదని ధృవపరుస్తూ తెలియచేసే నోడౌరీ డిక్లరేషన్‌ను కుటుంబ సభ్యుల సంతకంతో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది.

–బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అదృశ్య శక్తులపై విచారించాలి!

వివేకానందరెడ్డి హత్య చేసు దర్యాప్తు పురోగతిపై సుప్రీం కోర్టు సిబిఐపై ఆగ్రహం వ్యక్తం చేసింది.అయితే అసలు దర్యాప్తు సిబిఐకి ఎందుకు అప్పగించవలసి వచ్చింది? ఆపైన దర్యాప్తు పక్క రాష్ట్రానికిఎందుకు మార్చవలసి వచ్చింది. హత్య జరిగి నాలుగు సంవత్సరాలు అయినా పురోగతి లేదంటే రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు,రాజ్యాంగవ్యవస్థల విధినిర్వహణకు అవకాశం లేదన్న చేదు నిజాన్ని న్యాయవ్యవస్థ విస్మరించకూడదు. జాప్యానికి సిబిఐతోపాటు రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర, కేంద్ర పాలకులు కూడా బాధ్యులే. సిబిఐ దర్యాప్తునకు అనేక అడ్డంకులు సృష్టిస్తే దానిపై కేంద్రహోంశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని సుప్రీంకోర్టు విచారించాలి. ఈ దశలో దర్యాప్తు అధికారిని మార్చడం సమస్యకు పరిష్కారం కాజాలదు. కేసు విచారణ రోజువారీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలి.

–జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆర్థికంగా ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ( ‌ ‌ ‌ ‌ ‌ – 1 లు లీకయి పరీక్షలు రద్దుకావడం దురదృష్టకరం.దీనివల్ల అనేకమంది సీరి యస్ అభ్యర్థులు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయి స్థైర్యం కోల్పోయి ఒక రకమైన నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటివారికి రాష్ట్రప్రభుత్వం భరోసాకల్పించాలి.అన్ని పనులు వదిలేసి అనేక అప్పులుచేసి ఎంతోవిలువైన సమయం వెచ్చించి టిఎస్‌పిఎస్‌సి పరీక్షలకుహాజరయిన నిరుద్యోగులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.అలాగే గ్రూప్–1 లాంటి ఉన్నతోద్యోగం సాధించి బంగారు తెలంగాణలో భాగస్వామ్యం కావాలని అనేక మంది ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవుపెట్టి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు ప్రిపేరయ్యారు. ఇలాంటి వారికి వారి సెలవు కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

–శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగాం జిల్లా

### స్వయంకృతాపరాధం!

శాసన మండలి ఎన్నికల్లో ఓటమి తర్వాత రాష్ట్రబిజెపి నేత మాధవ్‌గారుజనసేన,వైకాపాలతో తమపార్టీ సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ బిజెపి,వైకాపా ఒక్కటే అన్న ప్రచారం కూడా నష్టం కలిగించిందన్నారు.అలాగే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు కూడా ప్రభావం చూపుతున్నాయన్నారు. నిజానికి రాష్ట్ర, కేంద్ర బిజెపినేతల వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలిసిన ఏ సందర్భంలోనూ వాస్తవాలు చెప్పడంలేదు.

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయొద్దు

**భగవంతుడికంటే ధార్మికంగా నైతికదృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారిమాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాస మహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయనేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలుశాస్త్రాల ను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగశ్రవణ పండితులు, స్వామిజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగశ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.**

**దామెర్ల సాయిబాబ**

ఏ శాస్త్రమైనా మదించినకొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు తదితర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని అంతర్యాన్ని, మారిన కాలమాన పరిస్థితులకనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాటిల్లోని విషయాలను అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన, వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధనాభావం కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంతవరకు ఆచరించిచూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి వేషభాషలు, ప్రవర్తన, వ్యవహారశైలి ఉండాలి. అందుకు భిన్నంగా ఉన్నట్లు ప్రజలుగ్రహిస్తే వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, పీఠాధిపతులకు, స్వామిజీలకు అపారమైన ప్రజాదరణతో వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా ప్రజలు తరలివస్తుంటే మరికొందరి స్వామిజీల ప్రసంగాలకు కొన్నిరాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది. వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొదవ లేదు.ఏదిఎప్పుడు ఎలాచేయాలో అనే వివరాలను చాలా స్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగల్లో పవిత్రమైన తెలుగు పండగ ఉగాది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూపరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు.సకల సౌకర్యాలతో అష్టలక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవ ఆధారం. అవి నూతనోత్తేజాన్ని ఇస్తాయనడం కూడా కాదనలేం. గత స్మృతులు గుర్తు తెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపేతొలి పండుగ ఇది. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనవిధానంతో ఈ పండుగ కొంతవరకు ముడిపడిఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలను చేసుకునేందుకు ఈ పండుగ సందర్భంగా పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు చేసే పంచాంగశ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగురాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం కొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి?ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, వ్యక్తిగతంగా రాశుల స్థితిగతులు, తదితర విషయాలు ఈ పంచాంగశ్రవణంలో పంచాంగాలు చూసి పండితులు వివరిస్తుంటారు.అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయం వద్దనో, లేదా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దనో సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో వింటారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఒకనాడు ఈ పంచశ్రవణానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు కూడా అందడం లేదు.దీనికితోడు పంచాంగాలు లెక్కకు మించి వస్తున్నాయి. శాస్త్రం ఒక్కటే అయినా అన్వయించే శాస్త్రజ్ఞుల ఆలోచన, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి. ఇందులో రాజకీయం ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారిపోయింది. ప్రతియేడాది రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతుంటాయి. మొన్న బుధవారం శోభకృత్ నామ ఉగాది పండుగ నాడు హైదరాబాద్‌లో అధికార పార్టీతోసహా కాంగ్రెస్, బిజెపి,టిడిపి, నాలుగు పంచాంగ శ్రవణాలు జరిగాయి. అధికార పార్టీ బిఆర్ఎస్ అధికారికంగానే రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. పలువురు మంత్రులతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ నాలుగు చోట్ల పండితులు చేసిన పంచాంగ శ్రవణాలను పరిశీలిస్తే ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ప్రతిపార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురుండదని, అధికారంలో ఉన్నవారు తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలున్నాయని చెప్పారు. శాస్త్రం ఒక్కటే. రకరకాల విన్యాసాలతో,అభినయాలతో కొందరు పండితులు చేసిన,ఇలాంటి శ్రవణాల వల్ల వారి పట్లే కాదు పవిత్రమైన వేదాలు,పవిత్ర గ్రంథాలపై భక్తి,గౌరవాలు

**ఒక్క మాట**

సన్నగిల్లు తున్నాయి, ఇలాంటి పంచాంగ శ్రవణాల వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది.అందరూ అలానే చేస్తున్నారని చెప్పడంలేదు కాని అధికశాతం ఆ బాటలోనే పయనించడం దురదృష్టకరం. ప్రజా ప్రభువులను ప్రసన్నం చేసుకోవడానికి ఎన్నో మార్గా లున్నాయి.కానీ అత్యంత పవిత్రమైన శాస్త్రాన్ని వాడుకోవడం ఏ మాత్రం ధర్మం కాదు. ముఖ్యంగా హిందుమత సంప్రదాయాల ను, దైవాలను విశ్వసించేవారిలోఎలాంటి ప్రభావం చూపుతున్నా యో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. ఏదో విమర్శల కోసమో, తప్పుపట్టడం కోసమో ఇది రాయడం లేదు. క్షేత్రస్థాయిలో సామాన్యుల భావాలను, వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా, మరెంత అభివృద్ధి సాధిస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరు గుతున్న మానసిక ఒత్తిడిల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవం పట్ల మొగ్గుచూపేవారి సంఖ్య పెరుగుతున్నది. గతంలో ఆరుపదులు దాటినవారు మాత్రమే గుడికి వెళ్లేవారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నాపెద్ద అందరూ దేవాలయాలకు వెళ్లుతున్నారు. దేవునికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయో అనే అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. మరొకపక్క దేవుడి సొమ్మును భోంచేసేవారు తక్కువ సంఖ్యలో లేరు. దేవుడి సొమ్మును దొంగలించిన వారు భూములను ఆక్రమించిన వారు ఎదుర్కొనే బాధలను కశ్యపశాస్త్రం వెల్లడిస్తున్నది. సంసారమగ్నుడైన మానవుని మనోవ్యాకతులను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు, పాప పుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో తత్వరరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి వాటి పరమార్థం ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అందుకే వారు ఎంతో సమన్వయశీలురుగా, నియమనిష్టపరులుగా, ఆదర్శప్రాయులుగా, పూజ్యనీయులుగా ప్రజలకు కన్పించాలి. అంతేకాదు వారి ప్రవచనాలు సామాన్యమానవులను ముఖ్యంగా రాజకీయనేతలను సాక్షాత్తు శ్రీరాముడు వంటి దైవాలతో పోల్చితే వారి గౌరవమే వారే దిగజార్చుకున్నట్ల వుతుందనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. భగవంతుడ్ని మెప్పించ గల్గిన నిజమైన, నిస్వార్థ,నిరాండబర భక్తులు ఎవరైనా ఈ కలియుగంలో ఉంటే పోల్చడం కొంతవరకు సమంజసం కావచ్చేమోకానీ అలాంటి వ్యక్తులు కానీ,పరిస్థితులు కాని దుర్భిణి పెట్టి వెతికినా కన్పించరు. భగవంతుడికంటే ఆచరించిచూపించే నిజమైన భక్తులే గొప్పవారనే విషయాన్ని భారతంలోని వ్యాసుడు చాలాస్పష్టంగా పేర్కొన్నారు. కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించి పాండవులకు రాజనీతి బోధించమని అంపశ్యయపై ఉన్న భీష్మాచార్యులను సాక్షాత్తు శ్రీకృష్ణుడు అభ్యర్థించాడు. తాను మరణానికి చేరువలో ఉన్నానని, నోరు రావడం లేదని, జ్ఞాపక శక్తి లేదని, ఈ దశలో తాను ఏమీ చెప్పలేనని, భీష్ముడు నిస్సహాయత వ్యక్తం చేశాడు. నీకు జ్ఞాపక శక్తితోపాటు అన్నిశక్తులను ఇస్తున్నాను నీ మనువలకుధర్మప్రబోధం చేయమని శ్రీకృష్ణుడు కోరాడు. ఆ శక్తులన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించే కంటే సాక్షాత్తు భగ్వత్‌స్వరూపుడు వైన నీవే అదేదో చెప్పొచ్చు కదా అని భీష్ముడు సందేహం వెలబెట్టాడు. కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభం కానున్న సమయంలో అర్జునుడికి భగద్గీత బోధించాను, అతనికి కొంచెం కూడా అర్థమైనట్లు కన్పించలేదు. నీ నూటయాభై సంవత్సరాల అనుభవం ఆదర్శం, త్యాగం, జీవనశైలితో శాస్త్రాన్ని వడబోసి బోధిస్తే నమ్మకం కలుగుతుందని, వారు ఆచరిస్తారని శ్రీకృష్ణుడు స్పష్టం చేశారు. భగవంతుడి కంటే ధార్మికంగా నైతిక దృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారి మాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాసమహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ పండితులు, స్వామిజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. ●

# నిరుద్యోగులకు భరోసా ఇవ్వడమే ప్రభుత్వ బాధ్యత!

**రావుల రామ్మోహన్‌రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో 2014లో నియామకాల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకుపోవడానికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ఏర్పాటు చేసి 2015లో బోర్డులో పూర్తిస్థాయిలో సభ్యులను నియమించారు. 2015 నుండి 2018 వరకు వివిధ నోటిఫికేషన్లు జారీచేసిన టిఎస్‌పిఎస్సి దాదాపు 34వేల ఉద్యోగాలు సాఫీగానే భర్తీ చేశారు. చిన్నచిన్న లోపాలు తప్పితే ఎక్కడా పెద్దగా వివాదాలు లేకుండా నియామక ప్రక్రియ పూర్తి చేసి ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు ఆదర్శంగా నిలిచారు. గురుకుల, టిఆర్టి, గ్రూప్–2, గ్రూప్–4, ఫారెస్ట్ విభాగం, సాఫ్ట్‌నర్స్, వాటర్ గ్రిడ్, స్టాటికల్ ఆఫీసర్స్, హాస్టల్ వెల్ఫేర్ తదితర పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియ పూర్తి చేశారు. పోలీసు డిపార్ట్‌మెంట్ విభాగాల్లో 2015,2018లో కలిపి26వేల ఉద్యోగాలు భర్తీచేశారు.2018లో గురుకుల బోర్డు ద్వారా నాలుగువేల గురుకుల టీచర్లను భర్తీ చేశారు.ఇతర సంస్థలు మరో పదివేల ఉద్యోగాలుభర్తీ చేశారు. 2015 నుండి 2018 వరకు అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి నోటిఫికేషన్లు జారీచేసి పరీక్షల ద్వారా దాదాపు 70వేల ఉద్యోగాలు భర్తీ చేశారు. 2018 డిసెంబర్‌లో జరిగినసాధారణ ఎన్నికలలో విజయం సాధించి రెండవసారి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ 2022 మార్చి8వరకు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల గూర్చి మాటే మర్చిపోయింది. 2022 మార్చి 9 అసెంబ్లీలో సిఎం తన ప్రసంగంలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి వెంట వెంటనే నోటిఫికేషన్లు జారీ చేస్తామని వార్షిక క్యాలెండర్ ఇస్తా మని పేర్కొన్నారు.ఈ ప్రకటనతో 30లక్షల మంది నిరుద్యో గులు పుస్తకాలతో కుస్తీపట్టారు. మొత్తం40లక్షల మంది అప్లయ్ చేశారు. అభ్యర్థులు ఫీజుల రూపంలో మొత్తం 12వందల కోట్ల రూపాయలు చెల్లించారు. 80వేల ఉద్యోగాలలో భాగంగా ఇప్ప టివరకు 60వేల ఖాళీలకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి 45వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీచేసి కొన్నిరకాల పరీక్షలు నిర్వ హించి, మరికొన్ని పరీక్ష తేదీలు పెండింగ్‌లో పెట్టారు. ఇంకా 20వేల ఉద్యోగాలకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వలేదు. అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లిన టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియను పబ్లిక్ సర్వీస్ కమిషన్ త్వరగా పూర్తిచేస్తారని నిరుద్యోగులు భావించారు. నిరుద్యోగులతోపాటు కొంత మంది ఉద్యోగులు కూడా సెలవులు పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన ఉద్యోగాలకోసం గతసంవత్సరం నుండి వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు.అంతా సాఫీగా అవుతుంది అనుకుంటున్న సమ యంలో టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే ఉద్యోగులే పరీక్ష పేపర్లు లీక్ చేయడం,నిర్వహించిన నాలుగు రకాల పరీక్షలురద్దు చేయడం,జరగబోయే మరికొన్ని పరీక్ష తేదీలు రద్దు చేయడంతో అన్నిరకాల పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న 40లక్షలమందిఅభ్యర్థుల గుండెలు పలిగాయి.కుదుపునకు లోనైన నిరుద్యోగులకుబలమైన భరోసాఇచ్చే బాధ్యత ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సితోపాటుప్రభుత్వం, అన్నిరకాల పార్టీలు సంస్థలుతీసుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లోపు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలి.గత సంవత్సరం నుండి ఆర్థికంగా నష్ట పోయిన నిరుద్యోగులకు నిరుద్యోగభృతి చెలిస్తేరాబోయే పరీక్షల ప్రిపరేషన్‌కి ఆర్థికపరంగా కొంత ఉపశమనం కలుగుతుంది. ●

# సింగరేణి ఎన్నికల నిర్వహణలో జాప్యమెందుకు?

**వి.రత్నాకర్ రావు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 అక్టోబర్ 5న సింగరేణిలో కార్మిక సంఘాలకు 6వ విడత ఎన్నికలు జరిగినవి.ఈ ఎన్నికల్లో రెండోసారి టిబిజికెఎస్ అధికార టిఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకొని చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల ప్రక్రియను వెంటనే పునరుద్ధరించి నియామకాలు చేపిస్తామని వాగ్దానాలు చేసి గెలిచింది. తిరిగి ఎన్నికలు 2019లో జరగాల్సిఉండగా గుర్తింపు సంఘం ఆమోద పత్రం సుమారు ఆరు నెలల ఆలస్యంగా 2018 ఏప్రిల్‌లో ఇచ్చారని అప్పటి నుంచి రెండేళ్ల కాల పరిమితి లెక్కించాలని గుర్తింపు కార్మిక సంఘం పట్టుబట్టింది. అనంతరం కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రెండేళ్లపాటు ఎన్నికలు జరగలేదు. కొవిడ్–19 తగ్గాక కూడా సింగరేణి ఎన్నికలు నిర్వహించలేదు. సింగరేణి సంస్థలో సుమారు 25 సంవత్సరాల క్రితం మొదట 1998లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు ఆరుసార్లు నిర్వహించగా 1998లో తొలిసారి, రెండవసారి 2001లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజయం సాధించింది. 2003లో జరిగిన 3వసారి ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలిచి నాలుగేళ్లపాటు కొనసాగింది. 2007లో 4వసారి జరిగిన ఎన్నికల్లో ఏఐటియూసి తిరిగి 3వ సారి విజయం సాధించింది. 2012లో తెలంగాణ వాదం ఎక్కువగా ఉండటం సింగరేణి కార్మికులు కూడా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న నేపథ్యంలో 5వ సారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ విజయం సాధించి నాలుగేళ్లు సాగింది. తిరిగి ఆరోసారి 2017లో గెలిచిన టిజిబికెస్ కరోనా పేరుతో కొంతకాలం ఆ తర్వాత ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తుంది.ప్రస్తుతం సింగరేణిలో 43వేల మంది పర్మిట్ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 20వేలమంది పర్మినెంట్ కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడం లేదా రిటైర్ అవ్వడం జరిగింది. కొత్తగా రిక్రూట్మెంట్ లేదు. కాంట్రాక్టు కార్మికులు 10వేల నుండి 33వేలకు చేరుకున్నారు. ఆరు జిల్లాల్లో 11 ఏరియాల వారీగా విస్తరించి ఉంది. 2018లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతంలో బాగా లబ్ధిపొందింది. తిరిగి ఎన్నికలు జరిపితే రాబోయే అసెంబ్లీఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, సింగరేణి గుర్తింపు ఎన్నికల నిర్వహణపై బిఆర్ఎస్ సర్కార్ ఆచితూచి వ్యవహరిస్తుంది. టిబిజికెఎస్ యూనియన్ పనితీరుపై అధికార పార్టీ చేపట్టిన ఇంటర్నల్ సర్వేలో యూనియన్ పట్ల కార్మికుల్లో అసంతృప్తి ఉన్నట్లుతేలడంతో సర్కార్ ఇన్నాళ్లుగా ఎన్నికలపై నాన్చుడు ధోరణి అనుసరిస్తూ వస్తుంది. సర్కార్ కనుసన్నలలో ఉంటున్న సింగరేణి యాజమాన్యం సైతం ఎన్నికల నిర్వహణ వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందంటూ సాకు చూపుతూ వచ్చింది. సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ అన్ని కార్మిక సంఘాలు జెఎసిగా ఏర్పడి ఆందోళనలు చేపట్టాయి. కార్మిక సంఘాల ఒత్తిడితో కేంద్ర కార్మిక శాఖ రంగంలోనికి దిగి



అన్ని యూనియన్ల సభ్యత్వాలతోపాటు ఎన్నికల ముందు తీసుకోవలసిన చర్యలను పర్యవేక్షించింది. సింగరేణి ఎండి శ్రీధర్ 2022జూన్ 8న రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లెటర్ రాశారు.అయితే కొవిడ్‌తోపాటు సింగరేణి ఎలక్షన్ల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై చూపితే ఇబ్బంది పడాల్సివస్తుందని భావించిన రాష్ట్ర సర్కార్ ఎన్నికలను వాయిదా వేయించాలనే పరిస్థితులు వెతుకుతున్నది. సింగరేణి మేనేజ్‌మెంట్ కూడా ప్రభుత్వానికి అనుకూలంగానే వ్యవహరిస్తుంది. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల జాప్యంపై సంస్థ సిఎండి,ఆర్ఎల్‌సి, సిఎల్‌సిలను ప్రతివాదులుగా పేర్కొంటూ ఏఐటియూసి యూనియన్ 2022ఆగస్టు4న హైకోర్టును ఆశ్రయించింది.మూడుసార్లు వాదనలు విన్న న్యాయస్థానం మూడు నెలలో ఎన్నికలు నిర్వహించాలని చెప్పింది. అయినా సింగరేణి మేనేజ్‌మెంట్ ఎన్నికలకు సిద్ధంగాలేకపోవడంతో తిరిగి కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్లాలని ఏఐటియుసి నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో ఈనెల మార్చి 13న హైదరాబాద్‌లో అన్ని కార్మిక సంఘాలతో సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషన్ అధ్యక్షతన సమావేశమై సమీక్షించింది. ఈ సమావేశానికిసింగరేణి యాజమాన్యం రిజిస్టర్ కాబడి ఉన్న 13 కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తెలియచేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో యాజమాన్యం మార్చి, ఏప్రిల్,మే నెలలో బొగ్గు ఉత్పత్తికి డిమాండ్ ఉంటుందని ఈ కాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలిపింది.కార్మిక సంఘాల ప్రతినిధులు మార్చి ఆఖరిలో ఉత్పత్తి డిమాండ్ తగ్గుతుందని వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం,కార్మిక సంఘాల వాదనలు విన్న ఆర్ఎల్‌సి తిరిగి ఏప్రిల్2న సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అందులో ఎన్నికల నోటిఫికేషన్‌పై చర్చించినిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు. యాజమాన్యంపై ఒత్తిడి చేసి వేసవి కాలంలో ఎలక్ట్రిసిటీతోపాటు బొగ్గు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని సాకు చూపిస్తూ సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కొంతకాలంపాటు వాయిదా వేయాలని అందుకు సమయం కావాలని ఈనెల మార్చి 17న హైకోర్టును ఆశ్రయించింది. దీని వెనకాల సర్కార్ రాజకీయ కోణంతో ఆలోచిస్తే వచ్చే 8మాసాలలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏదో కారణం చూపుతూ ఎన్నికలు అయ్యేంతవరకు వాయిదా వేయించాలని కోరుకుంటుంది. దీనిపై హైకోర్టు ఇరువురి వాదనలు వినడానికి ఏప్రిల్ 2న వాయిదా వేసింది. 2017లో జరిగిన ఎన్నికలో టిబిజికేఎస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ఘోరంగా విఫలమైంది.కారుణ్య నియామకాల ప్రక్రియను యాజమాన్యంతో కలిసి కొన్ని షరతులతో పునరుద్ధరించినప్పటికీ కార్మికులలో ఆ సంఘంపట్ల తీవ్ర వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయి.2019లో నిర్వహించాల్సిన ఎన్నికలు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం అధికార పార్టీ సంఘానికి తలొగ్గి ఎప్పటికప్పుడు ఏదో సాకు చూపుతూ వాయిదాలు వేస్తూ వస్తున్న నేపథ్యంలో ఏప్రిల్, మే నెల అనుకూల వాతావరణం ఉంటుందని ఎన్నికలు నిర్వహించాలని కార్మిక సంఘాలు జేఎసిగా డిమాండ్ చేస్తున్నాయి. ●

(రచయిత: ఏఐటియుసి సీనియర్ నాయకులు)




అసెంబ్లీ ఆవరణలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, అతని కుమార్తె జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ జెడ్పీటిసి అనురాధ (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## కుంకుమ పువ్వు కృత్రిమ సాగుకు ప్రోత్సాహం

### ఎంపీ వి.విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం. మార్చి 24, ప్రభాతవార్త

కృత్రిమ వాతావరణంలో కుంకుమ పువ్వు సాగును ప్రోత్సహించే దిశగా వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఇప్పటికే చర్యలు తీసుకుందని ఆ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో ఒక వ్యవసాయ పట్టభద్రురాలు ప్రయోగాత్మకంగా కుంకుమ పువ్వును సాగు మొదలెట్టి తొలి ప్రయత్నంలోనే స్వచ్ఛమైన 200 గ్రాముల ఫస్ట్ గ్రేడ్ దిగుబడి సాధించిన విషయం మీ మంత్రిత్వ శాఖ దృష్టికి వచ్చిందా అని రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. దీనికి మంత్రి జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం వ్యవసాయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థిని ఒకరు అన్నమయ్య జిల్లా మదనపల్లిఓ తన ఇంట్లోనే హ్యూమిడిఫైర్స్ సాయంతో సెమి హైడ్రోపోనిక్స్ పరిస్థితులు సృష్టించి కుంకుమ పువ్వును సాగు చేస్తున్నట్లు తెలిసిందని చెప్పారు. జమ్మూ, కాశ్మీర్‌లోని పంపోర్, పుల్వామా, బుడ్గాం, శ్రీనగర్ ప్రాంతాల్లో కుంకుమ పువ్వు సాగుకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున అక్కడ వాణిజ్య స్థాయిలో ఈ పంట సాగు చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. సమశీతోష్ణ వాతావరణం నీరు నిల్వని వదులైన భూమి మిగతా 7లో

## గ్రీన్ బెల్ట్‌లో విద్యుత్ దీపాలను ప్రారంభించిన నగర మేయర్ గొలగాని



విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

నగర సుందరీకరణలో భాగంగా జాతీయ రహదారిలో గ్రీన్ బెల్ట్ ఏరియాలో వీధిదీపాలను ప్రారంభించామని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 5వ జోన్ 52వ వార్డు పరిధిలోని మద్రిపాలెం వుడా కాలనీ జాతీయ రహదారిలోని గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో జి-20 సదస్సు జరగనున్న నేపథ్యంలో నగర సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి 20 సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని గ్రీన్ బెల్ట్ ఏరియాలో వాకింగ్ ట్రాక్ చిల్డ్రన్ పార్క్ సందర్శకులు కూర్చునేందుకు చెంచీలు అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెంటింగ్ కమిటీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ, ఉపకార్యనిర్వాహ ఇంజనీరు ఎలక్ట్రికల్ లక్ష్మోజి, సహాయ ఇంజనీరు అన్నమ నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీ 20 నేపథ్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైయసన్

### భద్రతా ఏర్పాట్లకు పరిశీలించిన సీపీ శ్రీకాంత్





7లో

## జీ-20 ప్రతినిధులను ఆకట్టుకునేలా నగర సుందరీకరణ పనులు

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

విశాఖపట న్నంలో మార్చి 28, 29 తేదీలలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జీ-20 సదస్సు కార్యక్రమానికి దేశవిదేశాల నుంచి విశాఖ కు విచ్చిస్తున్న ప్రతినిధులను అతిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సందరీకరణ పనులతో జీవీఎంసీ తీర్చిదిద్దుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. శుక్రవారం ఆమె డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీస్, జివిఎంసీ కమిషనర్ పి రాజాబాబు, యితర జివిఎంసీ అధికారులతో కలిసి జీ-20 సదస్సుకు సంబంధించి విశాఖ నగరంలో విశాఖపట్నం, ఎయిర్‌పోర్టు నుంచి రాడిసన్ బ్లూ హోటల్ వరకు చేపట్టిన పలు అభివృద్ధి పనులు, సుందీరకరణ పనులను పరిశీలిస్తూ పర్యటించార. ఈ పర్యటనలో ముందుగా నగర మేయర్ మాట్లాడుతూ జీ-20 సదస్సుకు విచ్చేసిన ప్రతినిధులకు పంప్ హౌస్ ద్వారా మిగతా7లో







## 'టాలీ ప్రైమ్ అండ్ మీ వ్యాపారానికి ఎలా ఉపయోగపడుతుంది' అనే అంశంపై సదస్సు




విశాఖపట్నం, మార్చి 24, (ప్రభాతవార్త)

ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ గ్రాఫ్క్స ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి శుక్రవారం సిరిపురంలోని దత్ ఐలాండ్‌లోని విసిసిఐ హాల్‌లో 'టాలీ ప్రైమ్ అండ్ మీ వ్యాపారానికి ఎలా ఉపయోగపడుతుంది' అనే అంశంపై టెక్నికల్ సెషన్‌ను నిర్వహించింది. ఏపీ చాంబర్స్ విశాఖపట్నం జోన్ చైర్మన్ కెఆర్‌బి ప్రకాష్ స్వాగతోపన్యాసం చేశారు. బెంగుళూరులోని టాలీకి చెందిన శశాంక్ టాలీ ప్రైమ్ 3.0 యొక్క తాజా ఫీచర్‌లు, మీ వ్యాపారం ఆన్‌లైన్ ఉనికి ప్రాముఖ్యత గురించి క్లుప్త అవలోకనాన్ని గ్రాఫ్ఎక్స్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ జి.రాంబాబు వివరించారు.

## భార్యను కడతేర్చిన భర్త

### ముఖానికి దిండు

### అదిమి.. ఊపిరాడకుండా చేసి..! - ప్రియురాలిని ప్రశ్నించినందుకే హత్య - పెందుర్తి అప్పన్నపాలెంలో ఘటన





7లో

## 24, 25 తేదీల్లో సెలబ్రిటీల క్రికెట్ మ్యాచ్










7లో

## తాగు నీరుపై పర్యవేక్షణ వుండాలి

### ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు)



విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలోని మినరల్ వాటర్ ఇండస్ట్రీ 150 నుంచి 180 ఇండస్ట్రీస్ వున్నాయి. 70, 80వేల మంది ఉద్యోగులు ఉన్నారు,అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్స్ రకరకాలుగా పుట్టుగోడుగులా పుట్టుకొచ్చాయి. కాకపోతే వాళ్ళు 10, 20 రూపాయలకు 20 లీటర్ల కేన్ అమ్ముతున్నారు. దానిపై ఎటువంటి ఐఎస్ మార్కు లేదు వట్టి నీళ్ళు అమ్మేస్తున్నారు. అది మనిరల్ వాటర్ కాదు ఏమి కాదు అన్నారు.దానిని పై పర్యవేక్షణ లేదు కాని ఆ మధ్య జిల్లా కలెక్టర్ట్ ఆదేశాలు ఇచ్చి వాటిని సీడ్ చేయటం జరిగింది. ఇంకా చేయాలని కోరారు. చాలా ఎక్కువగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ తాగునీరు సమస్య వుంది మాములు నీటిని అమ్ముకుంటున్నారు. తక్కువ ధరకు అమ్ముకుని కేస్ చేసుకుంటూన్నారని తెలిపారు. అతి త్వరలో దాని కంట్రోల్ చేయాలని కోరారు. ఈ విషయంపై మంత్రి సంబంధింత మంత్రులకు తెలియజేసి తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పద్మశ్రీ చంద్రశేఖర్‌కు నక్కపల్లిలో స్వాగతం

- ఘనంగా సత్కారం
- డాక్టర్ అందరికీ మార్గదర్శి : కోసూరి

వార్త 12లో

## సారూ.....కలెక్టర్ సార్ ఎక్కడ సారూ...

### భవనం కూలి.. ముగ్గురు చనిపోయారు-పోస్ట్‌మార్టమ్ జరగలేదు, అంత్యక్రియలు జరగలేదు-ధర్నా చేసినా దిక్కు లేదు



విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

విశాఖలో భవనం కూలి ముగ్గురు చనిపోయారన్న వార్త దావానంలా వ్యాపించింది. కానీ జిల్లా కలెక్టర్ మాత్రం జి-20 సదస్సులో సారూ..బీజీ బీజీగా వున్నారు. మృత్యువాత పడిన చిన్నారులను కానీ.. వారి తల్లిదండ్రులు కూడా తీవ్రమైన గాయాలతో కేజీహెచ్ లోనే చికిత్స పొందుతున్నారు తమ పిల్లలు ఈ ప్రమాదంలో చనిపోయారన్న విషయం వీరికి తెలవనే తెలవదు. పాపం వారి పక్కనే వున్న మార్చురీలో వున్నారన్న విషయం కూడా తెలియదు. ఇటువంటి దయనీయ పరిస్థితిపై ఆలోచించే తీరిక మన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున కు లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునకు వీరి చావు కేక వినిపించలేదు.వీరికి సహాయం అందించాలనే ఆలోచన లేదు. నిస్సహాయ స్థితిలో బాధిత బంధువులు ఆందోళనకు దిగినా వారిని చూసే తీరిక కలెక్టర్‌కి లేదేమో.కలెక్టరేట్ వద్ద సంబంధిత బంధువులు ధర్నా చూస్తే అధికారులు ఎంత మొద్దు నిద్రలో వున్నారో తెలుస్తుంది. సమీక్షల పేరిట సారూ. బిజిగా వున్నారు. గురువారం మధ్యాహ్నం వరకు శిథిలాల్ని పక్కకు తొలగించే సమయంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించలేదని ఆరోపణలు మిగతా 7లో

## వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకంలో గిరిజనులకు విద్యార్హత మినహాయింపు ఇవ్వాలి

### అసెంబ్లీ సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మార్చి 24,ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుపేద ఎస్టీ,ఎస్సీ, బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన నూతనంగా వివాహం చేసుకుంటున్న వధూవరులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో అక్టోబర్ నెలలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం ప్రకటించి వారికి ఆర్థిక సహాయం చేయాలనే సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకం వైఎస్ఆర్‌కళ్యాణమస్తు పథకంపై అసెంబ్లీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం ఎస్టీ,ఎస్సీ,బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన పేదలకు ఎంతగానో ఉపయోగపడనుందన్నారు.గతంలో టిడిపి ప్రభుత్వం ఎస్టీలకు రూ/-50వేల రూపాయలు, ఇంటర్ కేస్ట్ మ్యారేజ్‌కు 75వేల రూపాయలు వివాహాలకు అందించేవారన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పథకాన్ని ప్రవేశపెట్టి ఎస్టీ,ఎస్సీ,బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన పేద వారికి వధూవరులకు లక్షరూపాయలు, ఇంటర్ కేస్ట్ చేసుకున్న వధూవరులకు లక్షా 20 వేల రూపాయలు ఇవ్వడం వైసిపి ప్రభుత్వం సిఎం జగన్ చేస్తున్న సహాయం పేద వర్గాలకు ఎంతో ఆర్థిక భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకానికి 10వ తరగతి విద్యార్హత నింబంధనలు కల్పిండం మంచి నిర్ణయం అని అయితే గిరిజన ప్రాంతాల్లో ఉన్న గిరిజన యువతీ యువకులకు పదవతరగతి విద్యార్హత మినహాయింపు ఇచ్చి 10వ తరగతి ఫెయిన్ అయిన వారికి కూడా వైఎస్ఆర్ కళ్యాణ మస్తు పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు.

## ఎమ్మెల్సీ టిడిపి గెలుపు.. వైసిపి పార్టీ పతనానికి నాంది

### అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త



టిడిపి ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది అని అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు అన్నారు. అల్లూరి జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి ఎమ్మెల్సీ విజయంపై మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన టిడిపి పార్టీ శ్రేణులు విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివరామచంద్రరాజు మాట్లాడుతూ వైసిపి పార్టీ గుర్తుతో నెగ్గి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పసుమర్తి అనురాధను గెలిపించారంటే సొంతపార్టీలో వ్యతిరేకత ఉందంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు ఖాయమని ధీమాను వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందారని వెల్లడించారు. మేదావి అయిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించగలరని అన్నారు. ప్రజలు జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి ప్రదాన కార్యదర్శి ముప్పన కేశవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు, మాకాడ బుల్లమ్మ, జెట్టి మధు, పెదిరెడ్ల సత్తిబాబు, మనువర్తి రామకృష్ణ చౌదరి, నక్కా రాజు, షేక్ బాజీ, ముప్పన సావిత్రి, కోటిలింగ వీరబాబు, మరిచెట్ల రామలక్ష్మి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు సింగంపల్లి ఆశ్రమోన్నత విద్యార్థినులు



రాజవొమ్మంగి, మార్చి 24 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్ర పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విద్యాశాఖ సంయుక్తంగా వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం 23వ తేదీ గురువారం జరిగింది. ఈఎక్స్ పోలో రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థినులు ప్రతిభను చాటారు. 139 పాఠశాలలు నుండి వచ్చిన విద్యార్థులు 403 ప్రాజెక్టులను చేయగా, వాటిలో 10 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ఈ పోటీలో ఎంపికకు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రామ్మూర్తి నాయుడు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలకు చెందిన వి.జాహ్నవి, జీవితలక్ష్మిలు ఇరువురు పనికి రాని వస్తువులు నుండి వినియోగపడే వస్తువులను తయారు చేసి ప్రాజెక్టును చూపించడంతో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది, ప్రతిభా పురస్కార పత్రాలను పాడేరు మండల విద్యాధికారిణి సిహెచ్.సరస్వతిదేవి నుంచి ఇద్దరు విద్యార్థినులు అందుకోవడం జరిగిందని సింగంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. ఈనెల 28న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థినులు వెళ్ళనున్నట్లు ఇ.యం.డిపి. జిల్లా మేనేజర్ దిలీప్‌కుమార్ తెలిపారని హెచ్‌ఎం సుబ్రమణ్యేశ్వరి అన్నారు. విద్యార్థినులకు చక్కటి తర్ఫీదుని ఉపాధ్యాయురాలు శాంతిపావ ఇచ్చారన్నారు. పనికిరాని వస్తువులను సేకరించి వాటి నుండి గ్యాస్ బండ ట్రాలీ, బుక్‌స్టాండ్, డస్ట్‌బిన్ కుండీలు, గ్యాస్ స్టాండ్, నేమ్ బోర్డులు ఇలా 14 రకాలను విద్యార్థినులు తయారు చేసి ప్రదర్శించారని సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సింగంపల్లి పాఠశాలలో విద్యార్థినులు, ఉపాధ్యాయురాలును ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, గౌతమి, ప్రమీల, సత్యవతి, ఫ్లారెన్స్ మణి, నళిని, జాస్మిన్, రాజ్యలక్ష్మి, లక్ష్మి, వార్డెన్ వరలక్ష్మి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

## వైభవంగా అభయ గణపతి ఉత్సవాలు

ఆరిలోవ, మార్చి 24, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి సాలిపేట గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ అభయ గణపతి స్వామి వారి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువజాము నుండే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు, లక్ష్మీగణపతి హోమం, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. గణపతి స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదం స్వీకరించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధ్యక్షులు వానపల్లి గణేష్, కార్యదర్శి ఇమంది శ్రీనివాస్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## విద్యార్థులు వినూత్నంగా సాంకేతికతతో ఆత్మ నిర్భర్ భారత్‌లో పాల్గొనాలి



మాకవరపాలెం, మార్చి 24 ప్రభాతవార్త

ఆత్మ నిర్భర్ భారత్ ప్రవేశంతో మన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మనం కావల్సిన ఉత్పత్తులను మనమే తయారుచేయాలని ఎన్‌ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈమేరకు శుక్రవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి సాంకేతిక సదస్సు(స్పార్క్‌లే) జరిగింది. ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు అధ్యక్షతన అవంతి సంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక హాజరైన సభలో ముఖ్యఅతిథిగా ఎన్‌ఎస్‌టిఎల్ డైరెక్టర్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలను అందజేశారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భర్ భారత్ పిలుపు మేరకు ప్రతీ విద్యార్థి సాంకేతిక పరిజ్ఞాన వినూత్నంగా ఆలోచించడం ద్వారా నూతన పోకడలు సాధ్యమౌతుందన్నారు. నిజమైన హీరోలు సైన్టిస్టులే వారు దేశానికి చేసిన సేవలు ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. మన పురాణాలు ఇతిహాసాలు మనకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నాయన్న విషయం మనం తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాబా ఆటామిక్ రీసెర్చ్ సెంటర్ సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీజయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు రీసెర్చ్ సెంటర్‌లో ఎన్నో సెక్యూరిటీ నేషనల్ సెక్యూరిటీ పటిష్టతకు ఉపయోగపడే పరిశోధన జరుగుతుందన్నారు. సెమినార్ ప్రాజెక్టులు ఇవ్వడం ద్వారా విషయాలపై నైపుణ్యం సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జెఎన్‌టియు (కాకినాడ) ప్రొఫెసర్ జెవిఆర్ మూర్తి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సాంకేతికతతో పోటీ పడటంలో ఇటువంటి సాంకేతిక సదస్సులు అవసరమన్నారు. అవంతి విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ అవంతి విద్యాసంస్థలు ఎప్పుడూ ఇన్నోవేషన్ ప్రమోట్ చేసే విషయంలో ముందుంటుందన్నారు. ప్రిన్సిపాల్ మోహన్‌రావు మాట్లాడుతూ స్పార్క్స్ ఈవెంట్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



ఈ జాతీయ సాంకేతిక సదస్సులో పేపర్ ప్రజెంటేషన్ హెచ్ఆర్ ఇంటర్వ్యూ గెస్ట్ లెక్చర్ క్విజ్ వంటి ఈవెంట్ నిర్వహించారు. పేపర్ ప్రజెంటేషన్‌లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతీ డిపార్ట్మెంట్‌కు మొదటి బహుమతి రూ.2వేలు రెండవ బహుమతి రూ. వెయ్యి బహుమతిగా ఇవ్వనున్నారు. అనంతరం ముఖ్యఅతిథులను అవంతి కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక ప్రిన్సిపాల్ మోహన్‌రావు కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి డానియేల్‌రాజ్ కళాశాల వివిధ శాఖాధిపతులు అధ్యాపకులు వివిధ కళాశాల నుండి 200 మంది విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శిష్టకర్ణాల నూతన కార్యవర్గం ఎన్నిక

గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త



శిష్టకర్ణాల అసోసియేషన్ కూర్మన్నపాలెం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం నియామకం జరిగింది. అసోసియేషన్ కార్యదర్శిగా డి.సత్యారావు, అధ్యక్షునిగా పీఎస్‌వీఎన్ గోపాల్, గౌరవాధ్యక్షునిగా డాక్టర్ సాయి సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా మానపురం శివాజీ, సంయుక్త కార్యదర్శిగా కె.రవీంద్ర, ఛీఫ్ అడ్వైయిజర్‌గా ఉర్లం ప్రసాద్, అడ్వైజర్‌లుగా మంత్రి నాగేష్, ఎంపీ జనార్ధన్, కోశాధికారిగా డి.గురునాధరావు, జాయింట్ ట్రెజరర్‌గా డి.కళ్యాణి, ఆర్గనైజర్‌లుగా మానపురం శ్రీనివాస్‌పట్నాయక్, కె.శ్రీనివాసరావు, కెఎస్ఆర్ పట్నాయక్, బీవీఎం కృష్ణ, కమిటీ సభ్యులుగా పీవీ ప్రసాద్, ఎస్.లక్ష్మి, బి.వేణుగోపాల్, జీవీఆర్ మౌళి, జక్కువ రామకుమారి, ఉప్పిలి సురేష్‌లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సమయం పెంచాలి

గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రైప్-1 మెయిన్స్ పరిక్షల కోసం ఇచ్చిన 85రోజుల సమయం చాలదని, మరో 3నెలల అదనపు సమయం ఇవ్వాలని విశాఖ పార్లమెటర్ టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు ఎస్.రతన్‌కాంత్ డిమాండ్ చేశారు.గ్రూప్-1 ప్రిలిమనరీ పరిక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు ప్రిపరేషన్ కోసం కేవలం 85రోజులే ఇచ్చారని ఏడు పేపర్లు ప్రిపేర్ కావడానికి ఈ సమయం చాలదని పేర్కొన్నారు. మెయిన్స్ పరీక్షకు అన్ని అంశాలలో అవసరమైన లోతైన జ్ఞానం, లోతైన విశ్లేషణ చేసేందుకు ఈ మూడు నెలల సమయం సరిపోదని వివరించారు. మెయిన్స్ పరిక్షకు మరో మూడు నెలల అదనపు సమయం పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తవారితో పాటు ఉద్యోగాలు చేసుకొని గ్రూప్-1 రాసేవారికి ఈ అదనపు సమయం ప్రిపేర్ కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో మార్పు మొదలైంది

### అధికార ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వం పై అసంతృప్తితో ఉన్నారు ఎమ్మెల్సీల విజయాలుతో టీడీపీ మరింత బలోపేతం భవిష్యత్ టీడీపీదే: బొండా జగన్

గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎమ్మెల్సీల విజయం సాధించడం పట్ల టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధా విజయం సాధించడంతో రాష్ట్రమంతా టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా గాజువాక 87వ వార్డులో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బొండా జగన్ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ డాన్సులు చేశారు. కార్యక్రమంలో రాజన్‌రాజు, సత్తిబాబు, కళ్లేపల్లి శ్రీనివాస్, కన్నారావు, విజయరామరాజు, రాజేంద్ర, పీవీఎన్ మూర్తి, అప్పలనాయుడు, వర్రి రాంబాబు, భాగ్యలక్ష్మి, అప్పారావు, కనక సత్యం, వర్రె అప్పారావు, హనుమంతు, కడుపుట్ల శ్రీను, అచ్చుబాబు, కాంద్రేగుల శ్రీను, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో కోదండరామ ఆలయంలో రామపాదకులు ప్రతిష్ఠామహోత్సవం



గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితికాలనీ కళింగ వీధిలో గల శ్రీశ్రీశ్రీ సీతారామనుజయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గణపతి, సాయినాధ్‌సహిత, అభయ కోదండ రామాలయం ఆలయంలో లోక కళ్యాణము కొరకు శ్రీరామపాదుకులు ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం కలశపూజా, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సహ్యులు ప్రగడ వేణుబాబు, ప్రగడ శంకర్‌రావు, ప్రగడ శ్రీనివాస్, దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్, బొడ్డ తాత, దాకా సత్తిబాబు, సన్యాసిరావు, అర్చకులు కొండలరావు శర్మ, యశ్వంత్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## సంజీవగిరి కాలనీలో అంగరంగ వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త



గాజువాక 65వ వార్డు సంజీవగిరి కాలనీ రామాలయం వద్ద పెంటకోట త్రినాధ్ ఆర్థిక సాయంతో శ్రీశ్రీశ్రీ అభయాంజ నేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. వే పండితుల మంత్రోచ్చారణల మద్య అగ్ని హోమం సాక్షిగా ప్రతిస్టాపన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. శ్రీరామ నామస్మరణతో కాలనీ మారుమోగింది, ముఖ్యఅతిధిగా 64వ వార్డు వైసీపీ ఇంచార్జి ధర్మాల శ్రీను హాజరయి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు మద్దాల అప్పారావు, లోకనాధరావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, కసిరెడ్డి సత్యనారాయణ, గీసాల అప్పారావు, కొండలరావు, సలాది రాజు, ఆర్మీరాజు, అచ్చుతరావు, కనకరాజు, కసిరెడ్డి నూకరాజు, ఆటో రమణ, గుండు రాము, సత్తిబాబు, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

## మస్తానప్పకు అభినందనల వెల్లువ




గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త

ఇటీవల పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్‌టీయూసీ జోనల్ ఇంచార్జిగా నియమింపబడిన వై.మస్తానప్పకి వైజాగ్ స్టీల్ వైఎస్ఆర్‌టీయూసీ యూనియన్ పాయింట్ వద్ద నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మస్తానప్ప మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ అనుబంధ విభాగాలలో వైఎస్ఆర్‌టీయూసీ కీలక పాత్ర పోషిస్తున్నదని, అందరి సమిష్టి కృషి వలన ఇది సాధ్యమైనదని అన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, ఎన్నెటి రమణ, గెద్దాడ అప్పలరాజు, పిట్టారెడ్డి, దాసరి పుల్లారావు, గాలి నూకరాజు, రామయ్య, నల్లశ్రీను, జగదీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు రామాలయంలో సీతారామ విగ్రహప్రతిష్ఠ

కొయ్యూరు, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరులో నూతనంగా నిర్మించనున్న రామాలయంలో సీతారామవిగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ దంపతులు, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు దంపతులు చేతులమీదుగా గ్రామపెద్దలు అనిశెట్టిచిరంజీవి, మేడిబోయినచిన్నా తదితరుల సమక్షంలో ఈ విగ్రహప్రతిష్ట గావించారు. ఎంతో ఆధ్యాత్మికంగా, ఆడంబరంగా నిర్వహించిన ఈ విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వేదపండితులు ధనుంజయ, సత్యానందం, నాగశర్మ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలో భారీఅన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మొట్టడం రాజశేఖర్, అశోక్, ఎం.బూరుగులయ్య పాల్గొన్నారు.

## స్టార్ పినాకిల్‌లో గుండె సంరక్షణా కేంద్రం





ఆరిలోవ, మార్చి 24, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న స్టార్ పినాకిల్ హార్ట్ కేర్ సెంటర్ నందు శుక్రవారం చిన్నారుల కోసం గుండె సంరక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి.రెడ్డి మాట్లాడుతూ పుట్టుకతోనే తీవ్రమైన గుండె సంబంధిత లోపాలతో జన్మించే పిల్లల గుండెను సంరక్షించు బాధ్యతను చేపట్టే లక్ష్యంతో పీడియాట్రిక్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ యూనిట్ రౌండ్ ది క్లాక్ (24 గంటలు) గుండెలో లోపాలు గుండె సంబంధిత వ్యాధులుతో అప్పుడే జన్మించిన శిశువులు నుండి 12 ఏళ్ళ వయస్సు గల పిల్లలు వరకు అన్ని రకాల అత్యాధునిక గుండె సంరక్షణా చికిత్సలను అంకితభావంతో అందిస్తుందన్నారు. పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, పీడియాట్రిక్ కార్డియాలజి అనస్థీటిస్ట్ మరియు పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ నిరంతరం చిన్నారుల లేత గుండెలకు అవసరమైన వైద్య అందుబాటులో అందిస్తున్నట్లు తెలిపారు. గుండెకు రంధ్రం పడటం, గుండె కొట్టుకోవటంతో వ్యత్యాసం, గుండె వాల్వ్ ఇబ్బందులు, బ్లూ బేబి సింద్రోమ్ వంటి పిల్లలలోని గుండె లోపాలకు సంబంధించిన 500 పైగా శస్త్ర చికిత్సలను విజవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎల్. విజయ్, డాక్టర్ వి.పవన్‌కుమార్, హాస్పటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవనణలో గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పిల్లల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంకు హాజరైన పిల్లలకు ఉచిత గుండె పరీక్ష 2డి ఎకోకార్డియోగ్రాం నిర్వహించటంతో పాటు పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ మరియు పీడియాట్రిక్ కార్డియాక సర్జన్ ఉచిత కన్సల్టేషన్ ఏర్పాటు చేశారు.

## సర్వసిద్ధి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి వరహాలదొర

నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్‌రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమికవైద్యఆరోగ్య కేంద్రంను జిల్లా మలేరియా అధికారి కెవరహాలదొర ఆకస్మికంగా సందర్శించారు. ల్యాబ్ రికార్డులను తనిఖీలు చేసి ఫ్రైడే... డ్రైడేలలో భాగంగా యాంటీలార్వా ఆపరేషన్ నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు. ఇందులో భాగంగా అక్కడ ఉన్న స్థానిక ప్రజానీకానికి కీటకజనిత వ్యాధులైన డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా, ఫైలేరియా మెదడు వ్యాపు జ్వరాలు ప్రబలకుండా దోమలనివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారికి అర్థమయ్యే విధంగా విపులంగా వివరించారు. ఇంట్లో గల నీరు నిల్వఉన్న అన్ని పాత్రలపైన మూతలు ఉంచాలని, ఫ్రిజ్ వెనుక తొట్టెలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఎయిర్‌కూలర్లు, రుబ్బురోళ్ళు కొబ్బరి బొండాలు టైర్లు ఓవర్‌హెడ్ ట్యాంకులు పూలకుండీలు పాడుబడిన ప్లాస్టిక్ వస్తువులలో నీటినిల్వలు లేకుండా చూడటం ద్వారా ఈ కీటకజనిత వ్యాధులు ముఖ్యంగా దోమకాటు వలన ప్రజభలే జ్వరాలు అరికట్టవచ్చునని కల్పించిన అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి శక్తిప్రియ, మలేరియా సబ్‌యూనిట్ అధికారి పిజెఎంఆర్‌పినాయుడు, ఆరోగ్య విస్తరణాధికారి బి.సత్యనారాయణ పర్యవేక్షణలో హెల్తువిజిటర్ సిహెచ్‌రమణ, హెల్త్ అసిస్టెంట్ మలేరియా ఇంచార్జు నోడల్‌అధికారి పిఎన్‌విఎస్‌ప్రసాద్, సచివాలయం హెల్త్ సెక్రటరీ ఎంరాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఇతర ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ టిబి డే పురస్కరించుకుని అవగాహనా ర్యాలీలు



నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

ఎస్‌రాయవరం, వాకపాడు గ్రామ సచివాలయాల్లో ప్రపంచ క్షయవ్యాది నివారణ దినోత్సవం పురస్కరిం చుకుని శుక్రవారం అవగాహనా ర్యాలీలు చేపట్టారు. ఎస్‌రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమికవైద్య ఆరోగ్యకేంద్రం పరిధిలో గల అన్నిగ్రామసచివాలయాల్లో ప్రపంచ టిబి దినోత్సవం సంధర్భంగా అవగాహనా శిబిరాలు, ర్యాలీలు నిర్వహించినట్టు వైద్యాధికారిణి శక్తిప్రియ తెలిపారు. ఇందులో భాగంగా వాకపాడు ఎంపిపిస్కూల్ విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించామని అలాగే ఎస్‌రాయవరం జిల్లాపరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థులకు అవగాహనా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. దగ్గు, తుమ్ములు ద్వారా టిబి వ్యాప్తిచెందే అవకాశం ఉందని ముఖ్యంగా రెండువారాలకు మించి దగ్గు అలాగే అప్పుడప్పుడు జ్వరం రావడం క్రమేపి బరువు తగ్గిపోవడం టిబిలక్షణాలుగా భావించి తక్షణం వైద్యసహాయం, సలహాలు పొందాలని తెలియజేసినట్టు చెప్పారు. గ్రామ యువకులతోనూ, పెద్దలతోనూ మనందరి పంతం టిబి అంతం టిబి ఓడిపోతుంది.. దేశం గెలుస్తుంది.. ఉచితమందులే ముద్దు అనే స్లోగన్సుతో అవగాహనా ర్యాలీ నిర్వహించామని పిహెచ్‌ఎన్ రత్నసఖి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్లు జికొండబాబు, వైఅనూషా, లిల్లీతో పాటుగా హెల్త్ అసిస్టెంట్లు పిప్రేమ్‌కుమార్, మలేరియా ఇంచార్జు నోడల్ అధికారి పిఎన్‌విఎస్‌ప్రసాద్, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీలు పినూకరత్నం, పిశ్రీరాములు, ఆశా వర్కర్లు, గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేట నియోజకవర్గంలో వడ్డీ వ్యాపారులు హల్‌చల్

### - అధికవడ్డీలతో చితికిపోతున్న కుటుంబాలు - అవసరాలను ఆసరాగా తీసుకుని రూ 6 నుంచి 8 వరకూ వడ్డీల వసూళ్ళు - రుణబాధలతో కృంగిపోతున్న కుటుంబాలు


నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

పేదరికం అవసరాలు కుటుంబంలో ఆర్థికపరిస్థితులు ఇవన్నీ నిరుపేదలను అప్పులతో ముంచెత్తు తున్నాయి. గత్యతరం లేని పరిస్థితులలో రూ 6 నుంచి 8 వరకూ సగటు మనిషి రుణాల కోసం చేసిన అధికవడ్డీలు నిలువనీడలేని విధంగా రోడ్డున పడేస్తున్నాయి. ఒకపక్క తీసుకున్న రుణానికి మించి రెండింతలుగా పెరిగిపోతున్న వడ్డీల భారంతో నిరుపేదలనడ్డి విరిగిపోయేపరిస్థితులు అలాగే నిలదొక్కుకోలేని రీతిలో బడుగుజీవుల కుటుంబాలు నిట్టనిలువునా కృంగిపోతున్నాయి. అప్పులనిమిత్తం చేసిన అధికవడ్డీలతో రుణభారం చివరికి ఆత్మహత్యకు ప్రేరేపించేవిధంగా ప్రస్తుత పరిస్థితులు దారితీస్తున్నాయి. రాష్ట్రంలో అప్పులభాదలను వ్యాపారుల వేదింపులను తట్టుకోలేక పురుగుల మందులు సేవించి కొందరు బలవన్మరణాలతో మరికొందరు ఆత్యహత్యలు చేసుకోవడం ప్రతిరోజూ ప్రచారమాద్యమాల ద్వారా వింటూనే చూస్తునే ఉన్నాం. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట నియోజకవర్గంలో అడ్డురోడ్డు మొదలుకుని అనేకప్రాంతాలలో అధికవడ్డీలతో పేదల బ్రతుకులు వడ్డీవ్యాపారులు చిదిమేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులకు తాళలేని పరిస్థితులు నిరుపేద అవసరార్థులు అప్పులు చేయాల్సిన నేపథ్యంలో 6 నుంచి 8 రూపాయల వడ్డీఇస్తేనే అప్పు తీసుకోండంటూ వడ్డీవ్యాపారులు ఖరాఖండీగా చెప్పి మరీ రుణాలు ఇస్తూ పేదల అవసరాలను సొమ్ము చేసుకుంటూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం మహిళలకు స్వయంసహాయకరుణాలు ఇచ్చి కొంతమేర ఆదుకుంటున్నప్పటికీ కుటుంబ అవసరాలు అప్పులను చేసేవిధంగా ప్రోత్సహిస్తున్నాయి. తప్పనిపరిస్థితులలో పిల్లల చదువులు, అలాగే వైద్యం కోసం ఇంకా కుటుంభఅవసరాలకోసం అప్పులు చేయకతప్పడం లేదు. ఇంకా అవసరంమేరకు నూటికి 10 రూపాయల వడ్డీవంతున వ్యాపారులు దండుకుంటున్నారు. సమయానికి అలాగే ఇచ్చిన గడువుకు సొమ్ముచెల్లించకపోతే అప్పుతీసుకున్న వాళ్ళపరువును నడిరోడ్డుపై నిలబెడుతున్నారు. అప్పులు ఇచ్చేవారిలో కొంతమంది రాజకీయనాయకులు కూడా ఉన్నారన్న విషయం గుప్పుమంటోంది. అధికవడ్డీలకు అప్పులు తీసుకున్న వారు సకాలంలో వడ్డీలతో సహా చెల్లించకపోతే వారి పలుకుబడిన ఉపయోగించి ముక్కుపిండి మరీవసూళ్ళు చేసుకుంటున్నారు. దబాయించడం రౌడీయిజం చెలాయించడం వంటి దోరణి వీరు అవలంబిస్తున్నారు. కరోనా పరిస్థితులు నిరుపేదల బతుకులలో చీకటిని నింపాయి. కూలీలు శ్రామికులు కష్టజీవులు ఆవిపత్కర సమయంలో పనులకు వెళ్ళలేక ఇళ్ళవద్దే ఉండిపోవడంతో అప్పులుచేసి పొట్టలు నింపుకున్న వాస్తవ పరిస్థితులు ఉన్నాయి. కరోనా సమయంలో వీరు చేసిన అధికవడ్డీలకు తీసుకున్న అప్పులు రుణ బాధితులను కోలుకోకుండా చేశాయి. తలకు మించిన వడ్డీల భారంతో సతమతమవుతూ నిస్సహాయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ పరిస్థితులలో రోగాలబారిన పడి ఆస్పత్రులలో చేరి మంచాలకు పరిమితమైనవారు లేకపోలేదు. కొంతమంది కష్టజీవులు చేసిన అప్పులను తీర్చేందుకే తమజీవితాలను అప్పులవారికి అంకితం చేస్తున్నారు. ప్రస్తుత ఆధునికసమాజంలో పెరిగిపోయిన నిత్యావసర సరుకులు శ్రమజీవుల బతుకులు దుర్భరంచేస్తున్నాయి. కుటుంబాల జీవనోపాది కుంటుబడటంతో ఎటూ పాలుపోని పరిస్థితులు వీరిని వెంటాడుతున్నాయి. అధికవడ్డీలకు అప్పులు ఇచ్చే వ్యాపారులు పేదలకు ఉండే కొద్దిపాటి ఆస్తులకు వడ్డీలకు మరింత వడ్డీలు వేసి తమసొంతం చేసుకుంటున్నారు. ఈ విధంగా అనేకమంది ఉన్న ఆస్తులను అప్పులు ఇచ్చేవాళ్ళకు గత్యంతరంలేని పరిస్థితులలో ధారాదత్తం చేసేస్తున్నారు. అప్పులు తీసుకునే వాళ్ళు ఆ సమయంలో వ్యాపారులు చెప్పిన విధంగా కాగితాలమీద తమవిలువైన సంతకాలు అధికవడ్డీలకు అప్పులు తీసుకున్నప్పటికీ తక్కువ వడ్డీకే తీసుకుంటున్నట్లుగా సంతకాలు పెట్టడంతో వడ్డీవ్యాపారుల చేతిలో కీలుబొమ్మలుగా ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. అనేకమంది నిరుపేదల బతుకులు వడ్డీవ్యాపారుల చేతిలో చిదికిపోయాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇదిలా ఉండగా పేట నియోజకవర్గంలో అడ్డురోడ్డు మొదలుకుని పాయకరావుపేట వరకూ నిభందనలకు విరుద్దంగా వసూళ్ళుచేస్తున్న అధికవడ్డీలకు సంబందించి సంభందిత అధికారులు ఆరాతీస్తున్నట్టు తెలిసింది.

## టిబి ఓడిపోతుంది.. దేశం గెలుస్తుంది

### పేటలో క్షయనివారణ దినోత్సవం

పాయకరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ పిహెచ్‌సిలో శుక్రవారం క్షయనివారణ దినోత్సవం కార్యక్రమం వైద్యాధికారులు విద్యాసాగర్, పద్మప్రియ పర్యవేక్షణలో జరిగింది. పిహెచ్‌సి పరిధిలో గల 8 సచివాలయాలలోనూ క్షయవ్యాది నివారణ పట్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి ప్రదర్శనా కార్యక్రమాలు చేశారు. టిబి ఓడిపోతుంది,, దేశం గెలుస్తుందని వీరంతా నినదించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మనందరి పంతంతో టిబి అంతం అవుతుందన్నారు. రెండు వారాలకు పైబడిన దగ్గు టిబి కావచ్చునని తెలిపారు. కళ్ళె పరీక్ష చేయించుకోవడం ద్వారా క్షయవ్యాది నిర్ధారణ అవుతుందన్నారు. టిబి పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా చెప్పారు. చుట్ట, బిడి, పాన్‌పరాగ్‌లు వాడకూడదన్నారు. క్షయ వ్యాధి పట్ల అవగాహన కలుగచేస్తూ సచివాలయ పరిధిలో గల బాలికల హైస్కూల్ విద్యార్థులతో క్షయవ్యాధి నివారణ పట్ల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సురేష్, నెహ్రూ, ఏఎన్ఎం కెభవానీ, ఎంఎల్‌హెచ్‌పి రమణమ్మ, అలాగే సచివాలయ పరిధి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత చంద్రశేఖర్‌కు పేటలో ఘనస్వాగతం

పాయకరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త



ఉచిత కంటి ఆపరేషన్లు చేయడంలో రికార్డు సృష్టించిన పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ చంద్రశేఖర్‌కు జిల్లా గ్రంధాలయ మాజీచైర్మన్ తోట నగేష్, జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెద్దం బుజ్జి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వైజంక్షన్ వద్ద ఘనస్వాగతం పలికారు. కాకినాడకు చెందిన కంటివైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రి ఫౌండేషన్ పేరుతో కిరణ్ ఆసుపత్రిలో సుమారు 2లక్షల 50వేలకు పైగా ఉచితకంటి ఆపరేషన్లు చేశారు. ఈయన సేవలు గుర్తించిన కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు డాక్టర్ చంద్రశేఖర్‌ను ఎంపిక చేసింది. రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు పొందిన డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం విశాఖపట్నం ఎయిర్పోర్టులో దిగి తిరుగుప్రయాణం కాకినాడ వెళుతుండగా మార్గమధ్యం పాయకరావుపేట వైజంక్షన్ వద్ద డాక్టర్ చంద్రశేఖర్‌కు తోట నగేష్, గెద్దం బుజ్జీలు తమ అనుచరవర్గంతో కలిసి శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తోట నగేష్, గెద్దం బుజ్జి వీరు మాట్లాడుతూ కంటివైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ ఉచిత కంటిఆపరేషన్లు చేసి అనేకమంది నిరుపేదలను ఆదుకున్నట్లు చెప్పారు. ఈయన సంకురాత్రి ఫౌండేషన్ ద్వారా కిరణ్ ఆసుపత్రిలో 2లక్షల 50వేల మందికిపైగా ఉచిత ఆపరేషన్లు చేశారని తెలిపారు. డాక్టర్ చంద్రశేఖర్ తనకున్న కోట్లాది ఆస్థిని ఫౌండేషన్‌కు రాసిన మహోన్నత ఆశయాలు కలిగిన వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో లచ్చబాబు, జగతాశ్రీను, కర్రి శ్రీను, పెంకేశ్రీను, ఇంజరపు సూరిబాబు తదితరులు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

## కునుకూరు ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు మృతి



కొయ్యూరు, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని కునుకూరు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠార సత్తిబాబు(48) శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. శుక్రవారం సాయంత్రం యధావిధిగాపాఠశాల నుండి ఇంటికి వచ్చిన ఆయన ఆకస్మాత్తుగా గుండెపోటు గురవడంతో భార్య నిర్మల, ఇతర కుటుంబీకులు హుటాహుటిన వైద్యుడ్ని రప్పించి పరీక్షలుచేయించి, అనంతరం 108వాహనంపై నర్సీపట్నం తరలించే ప్రయత్నం చేస్తుండగానే హెచ్ఎం సత్తిబాబు మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇతని మృతివిషయం తెలుసుకున్న ఎంపిపి బడుగురమేష్‌బాబు, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం హుటాహుటిన హెచ్ఎం ఇంటికివెళ్లి కుటుంబీకులను ఓదార్చారు. హెచ్ఎం సత్తిబాబు మృతి పట్ల ఎంఇఒ బోడంనాయుడు, మండలంలోని ఉపాధ్యాయ సంఘనేతలు, ఉపాధ్యాయులు విచారం వ్యక్తం చేసారు.

## కొయ్యూరు గురుకుల పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సభ

కొయ్యూరు, మార్చి 24, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి జీవితంలో పదోతరగతి గెలుపు, విలువను వివేరి మలుపు వంటిదని, కావున పరీక్షను చక్కగా రాసి, మంచి మార్కులు సాధించి, జీవితంలో ఉన్నతశిఖరాలవైపు నడిచేందుకు బాటలువేసుకోవాలని ఎంపీపీ బడుగురమేష్‌బాబు కోరారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరు గురుకులపాఠశాల పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వీడ్కోలుసభలో ఎంపిపి మాట్లాడుతూ సంతోషం, విచారం కలగలిసిన అరుదైన సమ్మేళనం వీడ్కోలు సభ అని అభివర్ణించారు. విద్యార్థులు పాఠశాల జీవితాన్ని విడిచిపెట్టిపోతున్నారనే విచారం ఒకవైపు, జీవితంలో మరో అడుగు ముందుకేస్తున్నారనే సంతోషం మరోవైపు ఉంటాయన్నారు. అటుపై అతిథులకు విందు ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసి వారాకాసులమ్మ, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, పలువురు అతిథులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, వైస్‌ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు రూ.20వేలు సాయమందించిన పోలీసులు

కొయ్యూరు, మార్చి 24, ప్రభాతవార్త



ఖాకీలంటే కఠినత్వమేకాదు సుమీ.. కరుణత్వమూ తెలుసునని నిరూపించుకున్నారు కొయ్యూరు పోలీసులు. ఇటీవల మండలంలోని అంతాడ పంచాయతీ, తిటిపుసు పాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధమై ఏడుకుటుంబాలు నిరాశ్రయు లైన సంగతి తెలిసిందే. ఈ సంఘటన జరిగిన వెంటనే గ్రామానికెళ్లి బాధితులను పరామర్శించిన కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ ప్రభుత్వానికి నివేదించారు. తమ శాఖాపరంగా నిధులను సేకరించి బాధితులకు భరోసా నిచ్చారు. శుక్రవారం సిఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు తమ సిబ్బందితో కలిసి గ్రామానికివెళ్లి బాధిత లకు రూ.20వేలు ఆర్థికసాయమందించారు. పోలీసుల దయాగుణం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 26న రాజేంద్రపాలెంలో ఉచితకంటి వైద్యశిబిరం

కొయ్యూరు, మార్చి 24, ప్రభాతవార్త

ఈనెల 26న మండలంలోని రాజేంద్రపాలెం అల్లూరిసీతారామరాజు కమ్యూనిటీహాల్ వద్ద ఉచితకంటివైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రాజేంద్రపాలెం గ్రామానికిచెందిన గిరిజనోద్యోగుల సంఘనేత నర్సి కృష్ణ ఒకప్రకటనలో తెలిపారు. నర్సీపట్నంనకు చెందిన వెంకటసాయి ఆప్టికల్స్ సౌజన్యంతో జరిగేఈ శిబిరంలో కంటివ్యాధులపై పరీక్షలుజరిపి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అవసరమైనవారికి ఉచితంగా కళ్లజోళ్లు ఇవ్వడం జరుగుతుందని, అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ భూమిలోనే సాగుదార్లకు పట్టాలు

### జాయింట్‌కలెక్టర్ కల్పనా కుమారి



అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమి ప్రభుత్వ భూమి అయితేనే పట్టాలు ఇవ్వడం జరుగుతుందని జాయింట్‌కలెక్టర్‌కల్పనా కుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సాగుచేసుకుంటున్న వారికే ఇతరత్రా భూమి ఉండకూడదన్నారు. రికార్డులను పరిశీలించగా, వీటిలో సాగుచేస్తున్న కొత్తవీధిగ్రామం గ్రామంలో ఉన్న 289 సర్వేనెంబర్లో 29.86 సెంట్ల భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం రైతు వారి మెట్టభూమిగా నమోదయ్యిందని చెప్పారు. సదరు భూమి నియంత్రణ చట్టం ప్రకారం 7.22 భూమిని ప్రభుత్వానికి దఖలుపరిచినట్లు తెల్పిందన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సాగుచేసుకుంటున్న వారికి ప్రభుత్వ భూమికే మాత్రమే పట్టాలు ఇవ్వగలమన్నారు. జిరాయితీ పట్టా కాబట్టి కౌలుదారులకు ఎటువంటి హక్కు ఉండదన్నారు. జిల్లాలో ప్రారంభించిన ఫేస్-1 రీ సర్వే 147 గ్రామాలలో పూర్తయ్యిందని, మరో 100 గ్రామాలలో సర్వే జరుగుతుందని తెలిపారు. డ్రోన్ సర్వే దాదాపు పూర్తయ్యిందన్నారు. 430 మంది సర్వేయర్లు పనిచేస్తున్నారన్నారు. అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే సరిదిద్దనున్నట్లు చెప్పారు. జిల్లాలోని అనకాపల్లి అమ్మవారిపురం సబ్బవరం, పరవాడ ప్రాంతాలలో ప్రభుత్వ భూ ఆక్రమణలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సాగుదారులు పేదవారైతే పరిశీలించి, ధనవంతులైతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ భూములు చట్టం వేరుగా ఉందని, స్వయంగా చర్యలు తీసుకోలేమని ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

## ఇంటర్ పరీక్షలకు 8 మంది గైర్హాజరు

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షకేంద్రంలో శుక్రవారం ఎనిమిది మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఛీఫ్ సూపరింటెండెంట్ ఆర్.విజయ్ మోహన్‌రావు తెలిపారు. జనరల్ 229 మందికి 221 మంది, ఒకేషనల్ తొమ్మిది మంది పూర్తిగా హాజరైనారని అన్నారు.

## అంగనవాడి కేంద్రాల్లో ఎంపిడిఓ తనిఖీలు

గొలుగొండ మార్చి 24,ప్రభాతవార్త



అంగనవాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం పిల్లలకు మెను ప్రకారం అందించాలని ఎంపీడీఓ ఎస్ దేవీరేణుకా అన్నారు. మప్పుకొటపాలెం పంచాయతీలో ఉన్న అంగనవాడీలు,ప్రాథమిక పాఠశాలలను ఎంపిడిఓ తనిఖీ నిర్వహించారు. మెను ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. అలాగే పిల్లలకు క్రమం తప్పకుండా అన్ని ఫలహారాలు వేయాలని సూచించారు. ఏటువంటి అలక్ష్యం ఆమోదించినా తగిన చర్యలు తప్పవన్నారు. పాఠశాలలో వడ్డించిన మధ్యాహ్న భోజనం పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. క్రమం తప్పకుండా పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, గర్భిణీలకు బాలింతలకు గుడ్డు పాలు అందించాలన్నారు.

## అమెజాన్ పే.. మీ రోజూవారీ చెల్లింపు, అవసరాలకు ఒక పరిష్కారం

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

అమేజాన్ పే మీ అన్ని చెల్లింపు అవసరాల కోసం ఏకైక పరిష్కారం ఆటోమొబైల్ ఇన్సూరెన్స్ నుంచి యుటిలిటీ బిల్లు చెల్లింపులు, రెస్టారెంట్లో చెల్లింపుల రెస్టారెంట్లో చెల్లించడం రీఛార్జ్ చేయడం డబ్బు (ట్రాన్స్ ఫర్) చేయడం వరకు, అన్ని సందర్భాల కోసం చెల్లింపు సదుపాయం అందిస్తోంది. అమేజాన్ పే కస్టమర్స్ తమ ఆదాయాలు నుంచి మరింత పొందటానికి తమ వస్తు ఆదా చేసే పెట్టుబడులు గురించి సులభంగా క్లిక్ తీసుకోవచ్చు వారు డిజిటల్ గోల్డ్ సేవింగ్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. జియో డాక్యుమెంటేషన్ పనిలేకుండా కస్టమర్లు నిమిషాలలో దీర్ఘకాలిక ఫిక్స్డ్ డిపాజిట్లు చేయవచ్చు కోసం కొన్ని నిమిషాలలో లోగో వాహనబీమా ను కూడా కొనుగోలు చేయవచ్చు. అకో జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో అమేజాన్ ఆటోమొబైల్ బీమా ప్రయాణానికి వీలు కల్పిస్తుంది.

## రామాలయం నిర్మాణంకు భూమి పూజ

గొలుగొండ మార్చి 24, ప్రభాతవార్త

సిహెచ్ నాగాపురం పంచాయితీ శివారు పల్లావూరులో నూతనంగి నిర్మాణం చేపట్టిన రామాలయంకు సర్పంచ్ యలమంచిలి రఘురామంద్రరావు దంపతులు భూమి పూజ నిర్వహించారు. అలయ నిర్మాణ పనులుల్లో భాంగా శుక్రవారం శంఖుస్థాపన రాయి వేసారు. అనతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ద్వారా ఇటీవలే దేవాలయాల నిర్మాణానికి కేటించిన నిదుల్లో 10లక్షలు పల్లావూరులో రామాలయం నిర్మాణంకు కేటాయించాలని అన్నారు. అనిదులతో గ్రామంలో నతనంగా రామాలయం నిర్మణం చేపట్టే పనులు ఈ రోజు ప్రారంభించామన్నారు. పంచాయితీ అభివృద్ధికి అన్ని విదాల ఎమ్మెల్యే సహకారం అందిస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలు,నాయుకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాసిలి బాలశుభ్రమణ్యం,వార్డు మెంబర్లు గంటల గణేశ్వరి,గ్రామాల పెద్దలు,వైసిపి నాయుకులు,మహిళలు పాల్గోన్నారు.

## సంగీత ప్రియులను అలరించిన హిందీ, తెలుగు చిత్రాల సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త



రసరాగమాధురి, శృతిలయ సంగీత సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారంసాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 'యాన్ ఈవినింగ్ ఇన్ పారిస్' పేరిట నిర్వహించిన హిందీ, తెలుగు సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీత ప్రియులను అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సెంచూరియన్ యూనివర్శిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ మాధవ్,జ్యోతి పాడిన ఈ ఎగ్రూబీ విరిసినంది,ప్రభాకర్,కళ్యాణి పాడినదిల్ తడప్ తడప్‌కే, మెలోడీ సత్యనారాయణ, సత్యశ్రీ పాడిన కోనపాలైన, పుండరీకుమార్,శైలజ మాఇన దీవానా హుయే బాదల్, ఎస్ఎస్ఎన్ రాజు , జ్యోతి పాడిన నవ్వింది మల్లెచెందు, హేమంత్‌కుమార్, నిషిత పాడిన తుచే దేఖాతో, కడలి, సాత్విక పాడిన చిలకమ్మా పలికింఇ, అభినయ్,కందర్పరాధ ఆలపించిన చాహున్‌మేయానా వంటి హిందీ తెలుగుచిత్రాల్లోనీ పలు సినీ గీతాలు ఆలపించి శ్రోతలను మెప్పించారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న విజయసాయి రాజ్, కొణతాలరాజు, మస్తాన్‌రెడ్డి, పిల్లివీర్రాజులను అతిధులు ఘనంగా సన్మానించారు. సిహెచ్‌వి. సత్యనారాయణ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది బైపాఅరుణ్‌కుమార్, సినీనటుడు ఆర్.యాద్‌కుమార్,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కళారంగ ప్రతినిధులు చెన్నా తిరుమలరావు, సన్‌మూర్తి, మింది ఇజ్రాయిల్ తదితరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.వి.ఆర్ నాగేశ్వరరావు వ్యాఖ్యానం అందం చేకూర్చింది.

## కుంకుమ పువ్వు కృత్రిమ సాగుకు ప్రోత్సాహం

5వ పేజీ తరువాయి

కుంకుమ పువ్వు సాగుకు అనువైన పరిస్థితుల కల్పిస్తాయి. భూమిలో పీహెచ్ విలువ 6.3 నుంచి 8.3 వరకు ఉండాలి వాతావరణం ఎండాకాలంలో 23 నుంచి 27 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య శీతాకాంల అయితే మైనస్ 15 డిగ్రీల నుంచి మైనస్ 20 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు తగ్గకుండా ఉంటే మంచి నాణ్యమైన కుంకుమ పువ్వుదిగుబడి సాధించవచ్చని మంత్రి తెలిపారు. కృత్రిమ వాతావరణలో నిరూపితమైన టెక్నాలజీని వినియోగించి కుంకుమ పువ్వుతో సహా ఎలాంటి పంటలు సాగు చేయడానికైనా ఉద్యావనవన పంటల సమగ్ర అభివృద్ధి మీషన్ (ఎంఐడీహెచ్) ద్వారా వ్యవసాయ మంత్రిత్వశాఖ మద్దతు ఇస్తుందని మంత్రి తెలిపారు. ఈ విధంగా చేపట్టే కృత్రిమ పంటల సాగుకు అవసరమయ్యే పాలీహౌస్ కృత్రిమ వాతావరణ కల్పన కోసం చేపట్టే నిర్మాణాల ఖర్చులో 50శాతం వ్యవసాయ మంత్రిత్వ శాఖ భరిస్తుందని ఆయన తెలిపారు. పా ంటేషన్ కోసం మౌలిక వసతుల అభివృద్ధిలో భాగమైన ఫాన్, పాడ్ సిస్టమ్, సహజమైన వెంటిలేషన్ కోసం నిర్మించే ట్యూబ్యులర్ స్ట్రక్చర్ వుడెన్ స్ట్రక్చర్, బాంబూ స్ట్రక్చర్ వంటి వాటి నిర్మాణంలో 50 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

### ఆహార భద్రత మిషన్‌లో చిరుధాన్యాలకు ప్రోత్సాహం:

చిరుధాన్యాల ఉత్పత్తిని ప్రొత్సహించే లక్ష్యంగా చేసుకుని వాటిని ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత మిషన్ కింద సబ్-మిషన్ ఏర్పాటు చేసిందని ఆహార ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు గడిచిన అయిదేళ్ళలో దేశంలో 814.17లక్షల మెట్రిక్ టన్నుల చిరుధాన్యాలు ఉత్పత్తి జరిగినట్లు ఆమె తెలిపారు. 2017-18లో 164.17లక్షల మెట్రిక్ టన్నులు, 2018-19 లో 137.17ఎల్ఎంటీ, 2019-20లో 172.6, ఎల్.ఎం.టీ 2020-21లో 180.2 ఎల్ఎంటీ 2021-22లో 159.9 ఎల్ఎంటీ చిరుధ్యాన్యాలు ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ ఆహార ధాన్యాల ఉత్పత్తి అంచనా ప్రకారం 2022-23 లో దేశంలో 159.09 లక్షల మెట్రిక్ టన్నులు చిరుధ్యాన్యాలతో సహా మొత్తం 3235.54లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి జరగనున్నట్లు అంచనా వేశారు. 2022-23లో అంచానా వేసిన మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో చిరుధాన్యాల ఉత్పత్తి కేవలం 4.92శాతం మాత్రమే టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూసన్ సిస్టం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ ప్రధాన మంత్రి పోషణ్‌శక్తి నిర్మాణ్ (మిడ్ డే మీల్) తదితర పథకాల కింద లబ్ధిదరాలకు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 2021-22 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో 6.07లక్ష మెట్రిక్ టన్నులు చిరుధాన్యాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. జాతీయ ఆహార భద్రతా యాక్ట్-2013 ప్రకారం ధాన్యం, గోధుమలు, ముతక ధాన్యం నాణ్యత కల్గిన ఇతర రకాలను కేంద్ర ప్రభుత్వం ఆహారా ధాన్యాలుగా గుర్తిస్తోందని అన్నారు. చిరుధ్యాన్యాలకు పట్టంలో ప్రత్యేక నియమం ఏదీ లేదని మంత్రి తెలిపారు. అయితే ఆహార భద్రత చట్టం కింద లబ్ది పొంతుతున్న వారిలో పోషక విలువలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రపాలిత ప్రాంతాఉ ఆయా ప్రాంతాల్లో స్థానికంగా వినియోగిస్తున్న చిరుధ్యాన్యాలు కోనుగోలు చేయాలని కొరినట్లు తెలిపారు. ఇప్పటికే చిరుధాన్యాలు టార్గెటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగమైనట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రపాలిత ప్రాంతాలు డిసెంట్రలైజ్డ్ ప్రొక్యూర్మెంట్ పద్ధతిలో ముతక ధాన్యం కొనుగోలు నిల్వ, పంపిణీ చేస్తున్నాయని మంత్రి తెలిపారు.

## జీ-20 ప్రతినిధులను ఆకట్టుకునేలా నగర సుందరీకరణ పనులు

5వ పేజీ తరువాయి

24 గంటలు నీటి సరఫరా ఆ ప్రాంత ప్రజలకు నిరాటంకంగా అందించడం జరుగుతుందని నీటి సరఫరాలో ఎక్కడ అంతరాయాలు లేకుండా ఉన్నాయని ఈ పంప్ హౌస్ ఎడిబి నిధులతో ఏర్పాటు చేయడమైనదని డిజిటల్ స్క్రీన్ పై వారికి వివరించే ఏర్పాట్లు చేస్తున్నామని కమీషనర్ మేయర్ కు తెలిపారు. అనంతరం తాటిచెట్లపాలెం, తెలుగుతల్లి ఫై-ఓవర్ వద్ద వినూత్నమైన ఆకృతులతో జి-20సదస్సు ఓ పాల్గొంటున్న విదేశాల పేర్లు ఆయా దేశాల ప్రాముఖ్యతను చూపి చిత్రాలను గోడలపై రంగు రంగులతో వేసిన పెయింటింగ్లను మేయర్ పరిశీలించారు ఆంధ్రా యూనివర్సిటీ వద్ద మోడల్ బస్సు స్టాప్ ను ఉడా స్మార్ట్ సిటీ పార్క్ నందు అతిధులు వీక్షించేందుకు నగరంలో జి-20 సదస్సు జరుగుతున్నందున చిహ్నంగా 20దేశాల జెండాలతో నిర్మిస్తున్న జి-20 పైలాన్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం జోడుగుల్లపాలెం బీచ్ ఏరియా, సీతకొండ, బీచ్ సాగర్ నగర్ రాడిసన్ హోటల్ బీచ్ ప్రదేశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను సుందరీకరణ పనులను ఆమె పరిశీలించి త్వరితగతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు సీతకొండ బీచ్ వ్యూ పాయింట్ ను డాక్టర్ వైఎస్సార్ వ్యూ పాయింట్‌గా నామకరణం చేసేందుకు ప్రతిపాదనలను చేస్తున్నామని మేయర్ తెలిపారు. జగుగబోతున్న జి-20సదస్సు నందు ఎటువంటి లోపాలు లేకుండా సంపూర్ణ సమాచారంతో ఈ విశాఖ నగరం అతిధులను ఆకట్టుకునేలా ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్లును సూక్ష్మంగా పరిశీలించే చర్యలు చేపట్టాలని మేయర్ , కమిషనర్‌కు సూచించారు. అనంతరం ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీస్, మాట్లాడుతూ జి 20 సదస్సు విశాఖ నగరంలో జరగడం మన నగరానికి ఒక తలమానికం అని తద్వారా ఈ విశాఖనగరంలో పూర్తిగా సుందరీకరణ పనులతో తీర్చిదిద్దబడుతుందని నగరంలో గల గోడలు వివిధ ఆకృతులతో రంగు రంగుల చిత్రాలతో అతిధులను ఆకట్టుకునే విధంగా జివిఎంసీ సిద్ధం చేస్తుందన్నారు. అనంతరం ఈ పర్యటనలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖలో ఇప్పుడు జరుగబోతున్న జి-20 సదస్సు మరలా 25 సంవత్సరములు తరువాత విశాఖలో జరుగునుందని కమిషనర్ మేయర్‌కు తెలిపారు. విశాఖ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే ధ్యేయంతో జివిఎంసీ యంత్రాంగం పని చేస్తుందన్నారు. నగర సంస్కృతి సంప్రదాయాల్ని జి 20 వేదికగా దేశ విదేశాలకు వివరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్న జి-20 సదస్సుల నేపథ్యంలో విశాఖ వ్యాప్తంగా సుమారు రూ. 150 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. విశాఖలో వినూత్నంగా సోలార్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేసి విద్యుత్ ను ఆదా చేయడమే కాకుండా కాలుష్యాన్ని నివారిస్తూ ఆర్థిక లాభం జివిఎంసీ పొందుతుందన్నారు. 24 గంటలు ప్రజలకు మంచి నీటి సరఫరాను అందించడం జరుగుతుందన్నారు. వేస్ట్ వాటర్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా వచ్చిన మంచి నీటిని నగరంలో గల పరిశ్రమలకు సరఫరా చేయడం ద్వారా జీవీఎంసీకు ఆదాయం చేకూరుతుందన్నారు. జాతీయ రహదారితో పాటు గ్రీన్ బెల్టు లను విద్యుత్ స్తంబాలు విద్యుదీకరణ పనులు, పిల్లల ఆట పరికరాలు వ్యాయామం పరికరాలు, పార్కింగ్, వ్యాపార సముదాయం బీచ్ వ్యూ పాయింట్లతో నగరంలో జీ 20 పనులలో భాగంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రవికృష్ణరావు, అదనపు కమిషనర్లు డా.వై.శ్రీనివాసరావు, డా.వి సన్యాసిరావు, పర్యవేక్షక ఇంజనీర్లు వేణుగోపాల్,సత్యనారాయణ రాజు, శాంసన్ రాజు, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మల్లయ్య నాయుడు, కనకమహాలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎంఎంఒహెచ్లు డా.ఎన్ కిషోర్, డా.రాజేష్, డిఇఇలు శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సారూ... కలెక్టర్ సార్ ఎక్కడ సారూ...

5వ పేజీ తరువాయి

వెల్లువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా స్థానిక తాహసీల్దార్ సమా ఒకరిద్దురు వెళ్లి లెక్కలు చూసుకుని వచ్చేశారు. సంఘటన జరిగి 48 గంటలవుతున్న కనీసం మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించడానికి కూడా తీరికలేని పరిస్థితులలో వున్నారు. మధ్యాహ్నం వరకూ మృత దేహాలకు పోస్ట్ మార్టెమ్ జరగలేదు. పరిహారం ప్రకటించే వరకు పోస్ట్‌మార్టెమ్ జరగనివ్వమని మరో పక్క బంధువులు ఆందోళనకు దిగారు. అయినా రెవిన్యూ అధికారులు చలించలేదు. సమస్య కూడా ఒక కొలిక్కిరాలేదు, పరిస్కారానికి పూనుకోలేదు అని వాపోతున్నారు. జిల్లాకలెక్టర్ జి-20 సదస్సులో నిమగ్నమై ఉండడమే కారణమని పలువురు మాట్లాడుకుంటున్నారు.

## అభయారణ్యంలో కిండంగి గ్రామం వైపు అధికారులు అడుగులు

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ కిండంగి గ్రామం పంచాయతీ కేంద్రానికి 4కి.మీ దూరంలో అభయారణ్యంలో ఉంది. కనీసం కనుచూపు మేరలో గ్రామం కన్పించదు. 30 సం.క్రితం వలస వచ్చి ఇక్కడ స్థిరపడి జీవస్తున్న 30 గిరిజన కుటుంబాలకు కనీస సౌకర్యాలు లేవు. త్రాగునీరు, రహదారి, విద్యుత్, పౌష్ఠికాహారం ఏవిధమైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈపరిస్థితిపై సర్పంచ్ లోతా రామారావు జిల్లాకలెక్టర్‌కు అర్జీని ఇచ్చారు. ఇప్పుడు ఆగ్రామం వైపు అధికారులు వెళ్ళి వారికి తమ శాఖ సమస్యలను తెలుసుకుంటున్నారు. శుక్రవారం రాజవొమ్మంగి విద్యుత్ శాఖ జెఇ సురేష్‌కుమార్ ఆద్వర్యంలో బృందం వెళ్ళి లోదొడ్డి నుండి కిండంగి వరకూ విద్యుత్ ఏర్పాటుపై పరిశీలన చేసారు. సుమారు 100 విద్యుత్ స్థంబాలుతో విద్యుత్ ఏర్పాటుకు రూ.70 లక్షలు ఖర్చు అయ్యే అవకాశం ఉందని సురేష్‌కుమార్ అన్నారు. ఇప్పటికే 4 కి.మీ. రహదారి రోడ్డును 4మీటర్లు వెడల్పుతో నిర్మించడానికి ఉపాధి హామీ ద్వారా రూ.13 లక్షలు ఖర్చు అవ్వవచ్చునని ఏపిఓ సురేష్‌కుమార్ అన్నారు. మిగతా శాఖల ఆగ్రామానికి వెళ్ళి పరిశీలన చేసి వారి జీవితాల్లో వెలుగులను నింపుతారో చూడాలి మరి. అడవే వారి ఆధారం అక్కడే వారి జీవనంగా సాగిస్తుంటారు. ఈకార్యక్రమంలో జెఇ సురేష్‌కుమార్, లైన్‌మెన్ రాజేశ్వరరావు, అమీనాబాద్ గ్రేడ్.2 లైన్‌మెన్ రాజన్నదొర, చెరుకుంపాలెం గ్రేడ్.2 లైన్‌మెన్ బొమ్మిడి వెంకటరమణ పాల్గొన్నారు.

## మూడు గంటలు పాటు కుండపోతగా వర్షం

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మూడు గంటలు పాటు కుండపోతగా వర్షం కురిసింది. జనాలు బయటకు అడుగు వేస్తే తడిసి ముద్దయ్యే రీతిలో వర్ష ప్రభావం కన్పించింది. రోడ్డుపై వర్షపు నీరు ప్రవహించింది. జెడ్డంగిలో కూడా కొద్దిసేపు వర్షం కురిసింది.

## సింహాద్రి ఎన్టీపిసి కాలుష్యం అక్కడి ప్రజలను రక్షించాలంటూ శాసనసభ దృష్టికి ఎమ్మెల్యే వినతి

పరవాడ, మార్చి 24, ప్రభాతవార్త

సింహాద్రి ఎన్టీపిసి కారణంగా అక్కడ నివశిస్తున్న ప్రజలు కాలుష్యం భారిన పడి తీవ్ర అనారోగ్యం భారిన పడుతున్నారని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు.శుక్రవారం శాసన సభ జిరో అవర్‌లో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తన నియోజకవర్గంలో ఉన్న ఎన్టీపిసి సింహాద్రి కారణంగా తీవ్ర కాలుష్యం వెదజల్లుతోందని దీని కారణంగా అనేక మంది చర్మ వ్యాధులు, కేన్సర్, కిడ్నివ్యాధులుతో పాటు అనేక వింత వ్యాధులకు గురిఅవుతున్నారని అన్నారు. తాను ఇటీవలే స్వయంగా ఎన్టీపిసి పరిశర గ్రామాల్లో పలు శాఖల అధికారులతో సర్వే చేయించగా ప్రజల అరోగ్య సమస్యలపై అనేక విషయాలు బయటపడ్డాయని అన్నారు.ముఖ్యంగా జివియంసి పరిధిలోగల పిట్టవానిపాలెం, దాశరిపేట, మూల స్వయంభూవరం గ్రామాలు ఎన్టీపిసి కారణంగా తీవ్రమైన కాలుష్యంలో చిక్కుకున్నాయని అన్నారు.ప్రజల అరోగ్యంపై ఎన్టీపిసి అధికారుల చర్యలు శూన్యంగా మారిపోయాయని అన్నారు.సింహాద్రి ఎన్టీపిసి కాలుష్యం కారణంగా దెబ్బతిన్న గ్రామాలను అదుకోవాలని ఎన్టీపిసి యాజమాన్యం చర్యలు చేపట్టె విధంగా ప్రభుత్వం అదేశాలు జారీ చేయాలని కోరారు.

## పరవాడలో కాంగ్రెస్ నాయకుల జోడో ప్రచారం

పరవాడ, మార్చి 24, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెవిఎస్ఎ రామయ్యనాయుడు అన్నారు. శుక్రవారం పరవాడలో కాంగ్రెస్ జోడో హాత్‌సే హాత్ కార్యక్రమంను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ప్రజలకు చేస్తున్న నష్టాన్ని కరపత్రాల రూప ంలో ప్రజలకు తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఆర్ నాయుడు, నాయకులు వెన్నకోట రాము, మల్లపురెడ్డి కోటేశ్వరరావు, భానుమూర్తి, శ్రీధర్, అదిబాబు, కావలి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను కడతేర్చిన భర్త

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

మూడు మూళ్ళ బంధం.. ఎడడుగుల సంబంధాన్ని మరిచైనా భర్త కసాయిగా మారి భార్యను కడతేర్చాడు. తాను అక్రమ సంభందం పెట్టుకొన్న ప్రియురాలిని ప్రశ్నించినందుకు తాళి కట్టిన భార్యను నిర్దాక్ష్యంగా ముఖానికి దిండు అదిమి హత్య చేశాడు. ఈ కిరాతకం విశాఖ నగరంలోని పెందుర్తి మండలం, అప్పన్నపాలెంలో శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల సమాచారం మేరకు స్థానిక జేఎన్ఎన్ఆర్ఎం కాలనీలో నివసిస్తున్న కిలాని శ్రీదేవి(23)కి, జీవీఎంసీలో ఔట్ సోర్సింగ్లో చెత్తబండి డ్రైవర్‌గా పని చేస్తున్న శివ(27)తో 2017లో వివాహం జరిగింది. వీరికి పాపా, బాబు ఉన్నారు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా శివ మరో మహిళతో సంబంధం పెట్టుకొన్నాడు. ఆ విషయం తెలిసిన భార్య శ్రీదేవి ఇదేం పనని భర్తను ప్రశ్నిస్తూ వచ్చింది. అలాగే భర్త ప్రియురాలిని కూడా ప్రశ్నించింది. వారి జీవితాల నుండి తొలగిపోవాలంటూ కోరింది. తన ప్రియురాలిని భార్య పదే పదే ప్రశ్నింస్తుండడంతో ఎలాగైనా అడ్డు తొలగించి, లైన్ క్లియర్ చేసుకోవాలని పథకం పన్నాడు. ఈ మేరకు శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో నిద్రిస్తున్న భార్య శ్రీదేవి ముఖంపై దిండు అదిమి ఊపిరాడనీయకుండా హత్య చేశాడు. ఉదయం విగత జీవిగా మంచంపై పది ఉన్న తన కుమార్తెను చూసి అల్లుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలు శ్రీదేవి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పెందుర్తి సిఐ అప్పారావు సంఘటన స్థలానికి చేరుకొని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. భర్త శివ భార్య ముఖంపై దిండుతో అదిమి హత్య చేసినట్టు పోలీసులు విచారణలో నిర్ధారించారు.

## జీ-20 నేపథ్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైయసన్

### -భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈ నెల 28 నుండి 30 వరకు ప్రతిష్టాత్మకంగా జరగనున్న జి-20 అంతర్జాతీయ సదస్సు నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, జి.వి.ఎం.సి కమిషనర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాధంలతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమన్వయం చెంది ఏ.ఎస్.ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైయసన్) నిర్వహించారు. ఈ ఏ.ఎస్.ఎల్ నందు ప్రతిష్టాత్మకముగా జరగనున్న జి-20 అంతర్జాతీయ సదస్సు వేదికను, సదస్సుకు విచ్చేయు విధేశీ ప్రతినిధులు బస చేయు ప్రముఖ హెూటళ్ళను, వారు సందర్శించబోవు ప్రాంతాలను సందర్శించారు. అలాగే జీ-20 ప్రతినిధులు విహరించబోవు కాపులుప్పాడ వద్ద ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవలోని ఫ్లోటింగ్ సోలార్ పవర్‌ప్లాంట్, మాదవధారలోని వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టులను ముందుగా ప్రత్యక్షముగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి భద్రతను పూర్తి అంచనా వేశారు. ఈ ఏ.ఎస్.ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైయసన్) నందు నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటూ రెవెన్యూ, జి.వీ.ఎం.సి, నేవీ, మెరైన్ పోలీస్, కోస్ట్ గార్డు, ఐ.బి, ఇంటలిజెన్స్, టూరిజం, హెల్త్ డిపార్ట్మెంట్, ఎయిర్పోర్ట్ ఆథారిటీ, సి.ఐ.ఎస్.ఎఫ్, ఎస్.ఐ.బి, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఎయిర్ పోర్టు ఇమ్మిగ్రేషన్, ప్రముఖ హెూటళ్ల భద్రతా అధికారులు, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 24,25 తేదీల్లో సెలబ్రిటీల క్రికెట్ మ్యాచ్

### సెమీ-ఫైనల్ 1 మార్చి 24, శుక్రవారం మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 6:30 వరకు ముంబై హీరోస్ వర్సెస్ భోజ్పురి దబ్బంగ్స్ -సెమీ-ఫైనల్ 2 మార్చి 24 శుక్రవారం రాత్రి 7 నుంచి 11 వరకు తెలుగు వారియర్స్ వర్సెస్ కర్ణాటక బుల్డోజర్స్ -ఫైనల్ మార్చి 25 శనివారం సాయంత్రం 7 నుంచి 11 గంటల వరకు

విశాఖపట్నం, మార్చి 24 ప్రభాతవార్త

రీలోడెడ్ ఉత్తేజకరమైన సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) 2023 లీగ్ సెమీఫైనల్స్ అండ్ ఫైనల్స్‌కు చేరుకుంది. లీగ్ స్టేజ్లలో నాలుగు టాప్ జట్లు కర్ణాటక బుల్డోజర్స్, వాసవి తెలుగు వారియర్స్, భోజ్పురి దబాంగ్స్లో ముంబయితో తలపడడంతో ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. వైజాగ్లోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ స్టేడియంలో ప్రతిష్టాత్మకమైన సిసిఎల్-2023 ట్రోఫీ ఫైనల్స్ మార్చి 24,25 తేదీల్లో జరగనున్నాయి. సిసిఎల్-2023 అనేది మెస్మరైజింగ్, ఎంటర్‌టైనింగ్ సీజన్ సరదాగా అత్యంతగా ఆకట్టుకునేలా అభిమానులను అలరిస్తున్నారు. ఆటగాళ్లు గ్రౌండ్‌లో ఎనిమిది చలనచిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖ సినీ ప్రముఖుల మధ్య అద్భుతమైన టాలెంట్‌ను ప్రదర్శించారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ ఇందూరి, సమక్షంలో తెలుగు వారియర్స్ టీమ్తో సెమీఫైనల్స్ పోస్టర్ను ఆవిష్కరించారు. తెలుగు వారియర్స్ జట్టుకు వాసవీ గ్రూప్ ప్రైమరీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఈసారి సిసిఎల్-2023 ఒక సరికొత్త ఫార్మాట్లో ఆడింది. క్రికెట్ చరిత్రలో మొదటిసారిగా టి20 మ్యాచ్ 10 ఓవర్ల 2 ఇన్నింగ్స్‌లో ఆడారు. కొత్త ఫార్మాట్లో సంబంధిత చలనచిత్ర పరిశ్రమలకు (వాసవి తెలుగు వారియర్స్, కర్నాటక బుల్డోజర్స్, చెన్నై రైనోస్, కేరళ స్ట్రైకర్స్, బెంగాల్ టైగర్స్, భోజ్పురి దబాంగ్స్, ముంబై హీరోస్, పంజాబ్ దేషేర్) ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది టీమ్లు సినీ తారలు మరింత వినోదాన్ని అందించారు. లీగ్ సీసీఎల్ 2023, ఎ23కి టైటిల్ స్పాన్సర్‌గా పార్లేగా ఉంది - ఇది నైపుణ్యం-ఆధారిత గేమింగ్ ప్లాట్ఫారమ్- ఈ సీజన్ ప్రెజెంటింగ్ స్పాన్సర్గా ఉందని తెలిపారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ స్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ ఇందూరి మాట్లాడుతూ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ -2023కి వచ్చిన ప్రతిస్పందన పట్ల మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సీజన్లో ప్రతి జట్టుకు 10 ఓవర్ల చొప్పున 2 ఇన్నింగ్స్‌తో కూడిన టి20 కొత్త ఫార్మాట్‌తో వీక్షకులకు మరింత వినోదాన్ని అందించారు. 10 ఓవర్ల ఇన్నింగ్స్లో జట్లు 150కి పైగా పరుగులు చేయడం, సినీ స్టార్లు సెంచరీ చేయడం, 10 ఓవర్ల ఇన్నింగ్స్లో అనేక హాఫ్ సెంచరీలు చేయడంతో సినీ తారల అద్భుతమైన క్రికెట్ నైపుణ్యాలను ప్రదర్శించడం, వినోదభరితమైన వినోదం చూశామని ఆయన అన్నారు. లీగ్లో కొన్ని అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనలు కూడా ఉన్నాయని సిసిఎల్ 2023 ట్రోఫీ కోసం సినీ తారలు పోటీ పడడంతో సెలబ్రిటీలు, వీక్షకులు చాలా ఆనందించారని, టీవీ, డిజిటల్ మీడియా, ఓటిటి వంటి ప్లాట్ఫామ్లలో సిసిఎల్2023 అత్యుత్తమ వీక్షకుల సంఖ్య, ఎంతోబాగా పెరిగింది. దీనికి మాకు సంతోషంగా ఉందని చెప్పారు. సెమీ-ఫైనల్స్ అండ్ ఫైనల్స్‌లో మరింత వినోదభరితంగా ఉంటుందని ఆయన తెలిపారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మ్యాచ్లను ప్రత్యేకంగా ఆరు వేర్వేరు ఛానెల్లలో జీ టివి నెట్‌వర్క్‌లో ప్రసారం చేయనున్నారు. సిసిఎల్ మొత్తం 19 గేమ్లు జీ అన్మోల్ సినిమా, హెూమ్ టీమ్ 4 లీగ్ మ్యాచ్లు, 2 సెమీస్ ప్లస్ 1 ఫైనల్లో వాటి సంబంధిత ప్రాంతీయ భాషా వ్యాఖ్యానంలో ప్రసారం చేస్తున్నారు. రీఇమాజిన్డ్, రిఫ్రెషింగ్ అండ్ రీలోడెడ్ ఫార్మాట్‌తో సిసిఎల్ 2023 క్రికెట్ చలనచిత్ర అభిమానులను థ్రిల్ చేసింది. అలాగే వైజాగ్‌లో మార్చి 24,25 తేదీల్లో జరిగే సెమీ-ఫైనల్స్ అండ్ ఫైనల్లో వినోదాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

యలమంచిలి, మార్చి 24 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో సిహెచ్‌సి నుండి వైఎస్సార్ విగ్రహం వరకు విద్యార్థులు ఆశా వర్కర్లు హాస్పిటల్ సిబ్బందిచే అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించారు. టీబీ వ్యాధిని అంతమందించడం అనే నినాదంతో టీవీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపి సూపర్‌వైజర్ పి సత్యనారాయణ ఆస్పటల్ సిబ్బంది ఆశా వర్కర్లు ఏఎన్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ సువార్త

నర్సీపట్నం, మార్చి 24ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే ఆరోగ్యమని, కావున పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ సువార్త కోరారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 2వ వార్డు బిసి కాలనీ ఎంపిపి స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు సరైన ఆహారం తీసుకొని సమయానికి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం

రంపచోడవరం, మార్చి 24 ప్రభాతవార్త

రంపచోడవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ రంపచోడవరం పంచాయితీ పరిధిలో 196 డ్వాక్రా గ్రూపులో ఉన్నాయని అందులో మొత్తం 1750 మంది మహిళలకు 1.27.84.434 (కోటి 27 లక్షల 84 వేల 434 రూపాయిలు) వైఎస్సార్ ఆసరా వచ్చిందని అన్నారు. వైస్సార్ ఆసరా ప్రతి మహిళ అభివృద్ధికి తోడ్పడుతుందని అలాగే మహిళలు కోసం అనేక పథకాలు వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఉప సర్పంచ్ మెరుగు కన్నబాబు, ఎంపీడీవో, వెలుగు సీసీలు, పంచాయితీ సెక్రెటరీ, వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకుల వితరణ

### చింతపల్లికి చెందిన రెహమాన్

చింతపల్లి,మార్చి 24 ప్రభాతవార్త

రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు జమాతే ఇస్లామీ హింద్ పంపిణీ చేశారు. జమాతే ఇస్లామి హింద్ కాకినాడ వారి సౌజన్యంతో జమాతే ఇస్లామీ హింద్ చింతపల్లి కి చెందిన షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో 25 నిరుపేద ముస్లిం కుటుంబాలకు 15 రకాల సామాన్లు కలిగిన రంజాన్ బియ్యం కిట్లు అందించారు. రెహమాన్ మాట్లాడుతూ పేద ధనిక బేధం లేకుండా సర్వసమానత్వమే జమాతే ఇస్లామి హింద్ ముఖ్య ఉద్దేశంగా ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ మాసాన్ని సంతోషకరంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, షేక్ దర్గా, షేక్ అన్వర్, షేక్ సత్తార్, షేక్ రెహమాన్, షేక్ మున్నీర్, షేక్ నజీర్, వల్లి పాల్గొన్నారు.

## అరకు ఎంపీ గొట్టెటి మాధవి నిధులతో చింతపల్లిలో సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు

చింతపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలో సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి ప్రత్యేక నిధులు 1లక్ష70 వేల నిధులతో మండలంలోని వివిధ ప్రాంతాలలో సోలార్ విద్యుత్ దీపాలు సమకూర్చారు. ఈ సోలార్ దీపాలను చింతపల్లి గ్రామ దేవత, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో సామాజిక ఆరోగ్య కేంద్రం సమీప ప్రధాన రహదారి, ఏటిడబ్ల్యూఓ కార్యాలయం, సంతబయలు వద్ద, లోతుగడ్డ జంక్షన్ కూడలి, భీమసింగి గ్రామంలో ఒక్కొక్కటి చొప్పున, అదే క్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం.. ప్రధాన కూడలిలో అవగాహన ర్యాలీ



ఎటపాక, మార్చి 24 (ప్రభాతవార్త)

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినం సందర్భంగా నెల్లిపాక ప్రాథమిక వైద్యాధికారి డా.ప్రత్యూష్, డా.విష్ణుప్రియ అధ్వర్యంలో టీ.బి నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం నుండి ప్రధాన కూడలి వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చింతూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ పుల్లయ్య ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ టిబి అంటువ్యాధి అని, రెండు వారాలకు మించి దగ్గుతో అవస్థపడుతున్నవారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా తెమడ పరీక్ష చేయించుకుని పూర్తి వైద్యం పొందవచ్చని అన్నారు. టిబి వ్యాధిగ్రస్తులు దగ్గుతో బాధపడుతున్నవారు కూడా దగ్గేటప్పుడు తప్పక రుమాలు అడ్డుగా పెట్టుకోవడంవల్ల టిబి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. టిబి వ్యాధి సోకినవారు డి.ఓ.టి మందులు పూర్తి కాలం క్రమం తప్పక వాడడం పూర్తిగా వ్యాధిని జయించవచ్చని స్పష్టం చేశారు. అలానే ఇంట్లో ఇతరులకు సోకకుండా కొంత ఏకాంతాన్ని పాటించాలని, చిన్నపిల్లలకు దూరంగా ఉండాలని, దగ్గేటప్పుడు రుమాలు అడ్డుపెట్టుకోవడం, జనావాసాలకి దూరంగా ఉమ్మివేయడం వంటి జాగ్రత్తలతో, సరైన అవగాహనతో, చిన్నపిల్లలకు బి.సి.జి టీకా వేయించడం ద్వారా టిబి వ్యాధిని నివారించవచ్చని, టిబి వ్యాధి నివారణ మన బాధ్యత అని తెలిపారు. పి.హెచ్.ఎన్.అరుంధతి, హెచ్.వి.సీతమ్మ, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఉడుపు రాట

### -మార్చి 30న శ్రీ విజయదుర్గా దేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కళ్యాణం -ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి

పీఎం పాలెం, మార్చి 24 (ప్రభాతవార్త)



మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి యున్న శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి ఆలయ ఆవరణలో ఈ నెల మార్చి 30న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం అత్యంత ఘనంగా ఉడుపు రాట మహోత్సవం చేశారు. ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ పర్యవేక్షణలో మంగళ వాయిద్యాల మధ్య నాగేశ్వరావు, పార్వతి నూకరాజు, ఉమా దంపతులచే ఉడుపు రాట పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ మాట్లాడుతూ ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా లోక కళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం చేస్తున్నట్టు తెలిపారు. ఈ మహోత్సవంలో స్థానిక 14 గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తమండలి సభ్యులు బంగారు ప్రకాష్, తెంటు అజయ్ కుమార్, తెంటు మాధవి, 7వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, వైఎస్సీ సీనియర్ నాయకులు పసుపులేటి గోపి, గుడివాడ లక్ష్మణ్ రావు, తమ్మినేని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి

### ప్లాస్టిక్ కవర్లను వాడరాదు : చైర్‌పర్సన్ రమాకుమారి



యలమంచిలి, మార్చి 24 (ప్రభాతవార్త)

పర్యావరణ పరిరక్షణ పాటించి ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక తులసినగర్‌లో తనసొంత వార్డు నెం.5 లో ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు గుడ్డ సంచులను అందజేశారు. తన వార్డులో ఉన్న 620 ఇళ్లకు సొంత నిధులతో అందజేయడం జరుగుతుందన్నారు. ఎవరు ప్లాస్టిక్ కవర్ వాడకుండా గుడ్డ సంచులే వాడాలని కోరారు. ఇళ్లల్లో హెూం కంపోస్ట్ తయారు చేస్తూన్నావారికి కంపోస్టు తయారీకి అవసరమైన టబ్బులను ఉచి తంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు మల్ల కొండబాబు, ఆదారి పూరి జగన్నాథం, సచివాలయం సెక్రటరీలు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## టీటీడీ నిధులతో రామాలయం నిర్మాణానికి భూమి పూజ

యలమంచిలి, మార్చి 24 (ప్రభాతవార్త)



సమరసతసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (శ్రీవాణి ట్రస్టు ద్వారా 10 లక్షల నిధులతో యలమంచిలి పట్నంలో అయోధ్యపురి కాలనీలో నిర్మాణం అవుతున్న శ్రీ సీతారామల వారి ఆలయానికి శుక్రవారం భూమిపూజ వేద పండితులచే శాస్త్రోక్తంగా పూజలు జరిపి శంకు ముహూర్తం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్ మాట్లాడుతూ సమరసత సేవ ఫౌండేషన్ ద్వారా టీటీడీ ఆర్థిక సహాయంతో గతంలో 502 దేవాలయాలు నిర్మాణం జరిగాయని, రెండో విడత 320 దేవాలయాలు ఇవ్వగా జిల్లాకి మొదటి విడతగా 5 రెండు విడతగా 10 మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ మత్స్యకార గ్రామాల్లో నిర్మాణం చేసిన దేవాలయాలకు అదే కులస్తులకు అర్చక శిక్షణ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం కమిటీ పందూరి శ్రీను, అర్చకులు కనకరాజు, సంతోష్, నాని, శ్రావణ్, లక్ష్మీ కమిటీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెదేపా బైకుల విజయోత్సవ ర్యాలీ



భీమునిపట్నం, మార్చి 24, (ప్రభాతవార్త)

ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఆడపడుచు విజయవాడ మాజీ మేయర్ అతి చిన్న వయసులోనే పెద్ద బాధ్యతను స్వీకరించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పనిచేసిన పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో గెలిచి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకుల్లోనూ కార్యకర్తలోనూ ఉత్సాహాన్ని నింపారు. ఈ ఉత్సాహాన్ని ఫస్ట్ జీవీఎంసీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, యువత అధ్యక్షులు గాడే సదానంద ఆధ్వర్యంలో ఒకటో జీవీఎంసీ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, బాణాసంచ కాల్చి బైకులపై విజయోత్సవ ర్యాలీని ఉత్సాహంతో ఆనందంతో జరపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పెట్ల సురేష్ ఫస్ట్ జీవీఎంసి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దొంతల పైడ్రాజు మూడవ వార్డు కార్పొరేటర్ గంట నూకరాజు విశాఖ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్ ఫస్ట్ జీవీఎంసీ యూత్ సెక్రెటరీ దండి వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు, ఎస్సీ సెల్ సెక్రెటరీ తాటిపూడి అప్పలరాజు భీమిలి నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సరవ రామారావు, విశాఖ పార్లమెంటరీ నాయకులు చిలక నర్సింగ రావు, మద్దుల గురుమూర్తి (దేవుళ్ళు) బీసీ సెల్ అధ్యక్షులు సూర్య బీసీ సెల్ సెక్రెటరీ బంక ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్ల కనకరాజు పిల్ల సాయి పందిరి నాని బాబు రెండవ వార్డ్ నాయకులు చోడిపల్లి సాయి, ఊళ్ళ దుర్గారావు, రామారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనంత పద్మనాభ స్వామి కోనేరు చుట్టూ

## కొబ్బరి మొక్కలు నాటిన పద్మనాభం ఎంపీపీ



పద్మనాభం, మార్చి 24,(ప్రభాతవార్త)

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం ఎంపీపీ కే. రాంబాబు ఆధ్వర్యంలో అనంత పద్మనాభ స్వామి కోనేరు చుట్టు 150 కొబ్బరి మొక్కలను నాటారు. 60 సంవత్సరముల తర్వాత ఎంపీపీ కృషితో 2023 సంవత్సరము మార్చిలో జరిగిన స్వామి వారి కళ్యాణోత్సవములో భాగంగా తెప్పోత్సవ కార్యక్రమం స్వామివారి కోనేరులో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మనాభం గ్రామ సర్పంచ్ టీ.పద్దు తదితరులు పాల్గొన్నారు.

## బోయి, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానం వెనక్కి తీసుకోవాలి

### జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి వంపూరి గంగులయ్య



పాడేరు, మార్చి24, (ప్రభాతవార్త)

బోయి వాల్మీకి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని జనసెన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య డిమాండ్ చేశారు. బిసి-ఎ జాబితాలో వున్న బోయి, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయడం దారుణమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన గిరిజనేత రులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడంతో నిజమైన ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ చర్యలు వలన నిజమైన గిరిజనుల భూములు అన్యాక్రాంతమవుతాయని విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో అన్యాయం జరుతుందన్నారు. రాజకీయ పదవులు కోల్పోతారని రాజకీయ, అధికార పెత్తనం పెరిగి గిరిజనులు తమ ప్రాంతాల్లో నిరాశ్రయులుగా మారుతారన్నారు. గిరిజనుల పట్ల జగన్ అన్యాయం చేస్తున్నారన్నారు. 7గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానాలను గిరిజనులు గెలిపించి వైసిపి బ్రహ్మారథం పట్టినా గిరిజనుల పట్ల కనీసం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞత చూపకుండా అన్యాయం చేస్తున్నారని గంగులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని గిరిజనేతరులను ఎస్టీ జాబితాలో చేర్పించి ఏజెన్సీ ప్రాంతాన్ని నాశనం చేయడానికి సీఎం పూనుకున్నారని ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో అసెంబ్లీ నియోజక వర్గంలో వచ్చే ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందాలనే దురాశతో గిరిజనేత రులను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నారన్నారు. అసెంబ్లీ తీర్మానం తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఆదివాసీలతో పెద్దఎత్తున జనసేన పార్టీ ఆందోళన చేపడతామని గంగులయ్య హెచ్చరించారు.

## సీతం కళాశాలలో ఆంగ్లభాషా నైపుణ్యాలపై కార్యశాల




మాధవధార,మార్చి 23 (ప్రభాతవార్త)

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆంగ్లభాషా నైపుణ్యాలపై రెండు రోజుల కార్యాశాల ప్రారంభమైనది. ఈ కార్యశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.చంద్రశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదాల భాషాజ్ఞానం, ఆంగ్ల వ్యాకరణం, వాక్య నిర్మాణం సరిగా ఉండాలని, వినడం, మాట్లాడటం, చదవడం, వ్రాయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, భాషా పరిపూర్ణత, ఖచ్చితత్వం ఉండాలని, వ్యాకరణ దోషాలు లేకుండా సరిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈయన గత 20సం.గా విద్య స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్ అనే సంస్థను విశాఖపట్నంలో స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యంలో తర్ఫీదును ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ స్కిల్స్ ట్రైనర్ జెట్లి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలని, ఎవరైనా ఏదైనా విషయాన్ని చెప్పినప్పుడు దానినుంచి మంచిని గ్రహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి రామ్మూర్తి, ఇంగ్లీష్ ఉపాధ్యాయలు, ఇతర ఉపాధ్యాయలు, మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఏడి బ్రిడ్జి కింద ఆటోలు నిలుపరాదు

మాధవధార, మార్చి 23 (ప్రభాతవార్త)

ఎన్ఏడి బ్రిడ్జి క్రింద రోటరీలో తరచుగా ఆటోలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నారని అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలిపారు. ఎన్ఏడి బ్రిడ్జి కింద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ఎటువంటి ఆటోలను నిలపడం కానీ, ప్రయాణికులను ఎక్కించుట గాని, దించుట గాని చేయరాదని అట్లు చేసినచో వారిపై కేసులు నమోదు చేసి జరినామా విధించబడుతుందని తెలిపారు. కంచరపాలెం బ్రిడ్జి కిందన ఆటోలను నిలిపి ఇతర వాహనాల ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని, ఆటో నడిపేవారు ఎన్ఏడి బ్రిడ్జి కింద వాహనాలు నిలపకుండా ఉంచాలని ప్రయాణీకులను ఎక్కించుట కానీ దించుట గాని చేయరాదని హెచ్చరిస్తూ దానికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేసి డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి నెలలో ఎన్ఏడి కింద రోటరీలో రాంగ్ పార్కింగ్ చేసిన 992 ఆటోలపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

## గుండెపోటుతో వైసిపి నేత, పుర ప్రముఖులు మామిడి వెంకటరమణ మృతి



వి.ఆర్.పురం, మార్చి 24, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ మాజీ సీనియర్ నాయకులు, వైసిపి నేత, పుర ప్రముఖులు మామిడి వెంకటరమణ(69) శుక్రవారం హైద్రాబాద్ నగరంలోని యశోద కార్పోరేట్ ఆసుపత్రిలో గుండెకు శాస్త్ర చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. వి.ఆర్.పురం మండలంలో సీనియర్ నాయకుల్లో ఒకరైన మామిడి వెంకటరమణ హఠాన్మరణం పార్టీలకు అతీతంగా మండల ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుడు వెంకటరమణకు అనుసూర్య, ఊర్మిళాదేవి ఇద్దరు భార్యలు కాగా, ఊర్మిళాదేవి గత కొన్నెళ్ళ క్రితం మరణించారు. పిల్లలు పుణ్యేశ్వరావు, పుణ్యావతి, బాలాజి, గంగాధర్, లావణ్య అనే ఇద్దరు ఆడపిల్లలు, ముగ్గురు మొగ పిల్లలున్నారు.

### ఎంపిపి, జెడ్‌పిటిసి, నేతల సంతాపం

వైసిపి నాయకులు మామిడి వెంకటరమణ అకాల మరణం పట్ల ఎంపిపి కారం లక్ష్మి, జెడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్‌రావు, టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ సంతాపం వ్యక్తంచేసి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## స్వయంభు హుండీ ఆదాయం 1.69వేలు

మాడుగుల మార్చి 24 (ప్రభాతవార్త)



స్వయంభూ శ్రీ విగ్నేశ్వర స్వామి సన్నిధిలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మంగిపుడి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్య నిర్వహణాధికారి ఎస్‌వివి సత్యనారాయణ మూర్తి సమక్షంలో శుక్రవారం సాయంత్రం హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ద్వారా వచ్చిన ఆదాయం 1,69,351 రూపాయలు వచ్చినట్టుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరి సేవకులు హుండీ ఆదాయాన్ని లెక్కించగా ఆలయ చైర్మన్ నున్న నాగేశ్వరరావు ధర్మకర్తలు సువ్వాడ విజయలక్ష్మి కొణతాల జయలక్ష్మి పూసర్ల సుబ్బలక్ష్మి, జ్యోతుల శ్రీను, మూర్తి, కొండల గణపతి, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి రావు, వెంకట్రావు, సిబ్బంది శంకర్ భక్తులు పాల్గొన్నారు.

## కేజే పురంలో క్షయ నివారణ దినోత్సవ ర్యాలీ



మాడుగుల, మార్చి 24 (ప్రభాతవార్త)

ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కే.జే పురం గ్రామంలో చేయ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి రహిత సమాజం ఏర్పడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామనివైద్యాధికారులు చెప్పారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని, రోజు రోజుకి వ్యాధి తగు ముఖం పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తేజపురం వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్ పాత్రుడు, డాక్టర్ లీల ప్రసాదు, హెచ్‌ఎస్ రవికుమార్, ఆరోగ్య సిబ్బంది శ్రావణి, పుష్పకాంతం, ఈశ్వరరావు వెంకట్రావు, సాయి పాఠశాల విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్


### 100 కేజీలు గంజాయి స్వాధీనం -కారు, రాయల్ ఇన్‌ఫీల్డ్ వాహనాలు సీజ్

పాడేరు, మార్చి 24, (ప్రభాతవార్త)

గురువారం సాయంత్రం సుమారు 5.30 నిమిషాల సమయం నందు వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద అనుమానాస్పదంగా వస్తున్న కారుని తనిఖీ చేశామని పాడేరు ఎస్ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అక్రమంగా రవాణా చేస్తున్న 100 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే కారుకు వెనుక భాగంలో వస్తున్న ఒక రాయల్ ఇన్‌ఫీల్డ్ వాహనాన్ని, గంజాయిని కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణాను పాల్పడిన హుకుంపేట మండలం గూడ గ్రామానికి చెందిన కొమ్మ సతీష్ కుమార్, పాడేరు మండలానికి చెందిన ఎంపీ జుల్ఫికర్ సత్యమూర్తి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సంతోష్ తెలిపారు.

## నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

నర్సీపట్నం మార్చి 24 (ప్రభాతవార్త)



కళాశాల అభివృద్ధి, అధ్యాపకుల విద్యాబోధన, అన్ని డిపార్ట్‌మెంట్లలోని పనితీరు, విద్యార్థుల విద్య పరిణామాలపై కళాశాలకు అందుతున్న నిధులు, అధ్యయనం చేయడానికి నాక్ బృందం (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) సభ్యులు శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజుతో కలిసి వారు కళాశాలలోని అధ్యాపకుల పనితీరు, బోధన పరికరాలపై, పరిశుభ్రత, పచ్చదనం, క్రీడలు, ఎన్‌సిసి కాండేట్ల క్రమశిక్షణను అధ్యయనం చేస్తూ ప్రభుత్వం నుండి అందిన నిధులు వినియోగం తదితర అంశాల పట్ల కులంకుశలంగా కళాశాల మొత్తం తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తమ బృందం అధ్యయనం అనంతరం ఇక్కడి స్థితిగతులను నాక్ బృందం అధ్యయనము చేసి కళాశాలకు ఏ గ్రేడ్ ఇవ్వాలనో కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ బృందం ద్వారా ఉమ్మడి జిల్లాలోని ఎంపిక చేయబడిన డిగ్రీ కళాశాలలో భాగంగా నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో అధ్యయనానికి వచ్చినట్లు వారు తెలిపారు. పరిశీలనలో ల్యాబ్స్, లైబ్రరీ, టాయిలెట్స్, కళాశాల పరిసరాలు, వాల్ పెయింట్స్, గ్రీనరీ, పచ్చదనం, చెట్ల పెంపకంపై ప్రత్యేకంగా పరిశీలించినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, వాటిపై అధ్యయనం చేయనున్నట్లు వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధనతోపాటు అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడానికి కళాశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర నాక్ బృందానికి పూర్తిగా సహకరించినట్లు ఆయన తెలిపారు.




శుక్రవారం ఉదయం 51వ వార్డుఓని సీతన్న గార్డెన్స్‌లో టీడీపీ కార్యాలయం ప్రారంభమైంది. సీనియర్ నాయకులు జాన్, సనపల పాల్గొన్నారు. కీర్తి, మూలా అప్పారావు, పి.మధు, మాధవ్, దావల కుమారి, బి.లలిత తదితరులు ఉన్నారు. (మాధవధార, ప్రభాతవార్త)

## మహిళలూ ... ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వద్దు : ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ

పాడేరు, మార్చి 24,(ప్రభాతవార్త)



ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన వ్యవస్థ స్వయం సహాయక సంఘాలని, అటువంటి పతిష్టమైన సంఘాలలో ఉన్న మహిళలు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వద్దని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం ప్రపంచ చిరుధాన్యాల మహోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక కాఫీహౌస్‌లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పంటల ప్రదర్శనను జేసి, సబ్ కలెక్టర్లతో తిలకించిన ప్రాజెక్ట్ అధికారి చిరు ధాన్యాలతో చేసిన వంటకాలు రుచి చూశారు. ఆరోగ్యం పట్ల స్త్రీ తీసుకున్నంత శ్రద్ధ ఎవరూ తీసుకోరని, ఒక స్త్రీ శ్రద్ధ వహిస్తే కుటుంబం అంతటికీ ఆరోగ్యం లభిస్తుందని, తద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని వివరించారు. జిల్లాలో రక్త హీనత, సికిలిసెల్ అనీమియా, తలసేమియా లాంటి వ్యాధులు ఉన్నందున మరింత జాగ్రత్త అవసరమన్నారు. ఇటీవల 56 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తే సుమారు ఐదు వేలు పాజిటివ్‌గా ప్రాథమికంగా నిర్ధారించటం జరిగిందని, ఇటువంటి వాటికి గిరిజనులలో అవగాహనా లోపమే కారణమని పిఒ తెలిపారు. అందుకు మేనరిక వివాహాలు, మద్యపానం, అడ్డ పొగ, నిల్వ మాంసం, తదితర కారణాలున్నాయని, మహిళలు అవగాహనతో ముందుకు వెళ్తే వారి ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విశ్లేషించారు. సంయుక్త కలక్టర్ జే. శివ శ్రీనివాసు మాట్లాడుతూ, రానున్న కాలంలో చిరుధాన్యాలకే అధిక ప్రాధాన్యమున్నందున, గిరిజనులు చిరు ధాన్యాల సాగును విస్తరించాలని సూచించారు. ప్రభుత్వం కూడా ఇటీవల చిరుధాన్యమైన రాగి జావను పాఠశాల విద్యార్థులకు అందిస్తోందని, అదేవిధంగా రేషన్ షాపులలో కూడా బియ్యంకు బదులు చిరు ధాన్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ చిరుధాన్యాల వినియోగం మహిళల ద్వారా ముందుకు తీసుకు వెళ్లాలని, తద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. సబ్ కలెక్టర్ వి.అభిషేక్, జిల్లా వ్యవసాయాధికారి బిఎస్ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి మురళి తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రవితేజ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్.దేవి, 22 మండలాల సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలి ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ ప్రభంజనం



### చింతపల్లి మాజీ మార్కెట్ కమీట్ చైర్‌పర్సన్ హలియారాణి

చింతపల్లి,మార్చి 24 (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించినదని చింతపల్లి ఏఎంసి మాజీ చైర్ పర్సన్ హెూలియారాణి అన్నారు. ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ 21 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 17 స్థానాలు కైవసం చేసుకోవడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. వైఎస్సార్ పార్టీకి ప్రజలతో పాటు నాయకులు కూడా ఎంతో ఆదరిం చారని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిస్తామన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆ పథకాలన్నీ కొనసాగిం చడానికి ప్రజలు సహకరించాలన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్ప కుండా మరోసారి అధికారం లోకి వస్తుంది అని ఈసందర్భంగా ఆమె తెలిపారు.

## క్షయ నిర్మూలనకు కలిసికట్టుగా పనిచేయాలి

రంపచోడవరం, మార్చి 24 (ప్రభాతవార్త)



మానవ సమాజానికి పెను ప్రమాదంగా మారిన క్షయవ్యాధిని తరిమి కొట్టేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పిటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్యలు అన్నారు. రంప చోడవరం పీఎంఆర్‌సీలో శుక్రవారం ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ టీబీ డేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడిన వారు పౌష్టికాహారం తీసుకుని, క్రమం తప్పకుండా మందులు వాడితే దాని బారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. క్షయ వ్యాధి పట్ల అందరిలో చైతన్యం తీసుకురావాలని అందుకు గ్రామస్థాయిలో అవగాహన అవసరమన్నారు. ప్రభుత్వం క్షయ నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. మురుసుమిల్లి, వేములకొండ, పాముగండి సర్పంచ్‌లు కోసు రమేష్‌బాబుదొర, కొమరం పండుదొర, కోసు బుచ్చన్నదొరలు మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడిన భయపడాల్సిన అవసరం లేదని, మందుల కంటే మనోధైర్యం ముఖ్యమన్నారు. సీడీపీవో సంధ్యారాణి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ముఖ్యమన్నారు. ప్రకృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జి.సుబ్బారాజు మాట్లాడుతూ స్టాప్ టీబీ పార్టనర్ సహకారంతో ఏజెన్సీలో క్షయ నిర్మూనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరల్డ్ టీబీ డే సందర్భంగా గ్రామాలను క్షయరహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎంపీటీసీ ఎస్‌కె కాజావలీ, ఏరియా ఆసుపత్రి కౌన్సిలర్ వాసు, డా.రమేష్‌బాబు, సామాజికి శాస్త్రవేత్త ఎం.సత్యనారాయణ, డైట్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎవరూ వలస వెళ్లొద్దు...

### అందరికీ ఉపాధిని కల్పిస్తాం -జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

### -మాకవరం పంచాయితీ సేబుగుడా గ్రామంలో ఉపాధి పనులు పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు,మార్చి 24 (ప్రభాతవార్త)

పనులు లేవన్న ఉద్యేశ్యంతో ఎవరూ ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లొద్దని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అందరికీ పనులు కల్పిస్తామని ఉమ్మడి విశాఖ పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయితీ పరిధిలో సేబుగూడలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను, అందాల్సిన పేమెంట్‌ల గురించి ఆమె ఆరా తీశారు. ఈ విషయంలో అక్కడ వారి నుంచి సంతృప్తికర సమాధానం లభించింది. తమకందరికీ సరైన సమయంలో పేమెంట్లు అందుతున్నాయని వాళ్ళు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో సుభద్ర మాట్లాడుతూ ఉపాధి లేక గిరిజన ప్రాంతవాసులు ఇతర ప్రాంతాలకు వలస పోవడం చూస్తే బాధేస్తుందని భవిష్యత్తులో మరెవరూ వారి సొంత గ్రామాల నుంచి వలస వెళ్లే పరిస్థితులు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఇటీవల పెదబయలు మండలంలో కొన్ని కుటుంబాలు ఉపాధి కోసం వెళ్లి తమ ప్రాణాలు కోల్పోవడం చూసి చాలా బాధేసిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని విధాలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సారాలమ్మ తల్లి జాతర మహోత్సవం

దేవీపట్నం, మార్చి 24 (ప్రభాతవార్త)



దేవీపట్నం మండలం డిఎన్ పాలెం గ్రామ గిరిజన ఇలవేల్పు శ్రీ సారాలమ్మ తల్లి జాతర మహోత్సవముకు దేవీపట్నం ఎంపీపీ కుంజం మురళి డిఎం పాలెం సర్పంచ్ మిర్తివాడ పోసి రత్నారెడ్డి డిఎన్ పాలెం ఎంపీటీసీ కోసు బాపనమ్మ, రంపచోడవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కందుల బాబ్జి, సచివాలయ కన్వీనర్లు మిర్తివాడ కృష్ణారెడ్డి, దేవర కన్నయ్య, రాయుడు, పాము గంటి సర్పంచ్ కోసు బుచన్న దొర డిన్ పాలెం వైఎస్ఆర్ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ చేయూత



అరకులోయ, మార్చి 24, (ప్రభాతవార్త)

అరకులోయ మండలంలోని మారుమూల లోతేరు పంచాయితీ కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్ష సంసిద్ధత అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షను రాసి విజయం సాధించాలని, ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతమైన మనసు కలిగి పరీక్షలు రాసి విజయం సాధించాలని పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి జగన్నాథరావు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షకు అవ సరమైన పెన్నులు, పరీక్ష అట్టలు, పెన్సిల్, ఎరేజర్ పరీక్షా సామాగ్రిని ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పిపి నారాయణ, లోతేరు గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి నారాయణరావు, గన్నెల ప్రధానోపాధ్యా యురాలు జానకమ్మ, అరకు వ్యాలీ సిపిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్బీ దయానిధి, బల్లుగూడ ప్రధానోపాధ్యాయులు పద్మావతిల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని అంతమొందిద్దాం

అరకులోయ, మార్చి 24 (ప్రభాతవార్త)



అరకులోయ నియోజకవర్గం పరిధిలోని అరకులోయ, అనంతగిరిలో శుక్రవారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ కరుణ కుమారి, డాక్టర్ జ్ఞానేశ్వరిలు మాట్లాడుతూ జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అరకులోయ, అనంతగిరిలో కార్యక్ర మాలు చేపట్టి క్షయ నిర్మూలనాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. క్షయవాదిని అందరూ కలిసి అంతమొందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐఎస్ జి.రాంప్రసాద్, సింహాద్రి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
శనివారం, 25 మార్చి 2023

## ఆరెంజ్ రీరిలీజ్‌ను విజయవంతం చేయండి

### – జనసేన నాయకులు గురాన అయ్యలు



**విజయనగరంటౌన్, మార్చి24 (ప్రభాత వార్త) :** తెలుగువారి ఖ్యాతి ప్రపంచ నలుదిశలా చాటి చెప్పి, ఆస్కార్ అవార్డు సొంతం చేసుకున్న 'ఆర్ఆర్ఆర్' చిత్ర కథానాయకుడు, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 25, 26 తేదీల్లో క్లాసిక్ ప్రేమ కథా చిత్రం ఆరెంజ్‌ని రీరిలీజ్ చేస్తున్నారని జనసేన నాయకులు గురాన అయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరెంజ్ రీరిలీజ్‌ను ఉమ్మడి విజయనగరం జిల్లాలోని పలు థియేటర్లలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఆరెంజ్ రీరిలీజ్‌ను జనసేన పార్టీ శ్రేణులు, మెగా అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆరెంజ్ రీరిలీజ్ ద్వారా వచ్చే ప్రతీ రూపాయిని జనసేన పార్టీకి విరాళంగా ఇస్తామని చిత్ర నిర్మాత నాగబాబు ప్రకటించారన్నారు. ఈ ప్రకటనతో జనసేన పార్టీ శ్రేణులు, మెగా అభిమానులు ఖుషీ అవుతున్నారన్నారు. అలాగే ఈనెల 27వ తేదీన రామ్‌చరణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు, మెగా అభిమానులకు పిలుపునిచ్చారు.

## ఆటపాటలతో తాటిగూడ విద్యార్థులకు ఘన వీడ్కోలు



**గరివిడి, మార్చి 24 ప్రభాతవార్త :** తాటిగూడ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులకు ఆ పాఠశాల తొమ్మిదోతరగతి విద్యార్థులు ఘన వీడ్కోలు పలికారు. ఆటపాటలతో తమ సీనియర్స్‌కి వీడ్కోలు పలికిన విద్యార్థులు టెన్త్‌లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలని శుభాకాంక్షలు తెలిపారు. తాటిగూడ ఉన్నత పాఠశాల ఖ్యాతిని నిలబెట్టి, ఉపాధ్యాయుల కీర్తిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేయాలని జూనియర్ విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీడ్కోలు వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు తమ హావ భావాలతో ప్రదర్శించిన నృత్యాలు సభికుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. తెలుగుదనం ఉట్టిపడే వస్త్రాలతో ఆధునాతన సినీగీతాలు, అపూర్వ దేశభక్తి గీతాలాపనలతో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉర్రూతలూగించాయి. ఈ వీడ్కోలు సభలో మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, తాటిగూడ సర్పంచ్ యడ్ల లక్ష్మీరమణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రామారావు, ఆంగ్లోపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, ఉపాధ్యాయులు ధనుంజయరావు, ఎస్.వి. జగన్నాథరావు, గోపీనాథ్, శ్రీలత, జ్యోతిశ్రీ శ్రీకాంత్‌లు పాల్గొని టెన్త్ విద్యార్థులకు శుభాకాంక్షలతో పాటు పరీక్షల్లో ఉత్తీర్ణతకు అవసరమైన సూచనలు చేశారు. భయంతో కాకుండా ఇష్టపూర్వకంగా పరీక్షలు రాయాలన్నారు. తాటిగూడ ఉన్నత పాఠశాల టెన్త్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఆదిశగా విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని వక్తలు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## వైసీపీకు దెబ్బమీద దెబ్బ తగులుతుంది

### లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి




**శృంగవరపుకోట, మార్చి 24 ప్రభాతవార్త :** వరుసగా ఎమ్మెల్సీల ఓటములతో వైసీపీ ప్రభుత్వానికి దెబ్బమీద దెబ్బ తగులుతుందని ఇప్పటికైనా సీఎం జగన్‌కు కనువిప్పు కలగాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీశెట్టి బాబ్జి మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో వైనాట్ 175 అని చెప్పి బీరాలు పలికిన సిఎం జగన్ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ముమ్ముందు వైసీపీ ప్రభుత్వం ఏ స్థాయికి దిగజారుతుందో ఆలోచించుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో వైసీపీ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు దోచుకుందని ఆయన ఆరోపించారు. అసలు పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారా లేదా డ్యాంగా మారుస్తున్నారోనని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరంపై చేస్తున్న ప్రకటనలు వలన ప్రజల్లో గందరగోళం నెలకొందని అందువల్ల వాస్తవాలు తెలియాలంటే వెంటనే అఖిలపక్షంను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని సిఎం జగన్ గొప్పలు చెప్పకుంటున్నారని అసలు అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలన్నారు. రాష్ట్రంలో చక్కెర పరిశ్రమలు, జూట్ మిల్లులు మూతపడ్డాయని అవి ఇప్పటికీ ప్రారంభించకపోవడంతో పని చేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని తెలిపారు. అలాగే ఉద్యోగవకాశాలు, ఉపాధి లేక నిరుద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని గతిలేని పరిస్థితిల్లో ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వలసలు పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం జగన్ అవినీతి, అక్రమ పరిపాలన సాగిస్తున్నారని జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సొంత ఎమ్మెల్యేలే సీఎంజగన్‌కు వెన్నుపోటు పొడిచారని ముమ్ముందు వైసీపీ పార్టీలో సొత ఎమ్మెల్యే నుంచే వ్యతిరేకత ఎదరవుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తాపార్టీ జిల్లా అధ్యక్షులు రామలక్ష్మి, జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్, ఎల్.కోట మండల లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి ఫ్రెండ్స్ సర్కిల్ యూత్‌తో సోలార్ వెలుగులు



**బొబ్బిలి, మార్చి 24 ప్రభాతవార్త :** బొబ్బిలి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గిరిజన గ్రామానికి సోలార్ వెలుగునిచ్చాయి. శుక్రవారం మండలంలో చిన్న గిరిజన గ్రామమైన అక్కేన వలస గ్రామంకు చెందిన 11 కుటుంబాలు నాలుగు వీధి దీపాలు సోలార్ విద్యుత్ కనెక్షన్ అందజేసారు. దీంతో అక్కడ గిరిజన కుటుంబాలకు 30వేలరూపాయులు ఖర్చుచేసి సోలార్ విద్యుత్ కల్పించిన బొబ్బిలి ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ సేవలపై అక్కడ ఉన్న గిరిజన కుటుంబాలు ఆనందం అవధులు లేకుండా పోయింది. గతంలో ఇక్కడ అనేక ఇక్కట్లు పడిన గ్రామస్తులు బొబ్బిలి యూత్‌కు ఎంతో రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పితాని శ్రీనివాసు, ప్రశాంత్ కుమార్, నాయుడు మురళీ, రమేష్ తదితర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి పట్ల జాగ్రత్త వహించాలి : జేసీ



**పార్వతీపురం, మార్చి 24 ప్రభాతవార్త :** క్షయ (టిబి) మహమ్మారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం మీదుగా స్థానిక ఎన్ జి ఓ హోమ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీఓ హోమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాధం మాట్లాడుతూ క్షయ అనేది గాలి ద్వారా వ్యాపించే ఒక అంటువ్యాదని, కోవిడ్‌తో పాటు క్షయరోగం కూడా ఇబ్బంది కలిగించే సమస్యన్నారు. ప్రస్తుతం దేశంలో కోవిడ్ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. వాటితో పాటు క్షయ కేసులు ఇంకా ఉన్నాయని పేర్కొన్నారు. 2025 నాటికి టీబీని పూర్తిగా అంతం చేయాలని ఆరోగ్యశాఖ లక్ష్యంగా పెట్టుకుందని, క్షయ అనేది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేసే ఒక వ్యాధని, కోవిడ్19 తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి సంక్రమించే అంటువ్యాదని వివరించారు. వ్యాధి సోకిన వ్యక్తి నుండి గాలిలో విడుదలయ్యే తుంపర్ల ద్వారా ఇది ఎక్కువగా సంక్రమిస్తుందన్నారు. రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు లేదా కేవలం మాట్లాడినప్పుడు కూడా వారికి సమీపంలో ఉండే వేరే వ్యక్తికి సోకే ప్రమాదముందని అన్నారు . ఇది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల సంభవిస్తుందని, ఈ బ్యాక్టీరియా సాధారణంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుందన్నారు. చికిత్స సమయంలో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని, ఇంటి వద్దే ఉండి మందులు వాడుతూ, వ్యాధిని నయం చేసుకోవచ్చని సూచించారు. రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారం తీసుకోవడం వలన మరింత వేగంగా ఈ వ్యాధి నుంచి కోలుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ ఏ. శ్యామ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. వివేక్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ శేషగిరిరావు, ఛాతీ వైద్యులు డాక్టర్ దుర్గా ప్రసాద్, ధవళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే కఠిన చర్యలు

### – నగర పంచాయతీ కమీషనర్ బాలాజీ ప్రసాద్



**నెల్లిమర్ల, మార్చి 24 (ప్రభాతవార్త) :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ హెచ్చరించారు. ఆయన తన సిబ్బందితో కలిసి శుక్రవారం పలు దుకాణాలను పరిశీలించారు. వ్యాపారులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు వారికి వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, స్పూన్‌లు, పోలిథీన్ బ్యాగ్‌లు అమ్మకం నిలిపివేయాలని అన్నారు. కేవలం గుడ్డ సంచులనే అమ్మకం చేయాలని ఆదేశించారు. పలు దుకాణాల్లో లభించిన ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకుని జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ బి.శ్రీనివాసరావుతో పాటు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు

**వేలం పాట 28కి వాయిదా :**

నగరపంచాయితీ పరిధిలోని రోడ్‌మార్జిన్ ఆశీలు వేలం పాటను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కమీషనర్ బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం నిర్వహించిన వేలం పాటకు కేవలం ఒకే ఒక వ్యక్తి హాజరు కావడంతో వాయిదా వేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి దారులు 28న ఉదయం 11 గంటలకు తమ కార్యాలయం వద్దకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ వేలం పాటలో కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ కోరాడ త్రినాదరావు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు





**మక్కువ, మార్చి 24 ప్రభాతవార్త :** శుక్రవారం వెలువడిన ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో ములక్కాయ వలస ఆదర్శ పాఠశాలకు చెందిన జె జ్యోతి స్వరూప్, జిల్లా 4వ రాంక్ సాధించిన ప్రశాంత్ కుమార్ ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందిచారు.

## ఆర్థికసాయానికి ఎస్సీ లబ్దిదారులు దరఖాస్తులకు ఆహ్వానం

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సుధారాణి విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 24 ప్రభాతవార్త :** అమృత్‌జలధార పథకం (ఎజెఎస్) కింద నీటివసతు ల్లేని షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతుల భూములకు నీటివసతులు కల్పించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుం దని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సుధా రాణి తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని పొందే లబ్దిదారులు దరఖాస్తులను సమర్పించుకోవాలని ఆమె కోరారు. ఈ పథకానికి సంబంధించి ప్రాజెక్టు పరిధిలో యాభైశాతం సబ్సిడీతో గాని, యాభై వేల రూపాయలు మించకుండా (ఏది తక్కువైతే అది) అదనంగా సబ్సిడీ మంజూరు చేస్తామన్నారు. ఈ పథకానికి సంబంధించి రెండున్నర ఎకరాల భూమి ఒకరికి గాని, అంతేకంటే ఎక్కువ మందికి పక్కపక్కనే ఉన్న రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందడానికి అర్హులని ఆమె తెలిపారు. వార్షికాదాయం మూడు లక్షలకు మించి ఉండరాదని చెప్పారు. 2022-23 కార్యాచరణ ప్రణాళికలో బోర్‌వెల్స్, సర్ఫేస్ ఇరిగేషన్, డ్రిల్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ కింద రుణాలు పొందిన లబ్దిదారులు మాత్రమే దీనికి అర్హులని చెప్పారు. సంబంధిత ధృవపత్రాలను దరఖాస్తుతో సమర్పించు కోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో పథకమైన యంగ్‌ఎంటర్ ప్రెన్యూల్ పథకం (వైఇఎస్) కింద షెడ్యూల్డ్ కులాలవారికి స్వయం ఉపాధి ద్వారా ట్రాక్టర్, ట్రాలీ, కమర్షియల్ వాహనాలు, వేర్‌హౌస్ గొడౌన్ల నిర్మాణానికి కూడా ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు. దీనికి ప్రాజెక్టు ఖర్చులు యాభై శాతం సబ్సిడీ గాని, 60 వేల రూపాయలు మించకుండా (ఏది తక్కువైతే అది) అదనంగా సబ్సిడీ మంజూరు చేస్తామన్నారు. వార్షికాదాయం మూడు లక్షల రూపాయలు మించి ఉండకూదన్నారు. 2022-23 వార్షిక ప్రణాళికలు రుణాలు పొందిన లబ్దిదారులు మాత్రమే దీనికి అర్హులని అన్నారు. ఈ నెల 27వ తేదీలోగా తమ కార్యాలయానికి దరఖాస్తులను పంపుకోవాలని సుధారాణి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీల గెలుపు మార్పునకు పిలుపు

### – మాజీ కేంద్ర మంత్రి కిశోర్‌దేవ్




**కురుపాం, మార్చి 24 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే ఓటు వేసే ఎన్నుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపు మార్పునకు పిలుపు అని మాజీ కేంద్ర మంత్రి సీనియర్ నాయకులు వైరిచర్ల కిశోర్‌చంద్ర సూర్యనారాయణదేవ్ అన్నారు. శుక్రవారం కురుపాం కోటలో ఎమ్మెల్సీగా పంచిమర్తి అనురాధ గెలుపుపై కురుపాం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కిశోర్‌చంద్రదేవ్ కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు విజ్ఞతతో ఓటు వేసి మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించారన్నారు. అలాగే ఎమ్మెల్యేలు ఎన్నుకున్న ఎమ్మెల్సీ స్థానాన్ని తెలుగుదేశంపార్టీ గెలుచుకోవడం హర్షించదగ్గ విషయమని తన హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు మార్పునకు పిలుపు అని, రాబోవు కాలంలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుకు ముందుస్తు సంకేతమన్నారు. కార్యకర్తలు ఐకమత్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ మండల కన్వీనర్లు కలిసేటట్టు కొండయ్య కొమరాడ మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు, జియ్యమ్మవలస కన్వీనర్ పళ్ల రాంబాబు, గరుగుబిల్లి పార్టీ మండల మధుసూదన్, అలాగే అరుకు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త డొంకాడ రామకృష్ణ, సీనియర్ నాయకులు కార్యకర్తలు వెంకట్‌నాయుడు, పురుషోత్తమ నాయుడు, అంబటి రాంబాబు, కృష్ణబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మొక్కజొన్నలో యాజమాన్యం పద్ధతి పాటిస్తే

## అధిక దిగుబడులు పొందవచ్చు

### – సహాయ వ్యవసాయ సంచాలకులు మధు సూదన రావు



**పాచిపెంట, మార్చి 24 ప్రభాతవార్త :** రైతులు మొక్కజొన్న పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంభించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకోవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు మధు సూదన రావు రైతులకు సూచించారు. మాతుమూరు గ్రామంలో శుక్రవారం ఆత్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దిగుబడులు పెరగాలంటే ప్రధానంగా భూమి సారవంతంగా ఉండాలని రైతులు ఏక పంట విధానాన్ని కాకుండా పంట మార్పిడి అవలంబించాలని రైతులకు కోరారు. పురుగులు తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆకర్షక పంటలుగా నేల చిక్కుడు వేసుకుని రసం పీల్చు పురుగులను గుర్తించవచ్చని పంట చుట్టూ బంతి మొక్కలు నాటడం ద్వారా మిత్ర పురుగులను ఆకర్షించవచ్చని అలాగే కంచె పంటలుగా ఆముదం అంతర పంటలగా చిరుధాన్యాల సాగు చేపట్టాలని సూచించారు. దిగుబడి పెరగాలంటే ముందుగా నవధాన్య పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేసుకోవాలని రైతులు,,కత్తెర పురుగు నివారణకు బెంజియిట్ అనే ఒకే మందును రైతులు పదే పదే పిచికారి చేస్తున్నారని దీనివలన పురుగుకు తట్టుకునే శక్తి పెరిగిపోతుందని పురుగులు నివారించడా నికీ వేప నూనె వేప కషాయాలతో ముందుగా నివారణ చర్యలు చేపట్టాలని ,తయోడికార్బ్ అనే మందుతో ఎర తయారుచేసి చిన్న గోళీలుగా చేసి పొలం చుట్టూ పంట మొవ్వులో మరియు అక్కడక్కడ చల్లుకోవడం ద్వారా అలాగే దీపపు ఎరలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా కత్తెర పురుగును నియంత్రించుకోవచ్చని తెలిపారు. జీవ సంబంధిత రసాయనాలు కూడా కత్తెర పురుగు నివారణకు ఎంతో ఉపయోగపడతాయని కాబట్టి రైతులు తప్పనిసరిగా సమగ్ర యాజమాన్యాన్ని పాటించాలని సూచించారు .సర్పంచ్ ప్రతినిధి బోను ధనుంజయరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం చిరుధాన్యాల సాగు చేయడానికి విత్తనాలు ఏప్రిల్ నెలలో సరఫరా చేయాలని సజ్జలు కొర్రలు పంటలు పండించి బావి తరాల కోసం తప్పనిసరిగా నేల తల్లిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్, రైతులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నియంత్రణలో ప్రజా భాగస్వామ్యం అవసరం

### – టీబీ డే సందర్భంగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ సూర్యకుమారి



**విజయనగరం, మార్చి24 (ప్రభాత వార్త) :** క్షయ వ్యాధి నియంత్రణలో ప్రజా భాగస్వామ్యం అవసరమని, అవగాహన ఏర్పరచుకోవటం ద్వారా సంపూర్ణంగా నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు వస్త తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి చేపట్టిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యాధి లక్షణాలపై అవగాహన పెంచుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా టీబీ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ సర్వజన ఆసుపత్రి మీదుగా డీహెం అండ్ హెచ్‌వో కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఎస్.వి.రమణ కుమారి, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం అధికారి డా.రామేశ్వరి ప్రభు, జిల్లా సమన్వయ అధికారి(టీబీ కంట్రోల్) కుమార్, ఇతర వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, వివిధ కళాశాలల నిర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ఇ-వాహనాలదే : సెంచూరియన్ వీసీ



**నెల్లిమర్ల, మార్చి 24 (ప్రభాతవార్త) :** రాబోయే తరం అంతా ఇ-వాహనాలపైనే ఆధారపడాల్సి వస్తుందని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్స్ డిజైన్ అండ్ అసెంబ్లీ అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల వర్క్ షాపునకు ఆయన చీఫ్ పాట్రన్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయం ఎలక్ట్రిక్ వాహనాలేనని అన్నారు. ముఖ్యఅతిధిగా హాజరైన శ్రావణ్ షిప్పింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.సాంబశివరావు మాట్లాడుతూ సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలని అన్నారు. రోజుకు 16 గంటలు పనిచేసే తత్వం అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ శిలాజ ఇంధనాల వినియోగించే వాహనాలకు చరమాంకదశ వచ్చిందని 2030 నాటికి 30 శాతం విద్యుత్ వాహనాలు వినియోగంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆదితమ్ మెమోరియల్ ఉపకార వేతనాన్ని కె.లావణ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్‌రాజా, రిజిస్ట్రార్ పివిఎస్ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్.ఎస్.వర్మ, డాక్టర్ కెవిజి కృష్ణమూర్తి, అసోసియేట్ డీన్ డాక్టర్ సన్నీడియోల్, మెకానికల్ విభాగం అదిపతి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలి



### – టీడీపీ నేత గొంప కృష్ణ

**శృంగవరపుకోట, మార్చి 24 ప్రభాతవార్త :** విద్యార్థులందరూ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువతనేత గొంపకృష్ణ తెలిపారు. వచ్చే నెలలో జరుగనున్న పదోతరగతి పరీక్షలు సందర్భంగా శుక్రవారం మండలంలోని కొట్టాం, దర్మవరం జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్‌లు, పెన్‌లు, ఇతర స్టేషనరీని గొంపకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలలో ప్రతీఒక్కరూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని మంచి ర్యాంకులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని హైస్కూల్ విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి స్టేషనరీని గొంపకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు టీడీపీ పార్టీ కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, టీడీపీ నాయకులు మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు వేలం



**రామభద్రపురం, మార్చి 24 ప్రభాతవార్త :** ఈ నెల 29వ తేదీన స్థానిక రామభద్ర పురం పోలీస్‌స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలకు వేలం వేస్తున్నట్లు ఎస్ఐ సురేంద్ర నాయడు అన్నారు. గతంలో సారా, బ్రాందీ, అక్రమంగా తరలించిన 3 ద్విచక్ర వాహనాలు, ఒక బొలెరో ఎస్పీ ఆదేశాలు మేరకు ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటలకి రామభద్రపురం పోలీస్ స్టేషన్లో వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఈ వేలంలో పాల్గొవచ్చున్నారు.

## కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### – బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని



**విజయనగరం, మార్చి 24 ప్రభాతవార్త :** కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని అన్నారు. శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోర్టు నిర్ణయం దేశంలోని చట్టం, దేశ రాజ్యాంగం అత్యున్నతమని, దాని దృష్టిలో దేశంలోని పౌరులందరూ సమానమని చూపిస్తుందన్నారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా నేరం చేస్తే ఖచ్చితంగా శిక్ష పడుతుందని కోర్టు నిర్ణయం రుజువు చేసిందన్నారు. మన సమాజంపై రాహుల్ గాంధీ చేసిన అనియంత్రిత, అభ్యంతరకరమైన పదజాలాన్ని మేము అప్పుడు కూడా ఖండించాం, ఈ రోజు కూడా ఖండిస్తున్నామన్నారు. కానీ, కోర్టు శిక్ష విధించినప్పటికీ, రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కించపరిచే విషయాలను సమర్థిస్తున్న తీరు, తెలీ, గాండ్ల, తెలుకుల సమాజంతో సహా మొత్తం ఒబిసి వర్గాల పై కాంగ్రెస్ ఉద్దేశ్యం ఏమిటో చెప్పడానికి సరిపోతుందన్నారు. రాహుల్ గాంధీ ఇంకా రాచరికం నుండి బయటకు రాలేదా? అనిపిస్తుందన్నారు. మన సమాజానికి వ్యతిరేకంగా దేశంలోని ఒక పెద్ద నాయకుడు చేసిన ఇలాంటి ఖండించదగిన ప్రసంగం అతనికి సరిపోతుందా?.. ఇది దేశ రాజ్యాంగాన్ని అవమానించడం కాదా?.. ఇది ఆత్మగౌరవంతో బతికే మనందరికీ అవమానం కాదా?.. రాహుల్ గాంధీ దేశంతో, దేశ రాజ్యాంగంతో మనల్ని దుర్భాషలాడేంత పెద్దవాడయ్యాడా?.. క్షమాపణలు చెప్పకుండా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సహా కాంగ్రెస్ నాయకులు సమర్థించుకునే ప్రయత్నం చేయడం, మమ్మల్ని అవమానించడాన్ని వారు తమ నైతిక మతంగా భావిస్తున్నారని రుజువు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల హరినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు దంతినాడ అప్పలాచారి, పతివాడ రాజేష్, జిల్లా కార్యదర్శిలు తాడి నానాజీ, బగ్గం వినీత, ఇమంది సుదీర్, మోహనా చారి, కుసుమంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ శ్రీరాముడును స్మరించుకోవాలి

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, మార్చి 24 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ నిత్యం శ్రీరాముడును స్మరించుకోవాలని భక్తి మార్గాలలో నడుచుకోవాలని ఎస్.కోట టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. శుక్రవారం మండలంలోని గవరపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామాలయంలో శ్రీశ్రీశ్రీ కోదండరాముడు విగ్రహప్రతీష్ట,శిఖరప్రతీష్టా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. గతరెండు రోజులుగా ఆలయం వద్ద విగ్రహప్రతీష్టకు సంబంధించి పలుపూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన విగ్రహప్రతీష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ ప్రతిష్టా కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమాలన్నీ పురోహితులు దొంతుకుర్తి సాయికుమార్ శర్మ(తాటిపూడి) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ఎంపీపీ సుధారాజు, గ్రామ సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెద్దలు ఇందుకూరి రామరాజు(బుల్లి బాబు),ఇందుకూరి శ్రీనువాసురాజు,జీఎస్.నాయుడు, సూరప్పారావు, మల్లాగణేష్,టి.సాంభరాజు,విశాఖడైరీ డైరెక్టర్, భక్తులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా ఒంటిపూట బడులు నిర్వహించండి



గరివిడి, మార్చి 24 ప్రభాతవార్త : వేసవి తీవ్రత దృష్ట్యా చిన్నారి విద్యార్థుల అలసట నేపథ్యంలో పాఠశాలలకు ఒంటిపూట బడులు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గొర్లె పద్మావతి కోరారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతీయేటా వేసవి తీవ్రత వల్ల మార్చి 15 నుంచే ఒంటిపూటబడులు నిర్వహించే ఆనవాయితీ ఉందని ఆమె గుర్తు చేశారు. ప్రధానంగా 1,2 తరగతుల విద్యార్థులు గ్రీష్మతాపానికి తట్టుకోలేక అలసటతో అవస్థలు అనుభవిస్తూ విద్యార్జన చేసే పరిస్థితి నెలకొందని ఆమె పేర్కొన్నారు. మండే ఎండలతో మధ్యాహ్న సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా తక్షణమే విద్యాశాశాఖాధికారులు, విద్యామంత్రి ఒంటిపూటబడుల నిర్వహణకు ఆదేశాలు జారీ చేయాలని పద్మావతి విన్నవించారు. ఒంటిపూట అయితే ఎండ సమయంలో ఇంట్లో సేదతీరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సిలబస్ కూడా పూర్తయిన నేపథ్యంలో సింగిల్ సెక్షన్‌బడుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని విన్నవించారు.

## జీవనోపాధి కల్పనకు గిరిరాజా కోళ్ల పంపిణీ



బొబ్బిలి, మార్చి 24 ప్రభాతవార్త : మహిళా సాధికారిత సాధించాలంటే మహళలు స్వయం ఉపాధిపై కష్టపడి పని చేయాలని ఎంపిపి శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోపాల నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ 30 యూనిట్లు ఒక్కోక్క యూనిట్‌కు 3770 రూపాయులు చెల్లించారని వాటికి 8 ఆడవి మూడు మగ గిరిరాజా జాతి కోళ్ల వి ల్ల లు అందజేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మహిళా ఆర్ధికంగా అభివృద్ధిని చెందేందుకు ఇవి దోహద పడతాయనిఅన్నారు. ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జెడ్పిటీసీ సంకిలి శాంత కుమారి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఏంఇఒ వై.దుర్గారావు



వంగర, మార్చి 24 ప్రభాతవార్త : మండలంలో నీలాయివలస ఎంపిపిఎస్ పాఠశాలను వంగర ఎంఇఒ వై.దుర్గారావు శుక్రవారం పాఠశాలను సందర్శించారు. ముందుగా స్కూల్ రికార్డులను పరిశీలించారు. హాజరు పట్టికను పరిశీలించి పిల్లలు చదువులపై అన్ని తరగతుల పిల్లలకు కొన్ని ప్రశ్నలు వేసే జవాబులు రాబట్టుకున్నారు. పిల్లలు చదువులో చురుకుదనం ఉండటంతో సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద పంటలను పరిశీలించారు. పంటలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం హెచ్ఎం జయరాజు ఉపాధ్యాయులు ఉన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఓ



సంతకవిటి, మార్చి 24 ప్రభాతవార్త : మండలంలో కొండగూడెంలో శుక్రవారం ఎంపీడీఓ రఘునాథ సచివాలయాన్ని సందర్శించడం జరిగింది. ప్రతీ ఒక్కరికీ ఈసీఎం కార్డులు అలాగే పిఎం జెజెబి పాలసీలు ఉండాలని చెప్పారు. అలాగే హౌసింగ్‌డే కార్యక్ర మాన్ని నిర్వమించారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు బిఉల్ల అయ్యేటట్టు చూడాలని చెప్పారు. ఎవరైనా సకాలంలో ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని, వర్షం పడటం వల్ల సీజనల్ వ్యాధులు జ్వరం, జలుబు, దగ్గ వస్తుంటాయి. తగు జాగ్రత్తలు తీసుకోమని చెప్పారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్సీ గెలుపు అనూహ్యామైన విజయం



సాలూరు, మార్చి 24 ప్రభాతవార్త : మొన్న గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీలు ముగ్గురు గెలిస్తే, నేడు శాసనసభ్యులతో ఎన్నుకోబడిన ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీకి అనూహ్యమైన విజయమని, పోలిట్ బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ఆమె నివాసం వద్ద టీడీపీ శ్రేణులతో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతు టిడిపి అధినేత నారా చంద్రబాబు ప్రణాళిక బద్దంగా దిశ ఉద్దేశం చేస్తూ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు ఎమ్మెల్సీలు గెలవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీగా గెలవడం మళ్లీ శుభపరిణామమని, చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నెలకొల్పడం జరుగుతుందని జోష్యం చెప్పారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, గుళ్లా వేణు,సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు : ఎంపీపీ



లక్కవరపుకోట, మార్చి 24 ప్రభాతవార్త : మండల కేంద్రం ఎంపీడీ కార్యాలయం వద్ద శుక్రవారం మండల ప్రజా పరిషత్, గ్రామీణ నీటి సరఫరా విభాగం సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంకి చెందిన వాహనాన్ని ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవి సమీపించిన తరుణంలో గ్రామాలలో మంచి నీటి ఎద్దడి రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటుందని అందులో భాగమే ఈ క్రాస్ ప్రోగ్రాం అన్నారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చొరవతో ఇంటింటి కొళాయిలు నియోజకవర్గం మొత్తం వేస్తున్నారని దీనికోసం 200 కోట్లు సీఎం జగన్ ఎమ్మెల్యే అభ్యర్ధన మేరకు కేటాయించారని రానున్న రోజుల్లో ప్రతి ఇంటికి కొళాయి పనులు పూర్తి అవుతాయన్నారు. అంత వరకు ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ద్వారా గ్రామంలో ఉన్న బోర్‌లను బాగు చేసి వినియోగంలోకి తీసుకు వస్తారని ఒక్కోరోజు ఒక్కో గ్రామానికి వెళ్లి చేస్తారని మొత్తంగా ప్రతి గ్రామం లోను తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చూడడటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ నెల 24 నుంచి మే నెల 9 వరకు జరిగే ఈ క్రాస్ ప్రోగ్రాం ని అయా గ్రామ సర్పంచ్ లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె రూపేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈఈజె ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### దళిత క్రైస్తువులకు ఎస్సీ హోదా కల్పించాలని

## అసెంబ్లీలో తీర్మానం పట్ల సీఎం కృతజ్ఞతలు



విజయనగరం కార్పొరేషన్, మార్చి 24 ప్రభాతవార్త : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పంపడం పట్ల దళిత బహుజన శ్రామిక యూనియన్ (డిబిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. గత 26 సంవత్సరాలుగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్దతిలో కాథలిక్, ప్రొటెస్టెంట్ క్రైస్తవ, అభ్యుదయ ప్రజాసంఘాలు పోరాటాలు చేశాయని ఆయన గుర్తు చేశారు. వీరిపోరాటాలను అలకించిన ముఖ్యమంత్రి శాసనసభలో తీర్మానం చేస్తూ కేంద్రానికి పంపడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకుని, దళిత క్రైస్తువులకు ఎస్సీ హోదా కల్పించేందుకు పార్లమెంటులో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కె.వరలక్ష్మి, వరప్రసాద్, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ విజయంతో టీడీపీ విజయోత్సవ ర్యాలీ



రాజాం, మార్చి 24, ప్రభాతవార్త : టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విజయం సాధించిన నేపద్యంలో రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు శుక్రవారం పెద్ద ఎత్తున 'విజయోత్సవ ర్యాలీ' నిర్వహించారు. ఈ ర్యాలీకి నియోజక వర్గంలోని వివిధ మండలాల నుంచి టీడీపీ కార్యకర్తలు హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద కొండ్రు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పట్టుభద్రుల ఎన్నికల్లో మూడు ప్రాంతాల విద్యావంతులు ఇచ్చిన తీర్పు వైకాపా నేతల గుండెల్లో గుబులు పుట్టించగా, తాజాగా ఎమ్మెల్యే కోటా నుంచి ఎమ్మెల్సీ నిర్వహించిన అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థి అనురాధను గెలిపించారు అంటే ఇక వైసిపి ప్రభుత్వం ఇంటిదారి పట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. టీడీపీ నేతలు గట్టిగా గొంతు లేపితే వాళ్లపైన దౌర్జన్యాలు, దాడులు చేసిన సైకో ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కచ్చితంగా అధికారాన్ని కైవసం చేసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శాసపు. రమేష్ కుమార్, టంకాల కన్నం నాయుడు, గురవాన. నారాయణరావు, ఆటో కోటి, జగన్మోహన్రావు పాల్గొన్నారు. రాజాం

## పోలీస్ స్టేషన్‌కు చేరిన పదవ తరగతి ప్రశ్నాపత్రాలు



రేగిడి, మార్చి 24 ప్రభాతవార్త : రేగిడి, లక్ష్మీపురం, అంబాడ, వెంకటాపురం, సంకిలి హైస్కూల్‌లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ప్రశ్నాపత్రాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. స్థానిక మండల విద్యా శాఖాధికారి ఎం.వరప్రసాదరావు ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్‌లకు పదవ తరగతి పరీక్ష ప్రశ్నాపత్రాలను అందజేశారు. ఈ పరీక్షా పత్రాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భద్రపరిచారు. పోలీస్‌స్టేషన్‌లో భద్రపర్చిన ప్రశ్నపత్రాలను ఆయా పరీక్షల సమయాల్లో ఆయా సెట్లు స్టేషన్ నుంచి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు.

## మందిరవలస గ్రామ శివాలయ గుడి శంకుస్థాపన



గరివిడి, మార్చి 24 ప్రభాతవార్త : గరివిడి మండలం మందిరవలస గ్రామంలో శివాలయ గుడి నిర్మాణం కోసం ఆ గ్రామంలో పెద్దలు ప్రజలు నిర్ణహించారు. కాబట్టి గ్రామ శివాలయ శంకుస్థాపనకు పెద్దలు పిలుపు మేరకు ముఖ్య అతిథులుగా విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు బొత్స ఝూనీ లక్ష్మి విచ్చేసి ఆమెతో పాటుగా ఎంపీపీ మీసాలు విజయలక్ష్మి కలిసి శివాలయ గుడి శంకుస్థాపన చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు శివాలయ గుడి నిర్మాణం చాలా మంచి నిర్ణయమన్నారు. గుడి శంకుస్థాపన సమయం నుంచి గుడి నిర్మాణం పూర్తయేంతవరకు గ్రామ పెద్దలు ప్రజలు కలిసి కట్టుగా పని చేయాలని ఆమె కోరారు. గత కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ ఎం.దుగ్గివలస గ్రామ ముచర్ల సత్యనారాయణ కనకమ్మా గుడిఖర్చులు నిమిత్తం 3లక్షలు నగదు ఇస్తామని మరియు నాకు తోచిన గుడి వస్తువులు రూపంలో సహాయం చేస్తాని ఆనాడు అన్నానని ముచర్ల సత్యనారాయణ మాజీ పార్లమెంట్ సభ్యులు ఝూన్సీలక్ష్మి చెవిలో వేశారు. అనంతరం ఝాన్సీలక్ష్మి ఆ గ్రామ వైయస్ ఆర్ పార్టీ మాజీ సర్పంచ్ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండలం ఎంపీపీ మీసాల విజయలక్ష్మి. జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు. మాజీ ఎ ఎం సి చేర్మెన్ మీసాల వీశ్వేశ్వరావు. వాకాడ గోపి. గ్రామ పెద్దలు సర్పంచ్ కోరాడ రామారావు, పిన్నిటి వెంకటరావు, పిన్నిటి రమేష్, పిన్నిటి గవరయ్య, సూర్యారావు, గదబవలస సర్పంచ్ యల్లాంటి సత్యనారాయణ, ఎంపీటీసీ పోలీస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిరిపురం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



గంట్యాడ, మార్చి 24 ప్రభాతవార్త : మండలంలో సిరిపురం గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయం ద్వారా రోజుల్లో కనీసం 10 సేవలు అందించాలని కలెక్టర్ ఏ.సూర్యకుమారి సిబ్బందికి సూచించారు. గ్రామాలలో విద్యుత్ బిల్లులన్నీ సచివాలయాల ద్వారా చెల్లించేలా చూడాలన్నారు. గ్రామంలో ఉన్న గర్భిణీల నమోదు రిజిస్టర్‌ను చూసి స్పాట్ ఫీడింగ్ ఎంతమంది వస్తున్నారని ఐసిడిఎస్ సిబ్బందిని అడిగారు. సమీపంలో ఉన్న గర్భిణీలను పిలిపించి వారితో మాట్లాడారు. హెచ్‌బి పరీక్షలు పౌష్టికాహారము బరువు విషయాలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి చదువుతున్న బాలికలను పిలిపించి భోజనం నాణ్యతపై తెలుసుకున్నారు. ట్యాబ్స్ వినియోగం ఎలా ఉందని ప్రశ్నించారు. స్కూల్లో శానిటరీ పాడ్స్ ఇస్తున్నారా అని అడిగారు. హాజరవుతున్నామని చెప్పగా సమావేశంలో ఏమేమి చెబుతున్నారని ప్రశ్నించారు. ఆరోగ్య విషయాలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చెబుతున్నారని కలెక్టర్ బాలికలు తెలిపారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ కే స్టడీ సర్టిఫికెట్ గురించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎన్ని జారీ చేశారని అడిగారు 35 దరఖాస్తుల రాగం 20 జారీచేసామని డిజిటల్ అసిస్టెంట్ తెలిపారు మిగిలినవి కూడా జారీ చేయాలని కలెక్టర్ సూచించారు సచివాలయ భవనాన్ని వెల్నెస్ కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు కలెక్టర్ వెంట డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రమణకుమారి ఐసిడిఎస్ పిఓ శాంతకుమారి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీతల వర్మ, తాసిల్దార్ ప్రసన్న రాఘవ, ఎంపీడీవో భవాని సిడిపిఓ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## 31న సీజ్ చేసిన మోటార్ సైకిళ్ల వేలం



గజపతినగరం, మార్చి 24 ప్రభాతవార్త : వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన 11 మోటార్ సైకిళ్లను ఈనెల 31వ తేదీన ఉదయం 10 గంటలకు గజపతినగరం పోలీస్‌స్టేషన్లో వేలం వేయనున్నట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. అప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గజపతినగరం సర్కిల్ పరిధిలోని వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ఈ వాహనాలను అప్పట్లో సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. గజపతినగరం స్టేషన్ పరిధిలో రెండు, ఆంధ్ర పోలీస్ స్టేషన్లో రెండు, బోండపల్లిలో ఐదు, మానాపురంలో ఒకటి, బూర్జివలస స్టేషన్‌లో ఒక వాహనం వేలానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వేలం పాటదారులు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## ఎం.వి.జి.ఆర్.కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలు



విజయనగరం, మార్చి 24 (ప్రభాత వార్త) : డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్, ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, విజయనగరం ఎన్ఎస్ఎస్ యూనిట్‌తో కలిసి "మార్పును వేగవంతం చేయండి" అనే థీమ్‌తో ప్రపంచ నీటి దినోత్సవం 2023ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎఫ్‌టిసి కె.త్రినాధ స్వామి (శ్రీకాకుళం) , విజయనగరానికి చెందిన ఆర్‌డబ్ల్యుఎస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. ఉమాశంకర్ పాల్గొన్నారు. ఎంవిజిఆర్ బాయ్స్ హాస్టల్‌లో, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ముఖ్య అతిథులు మొక్కలు నాటారు. ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎల్ రాజు, నీరు, గాలి, నేల, శక్తి వంటి స్థిరమైన, సహజ వనరుల కోసం బాధ్యతాయుతమైన చర్యలను అభ్యసించడం కోసం మాన్సాస్ చైర్మన్ పి.అశోక్ గజపతిరాజు నుండి అభిరుచి ప్రేరణను గుర్తు చేశారు. గౌరవ అతిథి కె.త్రినాధ స్వామి అన్ని రంగాలలో, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న మంచినీటి వనరుల వినియోగాన్ని హైలైట్ చేశారు. ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ మినుము సంవత్సరంగా పాటిస్తున్నందున సేంద్రియ వ్యవసాయంలో ముఖ్యంగా మినుముల ఉత్పత్తిలో ఉపయోగించే నీటి గురించి ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం ద్వారా 40% నుండి 50% ప్రపంచ మిల్లెట్ ఉత్పత్తి జరుగుతుందని, అందులో 3% మిల్లెట్ ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉందని చెప్పారు. వాణిజ్య పంటల కంటే మినుములు/తృణధాన్యాలు తక్కువ నీటిని వినియోగిస్తాయని వాణిజ్య పంటలు మినుములు/తృణధాన్యాల నీటి అవసరాలలో వ్యత్యాసాన్ని ఆయన వివరిస్తూ తద్వారా మిల్లెట్ల పోషక విలువలపై ఆయన నొక్కి చెప్పారు. అతను విద్యార్థులు మరియు ప్రేక్షకులను వారి దైనందిన జీవితంలో మినుములను తీసుకునే దిశగా ప్రేరేపించారు. ముఖ్య అతిథి బి.ఉమా శంకర్ భారతదేశంలోని ప్రస్తుత పట్టణ, గ్రామీణ నీటి డిమాండ్లపై చర్చించారు. 2024 నాటికి అన్ని గ్రామీణ గృహాలకు నిరంతరం త్రాగునీటి సరఫరాతో కుళాయి కనెక్షన్‌ను అందించే మిషన్‌ను గుర్తు చేశారు. చిన్న రిజర్వాయర్లు, నదీ వ్యవస్థల వల్లనే విజయనగరం జిల్లా పూర్తిగా తాగు, ఇతర పనులకు భూగర్భ జలాలపై ఆధారపడుతోందని, భూగర్భ జలాల లభ్యతను పెంపొందించేందుకు పరిరక్షణ పద్ధతులు, రీఛార్జ్ మెళకువలను అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్బోధించారు. అతను సంస్థ అవలంబిస్తున్న నీటి సంరక్షణ పద్ధతుల గురించి తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం బి.రఘువీరా ఇండో అమెరికన్ వాటర్ సిస్టమ్స్, ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరి చేత నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ ముఖ్య అతిధులను శాలువాలతో సత్కరించి, సేవ్ మదర్ ఎర్త్ పేరిట నిర్వహించిన వివిధ కార్యక్రమాల విజేతలందరికీ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పి.రంగ రాజు, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్), ఎన్.ఎస్.ఎస్ పిఓ ఎన్.షణ్ముఖ్‌రావు, సివిల్ హెచ్ఓడి డా. పి మార్కండేయ రాజు, సీనియర్ ఫ్యాకల్టీ డా.ఎస్.చంద్రమౌళి, డిపార్ట్‌మెంట్ టి అండ్ పి ఇన్‌ఛార్జి డా. సి.హెచ్.వి.రవిశంకర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇదో తరహా కబ్జా..!

### అనాథ స్థలాన్నీ వదలలేదు..!

### ఓ రాజకీయ నేత సోదరుని దూకుడు!



విజయనగరం, మార్చి24 (ప్రభాత వార్త) : కాదేదీ కబ్జాకు అనర్హమని అధికారపక్షానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు మరోసారి రుజువుచేశారు. ప్రభుత్వ స్థలాలే కాదు.. పేదల స్థలాలను కూడా వారు వదలడం లేదు. ఎక్కడ ఏ స్థలం ఉన్నా అది ఎవరిది? ఏ పరిస్థితుల్లో ఉంది? సమాచారం సేకరించి మరీ కబ్జా చేస్తున్నారు. స్థలం ఉండి దానికి సంబంధించిన యజమానులు అందుబాటులో లేక పోయినా, అందనంత దూరంలో ఉన్నా, ఎవరూ వారసులు లేకపోయినా ఇహ అంతే సంగతులు. ఆ స్థలాన్ని సొంతం చేసుకుని, సొమ్ము చేసుకునేంతవరకు రాజకీయనేతలు నిద్ర పోవడం లేదు. కబ్జా చేయడంలో వారి తీరే వేరు. ఏ స్థలాన్ని ఎలా కబ్జా చేయాలో వారికి బాగా తెలుసు. ఇదో తరహా కబ్జానే.. దీన్ని ప్రచ్ఛన్న కబ్జా అనొచ్చు. అంటే నేరుగా స్థలాన్ని ఆక్రమించరు. ఎవరూ లేని అనాథ స్థలాన్ని గుర్తించి, ఎవరినో వారసులను సృష్టించి, వారి నుంచి కొనుగోలు చేసినట్లు కాగితాన్ని తయారుచేసి, దాన్ని మరొకరికి విక్రయించి సొమ్ము చేసుకోవడం వారికే చెల్లింది.

### ఇదీ సంగతి!

ఇదిగో ఇలాంటిదే నగరంలోని ఒక పేదరాలి స్థలం కబ్జాకు గురైంది. కబ్జాకు గురైంది అనడం కన్నా ఆ స్థలం పేరు చెప్పి వ్యాపారం జోరుగా సాగుతోందని చెబితే బాగుంటుందేమో! విశేషం ఏమిటంటే ఆ స్థలానికి ప్రస్తుతం ఎవరూ లేరు. అది ఒక అనాథ స్థలం. సరిగ్గా ఆ స్థలంపై కన్నేశారు జిల్లాకు చెందిన అధికారపక్షం ఒక ప్రముఖ రాజకీయ నేత సోదరుడు. విషయం తెలిసిన వెంటనే మరి ఇక ఆలస్యం చేయలేదు. అలవాటుగా పావులు కదిపారు. గాజులరేగ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబరు 96/1లోని ఒక ఎకరా 31 సెంట్ల భూమిపై కన్నేశారు. అంతేకాదు.. దానికి బేరం కూడా పెట్టేశారు. ఇది కూడా తనదైన శైలిలో వ్యవహారం నడిపారు. ఖాళీగా ఉన్న ఆ స్థలం వివరాలు సేకరించిన సదరు రాజకీయ నాయకుని సోదరుడు ఆ స్థలానికి సంబంధించిన యజమాని లేరని స్పష్టం చేసుకున్నారు. అది నిజమే. ఆ స్థలం అదే గ్రామానికి చెందిన లెంక నారాయణమ్మకు చెందింది. ఆమె కొంతకాలం క్రితం చనిపోయారు. ఆమెకి చట్టబద్ధమైన వారసులు ఎవరూ లేరు. విషయం తెలుసుకున్న ఆ ప్రముఖ రాజకీయ నాయకుని సోదరుడు చక్రం తిప్పారు. తాత్కాలిక వారసులని సృష్టించారు. ఆ వారసులు ఆ స్థలాన్ని తనకు విక్రయిస్తున్నట్లు కాగితాన్ని తయారు చేశారు. ఇందుకు కొంత సొమ్ముని అడ్వాన్స్‌గా ముట్టజెప్పారు. విషయం తెలుసుకున్న ఆ ఊరి పెద్దలు చూస్తూ ఉండలేకపోయారు. ఆ రాజకీయ నాయకుని సోదరుని వద్దకు వెళ్లి అంతా వివరించారు.



వారసులు లేరని మరోసారి స్పష్టం చేశారు. ఒక వేళ ఆ స్థలం కొనుగోలు చేయాలనుకుంటే, ఆ అమౌంట్‌ను ఊరికి ఉపయోగపడేవిధంగా వినియోగించాలని కోరారు. ఆ రాజకీయ నాయకుని సోదరుడు ఆలోచనలో పడ్డాడు. విషయం బయటకి పొక్కడంతో జాగ్రత్త పడ్డాడు. ఆలస్యం చేయకుండా ఆ స్థలాన్ని మరొకరికి విక్రయించేందుకు బేరం పెట్టారు. తాను కొనుగోలు చేయాలనుకున్న సొమ్ముకు రెట్టింపు ధర చెప్పి మరో వ్యక్తికి అమ్మకానికి పెట్టారు. అడ్వాన్స్ కూడా తీసుకున్నారు. చేతులు దులుపేసుకున్నారు. ఏ స్థలం ఏరకంగా కబ్జా చేసినా చివరికి కావాల్సినంత సొమ్ము రాబట్టడమే కదా! అదేదో జరిగిపోవడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాడు. అయితే ఈ విషయం ఆ ఊరి పెద్దలకు తెలిసిపోయింది. వారు వెనువెంటనే మండల రెవిన్యూ అధికారి (తహశీల్దార్)ని కలిసి విషయం వివరించారు. వారసులు లేని విషయాన్ని నొక్కిచెప్పారు. స్పందించిన తహశీల్దార్ ఆ సర్వే నెంబరుకు ఎర్రగుర్తు (రెడ్‌మార్క్) పెట్టారు. అంటే రిజిస్ట్రేషన్ అవ్వకుండా తనవంతు చర్యలు తీసుకున్నారు. దీనితో కొనుగోలు చేసేందుకు రెండోసారి అడ్వాన్స్ చెల్లించిన వ్యక్తి ఇరుక్కున్నట్లయింది.

### అమ్మకం కుదరదు!

దీనిపైన రెవిన్యూ అధికారులు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. వారసులు లేని స్థలం కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయానికి పనికిరాదని స్పష్టం చేస్తున్నారు. ఇదే విషయాన్ని తహశీల్దార్ ప్రభాత వార్తకు వివరించారు. అలాంటి స్థలాలు వివాదాస్పద స్థలాలు విక్రయానికి అనర్హమని, ఈ కారణంగానే రెడ్‌మార్క్ పెట్టామని, విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు విద్యుత్ టారిఫ్‌పై ఏపీఈఆర్సీ ఉత్తర్వులు విడుదల

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త



2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్ చార్జీల ఉత్తర్వులను రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్సీ) చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి ఈనెల 25న విడుదల చేయనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నంలో గల సంస్థ కార్యాలయంలో ఎటిసి భవన్ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 25వ తేదీన (శనివారం ఉదయం 11 గంటలకు ఈ కార్యకమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సి సభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, పి.రాజగోపాల్ రెడ్డిలతో పాటు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు కె సంతోషరావు (ఏపీఈపీడీసీఎల్, ఎపిఎస్పీడీసీఎల్) జె పద్మాజనార్దన్‌రెడ్డి, (ఏపీసీపీడీసీఎల్) పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్షయ నివారణపై గీతం నర్సింగ్ విద్యార్థుల ర్యాలీ




రుషికొండ, మార్చి 24, ప్రభాతవార్త

ప్రపంచ క్షయనివారణ (ప్రపంచ టిబి దినం) దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు క్షయ వ్యాధి నివారణపై నిర్వహించిన అవగాహన ర్యాలీని గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వ్యాధులలో టివి ఒకటని, దీని కారణంగా ఏటా 1.6 మిలియన్ల జనాభా మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 సంవత్సరం నాటికి టిబిని పూర్తిగా అరికట్టాలని లక్ష్యంతో ప్రపంచ దేశాలకు దిశ నిర్దేశం చేసిందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు టిబి వ్యాప్తి పట్ల అవగాహన కలిగి ఉండాలని నివారణకు కృషి చేయాలని సూచించారు. టిబి వ్యాప్తిని అరికట్టడానికి వ్యాధినిరోధక శక్తిని పెంచుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి మాలతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు టిబి నివారణకు సంబందించిన నినాదాలను ప్రదర్శించారు.

## వంగలపూడి అనితకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు మహిళలు

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మహిళాధికార ప్రతినిధి డా. ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారిలక్ష్మి, పార్లమెంట్ తెలుగుమహిళలు బొడ్డేపల్లి లలిత, ఎం.దేవి, దవలకుమారి, రామలక్ష్మి, తదితరులు వంగలపూడి అనితకు పుట్టినరోజు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలంతా బొకేలు, పూలమాలలతో సత్కరించారు.

## నేడు అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ న్యాయవాదుల వర్క్‌షాప్



జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త

రాష్ట్ర అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ (అ.ఆ ఫౌండేషన్) ఆధ్వర్యంలో ఈనెల 25వతేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దాబాగార్డెన్స్ అల్లూరిసీతారామరాజు విజ్ఞాన కేంద్రంలోగల కాన్ఫరెన్స్‌హాల్లో ఒకే లక్ష్యం శీర్షికన వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్టు అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్,రాష్ట్ర బార్‌కౌన్సిల్ మెంబర్ బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం బిఎకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అ.ఆ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు పినిపే వెంకటరామకృష్ణ హాజరౌతారని తెలిపారున్యాయవాదులంతా ఒకే లక్ష్యం-ఒకే ఎజెండాతో ముందుకు వెళ్ళాలన్నారు.రాజ్యాంగం ద్వారా నిరంతరం కృషిచేయాలని అందులో భాగంగానే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న పార్లమెంటరీల కమిటీ స్థాయి న్యాయవాదులందరితో సమావేశం, వర్క్‌షాప్‌లో మేధావులు, విద్యార్థులు, కార్మిక సంఘాల నాయకులు, అంబేద్కరీయులు, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి న్యాయవాదులు ప్రధానపాత్ర నిర్వహించే విధంగాన్యాయవాదుల సలహాలు, సూచనలివ్వాల్సిందిగా బైపా అరుణ్‌కుమార్ తెలిపారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపరచడంలో న్యాయస్థానాల్లో సెలక్షన్ కమిటిలు ప్రధానంగా రాజ్యాంగ పరిధిలో అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు వాగుపల్లి చిన్నారావు, పార్లమెంటరీకమిటి కన్వీనర్ డా.తిగురుపల్లి బోసుబాబు,నియోజకవర్గ కన్వీనర్ బంటు కృష్ణారావు, కె.నాగకుమారి తదితరులు పాల్గొన్నారు

## విశాఖలో వృమ్ ట్రావెల్ యాప్ ప్రారంభం

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త



అందరికి అందుబాటులో ఉండే చార్జీలతో వృమ్ ట్రావెల్‌యాప్ ప్రయాణికుల మన్ననలు పొందాలని బాలీవుడ్ సినీ తార మన్నార చోప్రా ఆకాంక్షించారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రయాణికులకు, డ్రైవర్లకు మేలు జరిగే విధంగా ప్రారంభమైన ఈ యాప్ తప్పక విజయవంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం విఎంఆర్డీఎ చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగిన యాప్ ప్రారంభకార్యక్రమానికి ఆమె అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పలు తెలుగు సినిమాల్లో నటించానని తెలుగు ప్రేక్షకుల ఆదరణ గొప్పదన్నారు. మరోఅతిథి బాలీవుడ్‌నటుడు శాంతిచంద్ర మాట్లాడుతూ మంచి సంకల్పంతోప్రారంభించిన వృమ్‌యాప్ ప్రజాదరణ తప్పకపొందుతుందన్నారు. సేవా దృక్పదం గల పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు కుమార్తె సృజనపైడి సారథ్యంలో మెరుగైన సేవలు అందుతాయన్న నమ్మకం ఉందన్నారు. కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ విశాఖనగరంలో డ్రైవర్లు సారధులుగా భావంచి వారి ఆరోగ్యంతో పాటు వారి కుటుంబసభ్యులకు కూడా ఉచిత వైద్య సదుపాయాలను అందిస్తామన్నారు. యాప్ సిఇఒ సృజన పైడి మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా ప్రారంభమైన వృమ్ ట్రావెల్ యాప్‌సమిష్టి కృషితో అంచెలంచెలుగా వివిధ ప్రాంతాలకు విస్తరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఒ మన్మోహన్, వృమ్‌యాప్ ఢిల్లీ అంబాసిడర్ ప్రభా అగర్వాల్, కామినిచోప్రా, పునీతా, విశ్వ, మురళీ, కపూర్, కళ్యాని, లలితారాణి పాల్గొన్నారు

## ట్రూ గుడ్ మల్టీ మిల్లెట్ న్యూట్రి-బార్‌తో న్యూట్రిషన్ ఇనిషియేటివ్‌ను ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబేషన్ పటేల్ వారణాసిలోని మూడు బ్లాక్‌లలో న్యూట్రిషన్ ఇంటర్వెన్షన్‌ను ప్రారంభించారు. వేదాంత సంస్థ తన సీఎస్ఆర్ కార్యక్రమంలో రాష్ట్రంలో పోషకాహార పంపిణీ ని ముందుకు తీసుకెళ్లేంతుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోంది. వేదాంతలో దాతృత్వ విభాగం అనిల్ అగర్వాల్ ఫౌండేషన్ నేడు ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ చైర్‌పర్సన్ ప్రియా అగర్వాల్ హెబ్బార్ సమక్షంలో వారణాసిలో మల్టీ మిల్లెట న్యూట్రిబార్ పంపిణీతో పిల్లల కోసం అతిపెద్ద పోషకాహార కార్యక్రమాన్ని నేడు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వారణాసి చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హిమాన్షునాగ్‌పాల్ పాల్గొన్నారు. భారతదేశాన్ని పోషకాహార లోపరహితంగా మార్చే ప్రయత్నంగా కాశీ విద్యాపీఠంలోని ఆధునికరించబడిన అంగన్‌వాడీ కేంద్ర నంద్‌ఘర్‌లో నిర్వహించారు. 1400 అంగన్వాడి కేంద్రాల్లో నిత్యం దాదాపు 50వేల మంది పిల్లలను లక్ష్యంగా చేసుకుని ఏఏఎఫ్ న్యూట్రిబార్‌ను పంపిణీ చేస్తుంది.

## విశాఖలో న్యూట్రిఫై జనీ డేటా ఎనాలిటిక్స్ కార్యాలయం

ఆరిలోవ, మార్చి 24, ప్రభాతవార్త




న్యూట్రాస్యూటికల్స్ డిజైన్, డెవలప్‌మెంట్, వాణిజ్యం కోసం ప్రపంచంలోనే ప్రప్రథమ ఏ1 ఇంజిన్ (సాధనం) న్యూట్రి ఫై జనీ వారు విశాఖలో డేటా ఎనాలిటిక్స్ కార్యలయం అరంభించారు. సంస్థ కార్యాలయాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్ ఖాసిం ఎంటిఐ నిర్వహిస్తారు. న్యూట్రిఫై టూడే సంస్థ చైర్‌పర్సన్ ప్రియాంక శ్రీవాస్తవ మాట్లాడుతూ చిన్న నగరాలకు అత్యున్నత సాంకేతిక అవకాశాలు అందించేందుకు తద్వారా ఉపాధి అవకాశాలనను పెంపొందించేందుకు విశాఖ నగరాన్ని ఎంపిక చేశామన్నారు. విశాఖలో ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్ రంగాలకు చెందిన కొన్ని ఉత్తమ కళాశాలలు ఉన్నాయన్నారు. వాటి సహకారంతో ఉమ్మడి పరిశోధనలు సాగించాలని న్యూట్రిఫై జెనీ భాదిస్తోందన్నారు. ఇప్పటికే సెంచూరియన్ యూనివర్శిటీతో కలిసి ఫైటో ఫార్మా పరిశోధనల పనిని కొనసాగిస్తోందన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అంబటి శైలేష్



విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ మెంబర్, విశాఖ నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అంబటి శైలేష్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## 25న మల్లికా సినీ మాధుర్య స్వరాలు



విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

మల్లికా మాధుర్య స్వరాలు కల్చరల్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీ సాయంత్రం విశాఖ పౌరగ్రంధాలయంలో సాంస్కృతిక సంబరాలు పేరిట ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నటు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు నన్నపనేని మల్లికా చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం డాబాగార్డెన్స్‌లో వున్న సంస్థ కార్యాలయంలో గోడ పత్రికను రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లికా చౌదరి మాట్లాడుతూ విశాఖలో విశేష సేవలందిస్తున్న వ్యక్తులను సత్కరిస్తామన్నారు. అనంతరం కీ బోర్డు ఆర్టిస్ట్ సోమేష్ సంగీత నిర్వహణలో సినీ సంగీత విభావరి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడీసీపీ మహ్మద్ ఖాన్, కళా సంస్థల ప్రతినిధులు కొణతాల రాజు, జెంఎఆర్ నెహ్రూ సంస్థ గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ పండా బొమ్మిడి సత్యనారాయణ కల్లూరి సింహాచలం, కె ఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఊంజల్‌సేవ

అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త



శ్రీగౌరీపంచాయతన దేవస్థానంలో శ్రీగౌరీ పరమేశ్వరుల శుక్రవారం 178వ ఊంజల్‌సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ అర్చకులు, అంపోలు గోపాలకృష్ణవర్మ, సొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిధులైన పండితులచే నిర్వహించబడింది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కర్రిగోపీనాధ్ శ్యామల, కర్రీ వీరవెంకట సత్యనారాయణమోహిన లక్ష్మి లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు ఊంజల సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీగౌరీ పరమేశ్వరీ అమృతవర్షిని పెతకం శెట్టి సుజాత శిష్యబృందం సభ్యులు కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులు శ్రీగౌరీ గీత మహిళా మండలి శ్రీసత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీలయ్యప్పభక్తబృందం పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రవణాజీ , కోశాధికారి కర్రి శివసూర్యనారాయణ, పాలకవర్గసభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## గంజాయి కేసులో అరెస్టయి బెయిల్‌పై వచ్చిన వారిపై నిఘాపెట్టాలి

### -రోడ్డుప్రమాదాల నివారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసుల నమోదు వలన తీవ్ర రోడ్డుప్రమాదాలు తగ్గాయి. -ఆస్తినేరాలు తగ్గించేందుకు సిసిటివి కెమెరాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహనకల్పించాలి : జిల్లా ఎస్పీ గౌతమిశాలి




అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ గౌతమిశాలి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి దర్యాప్తులో ఉన్న గ్రేవ్ నాన్‌గ్రేవ్, ముఖ్యంగా గంజాయి కేసులను సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెల్సుకుని, త్వరితగిన దర్యాప్తు పూర్తిచేయడానికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌతమిశాలి మాట్లాడుతూ గంజాయికేసుల్లో నిందితులుగా ఉన్నా, బెయిల్‌పై బయట ఉన్నా వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, గంజాయి రవాణా చేస్తున్న, వారికి సహకరించే వ్యక్తులను, ఎక్కడ నుండి గంజాయి వస్తుందని సమాచారాన్ని సేకరించాలన్నారు. గంజాయికేసుల్లోఉన్న వారిపై పిడియాక్టు నమోదుచేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. తప్పించుకుతిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో చోరీలు ఎకు క్కవజరిగే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు, వ్యాపార సంస్థలు, ముఖ్య జంక్షన్ల వద్ద సిసిటివి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు ఎక్కువ నమోదుచేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. స్పందన, సిసిసి, ఎస్‌హెచ్ఆర్సి, పిటీషన్లు తక్షణమే స్పందించి నిర్ణీత సమయంలో ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఫుడ్‌ప్రోసెసింగ్ యూనిట్లతో గ్రామాలలో ఆర్థికాభివృద్ధి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

జిల్లాలో ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్లు ఏర్పాటుతో గ్రామాలు ఆర్థికంగా మరింత బలోపేత మౌతాయని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ విషయమై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు 160 యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మంజూరైన 53 యూనిట్ల నిర్మాణ పని వేగవంతంచేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మతస్యసంయోజన పథకంలో 40 శాతం కేంద్రప్రభుత్వం ఇస్తుందన్నారు. కన్వర్జెన్సీ ఫండ్‌గా 30 శాతం మంజూరు అవుతుందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన గ్రామాలలో 82 ఫిస్ ఫుడ్ ప్రొసెసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 25 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రొసెసింగ్ కేంద్రాలు నిర్మాణంతో మంచి ఆదాయం వస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కూడా లభిస్తుందన్నారు.

## ఏపీ చాక్లెట్ ఫ్లేవర్‌లో మిల్లెట్ హార్లిక్స్‌ను పరిచయం చేసిన హెచ్‌యుఎల్

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

బాలల్లో ఆరోగ్యకరమైన ఎదుగుదల, అభివృద్ధి ప్రొత్సహించేందకు ఏపీ చాక్లెట ఫ్లేవర్‌లో మిల్లెట్ హార్లిక్స్‌ను పరిచయం చేసిన హెచ్‌యుఎల్ అని దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఏపీ, కేరళ, తెలంగాణలలో అందుబాటులోకి వచ్చాయి. అతిపెద్ద ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఇప్పుడు హార్లిక్స్‌లో కొత్త రుచిని పరిచయం చేసింది. దీన్ని ఫింగర్ మిల్లెట్‌లు వంటి పలు రకాల చిరుధాన్యాలతో తయారు చేశారు. కాల్షియం, ఐరన్, ప్రొటీన్, ఫైబర్‌ల మూలంగా ఇవి పెరుగుతున్న పిల్లలకు పౌష్టికతను అందిస్తాయి. చిరుధాన్యాలను బాలలు తిరస్కరించకుండా మెరుగైన రుచిని అందించడం ద్వారా సులభంగా స్వీకరించేలా చేయడం. దీని విడుదల సందర్భంగా హెచ్‌యుఎల్ న్యూట్రిషన్ ఉపాధ్యక్షుడు కృష్ణన్ సుందరం మాట్లాడుతూ చిరుధాన్యాలు దక్షిణ భారత గృహాలలో అంతర్భాగంగా ఉన్నాయి.

## టిడిపి గెలుపుపై 98వ వార్డులో విజయోత్సవం



సింహచలం, ప్రభాతవార్త

ఎమ్మెల్యే కోటా ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి పంచమర్తి అనురాధ గెలుపొందడం తెలుగు ప్రజల నైతిక విజయము అని 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం అన్నారు. స్థానిక కల్యాణ మండపంలో శుక్రవారము విజయోత్సవంలో భాగంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన పార్లమెంటరి ప్రధానకార్యదర్శి పాశర్ల.ప్రసాద్ కేక్ కట్ చేసి అనంతరం విజయోత్సవంలో నాయకులతో పాల్గొన్నారు. అనంతరం వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి విజయం సాధించడం అటు ప్రజలలో పాటు ఇటు పాలకుల్లో కూడా ప్రభుత్వంపై వ్యతిరేకత వుందో స్పష్టం చేస్తుందన్నారు. రాబోయి ఎన్నికలలో ఇది శుభసూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పంచదర్లా శ్రీనివాసరావు, గుసిడి. అవినాష్, రౌతు. రాంబాబు, సిరిపురపు.సురేష్, గున్ని, పట్నాల ధర్మారావు, బూరెలు. కనకరావు పాల్గొన్నారు.

## జి 20 రెండో ఇన్ఫ్రాస్టచ్చర్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

విశాఖపట్నం లో 28, 29 తేదీలలో జి-20రెండో ఇన్ఫ్రాస్టచ్చర్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్ జరగనుంది. దీనిలో పాల్గొన దలచిన మీడియా ప్రతినిధులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జి20.ఓఆర్‌జి వెబ్ సైట్లో మీడియా రిజిస్టర్ హెచ్‌టిటిపిఎష్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జి20.ఓఆర్‌జి/ఈన్/రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తదుపరి హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జి20ఓఆర్.ఇ/ఈన్/జి20-ఇండియా-2023/క్యాలెండర్/కి వెళ్లి మీరు పాల్గొన దలచుకున్న విశాఖపట్నం, వెన్యూ సెలక్ట్ చేసి అక్రెడేట్ చేసుకోవాలి. అక్కడ అడిగిన వివరాలు పూర్తిచేస్తే మీకు మీడియా అక్రిడేషన్ ను కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ విడుదల చేస్తుంది. జి 20 లో భాగంగా పంచుకోని దీన్ని తమ మీడియా ద్వారా ప్రసారం చేయాలనుకునే అన్ని ప్రతికా సంస్థలకు పత్రికా ప్రతినిధులకు ఇది తప్పనిసరి మీ సమాచారం కసం షఫి మహమ్మద్ , సహాయ సంచాలకుడు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.


ఇండియన్ బ్యాంక్
**పెందుర్తి శాఖ**
డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891-2549504

**స్వాధీనత ప్రకటన**

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 సందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1) మెస్సర్స్ పిఎస్ఆర్ ఆగ్రో ఫార్మ్స్, ప్రొప్రయిటర్ : శ్రీ పిల్లాల శ్రీనివాసరావు,** ఎస్.నెం.93/8, పెదగులిపాల గ్రామం, ఎస్‌కెఆర్ పురం పోస్ట్, వేపాడ మండలం, విజయనగరం జిల్లా - 535281. **2) శ్రీ పిల్లాల శ్రీనివాసరావు, తండ్రి : అప్పల నాయుడు,** డోర్ నెం.1-45, పురుషోత్తపురం, సుజాత నగర్, పిన్ - 530051, విశాఖపట్నం. **3) శ్రీమతి పిల్లాల విజయ భారతి, భర్త : పిల్లాల శ్రీనివాసరావు,** డోర్ నెం.1-45, పురుషోత్తపురం, సుజాత నగర్, పిన్ - 530051, విశాఖపట్నం. వారు మా **పెందుర్తి శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.37,83,492/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-11-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.24-03-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.32,58,210/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే) + **తేది.23.03.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుందుని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తులు**

**ఆస్తి -1 :** విజయ నగరం జిల్లా, కొత్తవలస ఎస్ఆర్ఓ, వీలుపర్తి పంచాయితీ, వేపాడ మండలం, చమలాదేవి అగ్రహారం గ్రామం, సర్వే నెం.47/1లోని ఎ.0.92.1/2 సెంట్ల విస్తీర్ణం మరియు సర్వే నెం.47/3లోని ఎ.1.47 సెంట్ల విస్తీర్ణం, మొత్తం ఎ.2.39.1/2 సెంట్లు లేదా 0.968 హెక్టార్ల విస్తీర్ణం గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణం గల మెట్ట భూమి. **హద్దులు: తూర్పు:** దా॥ సర్వేశ్వరరావు, బల్లి గోవింద్ గార్ల మెట్ట భూమి, **దక్షిణం:** కోటన సన్నిబాబు, గుంటపల్లి దేముదు నాయుడు మరియు ఇతరుల మెట్ట భూమి, **పడమర :** నాయుడు దేముదు, గండి వెంకట రావు గారికి చెందిన మెట్ట భూమి & మట్టి రోడ్డు, **ఉత్తరం:** దూడ లక్ష్మణరావు గారికి చెందిన మెట్ట భూమి.

**ఆస్తి -2 :** విజయ నగరం జిల్లా, కొత్తవలస ఎస్ఆర్ఓ, వేపాడ మండలం, నీలకంఠరాజపురం పంచాయితీ, పెదగుడిపాల గ్రామం, సర్వే నెం.93/8, 93/9, 93/11, 93/12, 93/13, 93/14, 93/17, 93/18 లోని మొత్తం ఎ.0.58 సెంట్ల విస్తీర్ణం గల మెట్ట భూమి. **హద్దులు: తూర్పు:** బోజంకి సింహాచలం గారి తాడిపెండ, **దక్షిణం:** వెచ్చలపు బాలకృష్ణ మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** బోజంకి చెల్లయ్య మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** బోజంకి సన్యాసిరావు మరియు ఇతరుల ఆస్తి.

**ఆస్తి -3 :** విజయ నగరం జిల్లా, కొత్తవలస ఎస్ఆర్ఓ, వేపాడ మండలం, నీలకంఠరాజపురం పంచాయితీ, పెదగుడిపాల గ్రామం, సర్వే నెం.93/8, 93/9, 93/11, 93/12, 93/13, 93/14, 93/17, 93/18 లోని మొత్తం ఎ.1.15 సెంట్ల విస్తీర్ణం గల మెట్ట భూమి. **హద్దులు: తూర్పు:** బోజంకి సింహాచలం గారి తాడిపెండ, **దక్షిణం:** వెచ్చలపు బాలకృష్ణ మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** బోజంకి చెల్లయ్య మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** బోజంకి సన్యాసిరావు మరియు ఇతరుల ఆస్తి.

**ఆస్తి -4 :** విజయ నగరం జిల్లా, కొత్తవలస ఎస్ఆర్ఓ, వేపాడ మండలం, నీలకంఠరాజపురం పంచాయితీ, పెదగుడిపాల గ్రామం, సర్వే నెం.93/7 లోని మొత్తం ఎ.0.23 సెంట్లు మరియు ఎ.0.64 సెంట్లు మొత్తం ఎ.0.87 సెంట్ల విస్తీర్ణం గల మెట్ట భూమి. **ఎ.0.23 సెంట్ల విస్తీర్ణం గల భూమి హద్దులు: తూర్పు:** వెచ్చలపు బాలకృష్ణ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** పీచుబంద చెరువు, **పడమర :** యజమానికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** యజమానికి చెందిన ఆస్తి. **ఎ.0.64 సెంట్ల విస్తీర్ణం గల భూమి హద్దులు: తూర్పు:** సత్యవరపు శ్రీను గారి ఆస్తి, **పడమర :** బల్లంకి రాములు గారి ఆస్తి, **ఉత్తరం :** బల్లంకి చెల్లయ్య గారి ఆస్తి, **దక్షిణం :** బండ్ల బాట.

**ఆస్తి -5 :** విజయ నగరం జిల్లా, కొత్తవలస ఎస్ఆర్ఓ, వేపాడ మండలం, నీలకంఠరాజపురం పంచాయితీ, పెదగుడిపాల గ్రామం, సర్వే నెం.93/15 లో ఎ.0.34 సెంట్లు మరియు ఎస్.నెం.93/16లో ఎ.0.20 సెంట్లు, మొత్తం ఎ.0.54 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట భూమి. **హద్దులు: తూర్పు:** పీచుబంద చెరువు గట్టు, **దక్షిణం:** మూకల సత్యనారాయణ మరియు ఇతరులకు అమ్మిన మెట్ట భూమి, **పడమర :** మూకల సత్యనారాయణ మరియు ఇతరులకు అమ్మిన మెట్ట భూమి, **ఉత్తరం:** శంకరవంశం నీలాద్రిరాజు మరియు ఇతరుల మెట్ట భూమి.

తేది : 24-03-2023
ప్రదేశం : పెందుర్తి

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ



రేఖా నెం.82/2023 తేది 24.03.2023

గ్రామ పంచాయతీ కార్యాలయము
పాయకరావుపేట

**టెండరు నోటీసు**

విశాఖపట్నం జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామ పంచాయితీలో 2023-24 ఆర్థిక సంత్సరమునకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ప్రకారము తేది.28.03.2023 మంగళ వారము ఉదయం 11.00గం.ల నుండి 1.00 వరకు మాత్రమే గ్రామ పంచాయితీలో గల టెండరు బాక్సులో వేయవలెను. సదరు గం.1.00 తదుపరి టెండరు నిరాకరించబడును. అదేరోజు గం 3.00 ని.లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

| వ.నెం. | టెండరు వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1. | 2023-24 ఆర్థిక సంవత్సరము కాంట్రాక్టు పద్ధతిపై పారిశుద్ధ్య పనులకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు | 10,000/- |
| 2. | 2023-24 ఆర్థిక సంవత్సరములో కాంట్రాక్టు పద్ధతి పై నీటి సరఫరా పనులు రిపేరులు నిర్వహణా మొదలగు పనులకు లేబరును సరఫరా చేయుటకు | 5,000/- |
| 3. | 2023-24 ఆర్థిక సంవత్సరములో ఐదు సులాబ్ కాంప్లెక్సులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ పనులకు లేబరును సరఫరా చేయుటకు | 3,000/- |
| 4. | 2023-24 ఆర్థిక సంవత్సరములో కార్యాలయములోని కంప్యూటర్ నందు డేటా ఎంట్రీ మరియు ఇతర కార్యాలయ పనులు చేయుటకు | 2,000/- |

**షరతులు :-**

1. వ.నెం.1నకు టెండరు వేయువారు ప్రజలుచే ఎన్నుకోబడిన ఆసామీలు కాని, వారి యింటి పేరుతో వున్న వారుగాని టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.
2. వ. నెం.1నకు టెండరు దాఖలు చేసే వారికి తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీకి సరఫరా చేసిన మనుష్యులకు గ్రామ పంచాయతీ నిర్ణయించిన వేతనములు యిచ్చే భాద్యత కాంట్రాక్టరుదే.
3. వ.నెం.2 నకు సదరు టెండరుదారుడు నీటి సరఫరా పనులు పై సుమారు 5సం.ల ఏ డిపార్టుమెంటు నందైనా అనుభవ ధృవ పత్రము టెండరు సమయములో దాఖలు చేయవలెను.
4. వ.నెం.4నకు టెండరు వేయుటకు డిపార్టుమెంటులో 5 సంవత్సరముల అనుభవము గల ధృవ పత్రము టెండరుతో జతపరచవలెను. కంప్యూటర్ డేటా ఎంట్రీ గల సర్టిఫికేటు జత చేయవలెను.

**గమనిక :-** పై నెం.1 నుండి 4 వరకు గలవారికి గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెక్కు రూపేణా పేమెంటు చేయబడును. తదుపరి కాంట్రాక్టరుదే బాధ్యత.

-// అసలుకు సరైన నకలు//-

(సం) జె.చంద్రశేఖర్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ - పాయకరావుపేట



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**తగరపువలస బ్రాంచ్ - 14611**
ప్లాట్ నెం. 36, సంతపేట, గణేష్ థియేటర్ దగ్గర, భీమిలి రోడ్డు, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531162, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 08933-225159, ఇ-మెయిల్ ఐడీ: ubin0814610@unionbankofindia.bank

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తగరపువలస బ్రాంచ్** వారికి దిగువ పేర్కొన్న ఋణగ్రహీత(లు) / కో-అప్లికెంట్స్ / తనఖాదారు(లు) / హామీదారు(లు) చెల్లించవలిసిన బకాయి **రూ.11,33,031.49 (అక్షరాల పదకొండు లక్షల ముప్పై మూడు వేల ముప్పై ఒక్క రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** + తేది. 18.08.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తగరపువలస బ్రాంచ్** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన **స్థిరాస్తిని తేది 26.04.2023 న** "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ వెబ్‌సైట్ https://www.mstcecommerce.com ద్వారా అమ్మకం జరుపుటకు నిర్ణయించడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / కో-అప్లికెంట్స్ / తనఖాదారు(లు) / హామీదారు(లు)కు ఈ నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. **రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు దిగువున పేర్కొనబడినవి.**

**1) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి బండారు వరలక్ష్మి,** డోర్ నెం. 1-59-132/ఎ, వెలమపేట, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531162, **2. శ్రీ బండారు మధుబాబు,** డోర్ నెం. 1-59-132/ఎ, వెలమపేట, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531162. **3. శ్రీ బండారు శ్రీధర్‌బాబు,** డోర్ నెం. 1-59-132/ఎ, వెలమపేట, చిట్టివలస,తగరపువలస, విశాఖపట్నం-531162.

**2) సెక్యూర్డ్ క్రెడిటార్ పేరు మరియు చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తగరపువలస బ్రాంచ్, విశాఖపట్నం**

**3) అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు:**
విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, భీమునిపట్నం మున్సిపాలిటీ పరిధి, చిట్టివలస గ్రామం, వెలమపేట, వార్డు నెం. 13, బ్లాక్ నెం. 59, సి.జె. మిల్స్ రోడ్డు దగ్గర, ఎస్.నెం. 34/4, అసెస్‌మెంట్ నెం. 1089007003, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 2858 & 7822, ఇంటి డి.నెం. 4-59-137, మొత్తం 116 చ॥గ॥ లేదా 97.44 చ॥మీ॥ స్థలంలో **77.32 చ॥గ॥ స్థలం మరియు అందులోని 1వ అంతస్తు 935 చ॥అ॥, 2వ అంతస్తు 170 చ॥అ॥ గల ఆర్‌సిసి శ్లాబ్ దాబా ఇల్లు. మొత్తం ఆస్తికి హద్దులు:** తూర్పు: శీల రమేష్ యొక్క శ్లాబ్ ఇల్లు, దక్షిణం: 2 అ॥ రస్తా, పడమర: 3 అ॥ రస్తా మరియు 1వ అంతస్తుకి వెళ్ళే మెట్లు, ఉత్తరం: సి.జె. మిల్స్‌కు వెళ్లే రోడ్డు.

| | |
|---|---|
| 4) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎన్‌కంబ్రెన్స్ వివరాలు | మా రికార్డుల ప్రకారం **ఏమీ లేవు** |
| 5) ధరావత్తు చెల్లించడానికి ఆఖరు తేది | **25.04.2023, సా॥ 4.00 గం॥ లోపు** |
| 6) వేలం తేది మరియు సమయం | **26.04.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ వరకు** (10 ని॥లు అపరిమిత పొడిగింపుతో), ఇ-ఆక్షన్ వెబ్‌సైట్: **www.mstcecommerce.com** |
| 7) రికవరీ కొరకు సెక్యూర్డ్ డెబ్ట్ యొక్క స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించాలి | రూ.11,33,031.49 (అక్షరాల పదకొండు లక్షల ముప్పై మూడు వేల ముప్పై ఒక్క రూపాయల నలభై తొమ్మిది పైసలు) + తేది. 18.08.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. |
| 8.1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు ఆస్తి అమ్మబడదు | రూ.**17,63,000/-** (అక్షరాల పదిహేడు లక్షల అరవై మూడు వేల రూపాయలు మాత్రమే) |
| 8.2) చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము | రూ.**1,76,300/-** (అక్షరాల ఒక లక్ష డెబ్బై ఆరు వేల మూడు వందల రూపాయలు మాత్రమే) |

**బిడ్డరు ఇ-వేలం అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరములు కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్లు దాఖలు చేసే ముందు బ్యాంక్ వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in** చూడవలసినదిగా కోరడమైనది. బిడ్డర్ వారి మొబైల్ నెం. మరియు ఇ-మెయిల్ ఐడిని ఉపయోగించి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp సందర్శించవచ్చు. వారు KYC పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది.
ఆసక్తి గల బిడ్డర్లు పై వివరములు తెలుసుకొనేందుకు ఆస్తి తనిఖీ కొరకు అధీకృత అధికారి, **తగరపువలస బ్రాంచ్, విశాఖపట్నం ఫోన్: 08933-225159, ఇ-మెయిల్: ubin0814610@unionbankofindia.bank** ద్వారా బ్యాంక్ పనిదినములలో సంప్రదించగలరు.

**తేది: 20.03.2023, స్థలం: విశాఖపట్నం**

**సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం

### వారి సేవలు అమోఘం ప్రభుత్వాలు వారిని గుర్తించి గౌరవించాలి : జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బొండ్ల చిరంజీవి

గూడెంకొత్తవీధి, మార్చి 24 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో పాత్రికేయులు చేస్తున్న సమాజ శ్రేయస్సు వెలకట్టలేనిది, మారుమూల గ్రామాల్లో సైతం సమస్యలను వెలికి తీసి వార్తగా ప్రచురించి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తున్న పత్రిక సోదరులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపిన అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బొండ్ల చిరంజీవి ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయులంటే వార్తలు ప్రచురించి పంపడమే కాదు సమాజ శ్రేయస్సుకై మేమున్నామని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న పాత్రికేయులందరికీ గూడెం కొత్త వీధి చింతపల్లి కొయ్యూరు సీలేరు ప్రెస్ క్లబ్ మిత్రులందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో పాత్రికేయుల డిమాండ్లు, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో పాత్రికేయుల సమస్యలు ప్రభుత్వపరంగా నెరవేర్చి ఆదుకోవటానికి న్యాయపరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటానికి రాజకీయ విమర్శలకు తావు ఇవ్వకుండా మా వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు.

## క్షయ నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలి

### వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలి -దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, మార్చి 24 ప్రభాతవార్త



క్షయ నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ దినోత్సవం పురస్కరించుకొని పీహెచ్‌సి డిఓ డా.నాగభూషణం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం కలిగి ఉంటే బాధితులు వెంటనే సమీపంలోనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి కఫ్ఫె (ఉమ్మి) పరీక్ష చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు. క్షయ నివారణకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. రోగి క్రమంగా మందులను వాడినట్లయితే వ్యాధి నయం అవుతుందన్నారు. క్షయ అంటువ్యాధి కావడంతో బాధితులు కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాలన్నారు. క్రమంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ పోతురాజు, పీహెచ్ఎన్ రాణి, ఎంఎల్‌హెచ్ పి.కుమారి, నాగమణి, హెచ్‌వి గోవింద్ పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుపై జీకేవీధి టిడిపి నాయకులు సంబరాలు

### వైసీపీ ప్రభుత్వానికి పతనం మొదలైంది : టిడిపి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్

గూడెంకొత్తవీధి, మార్చి 24, ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ గెలుపొందటంతో జీకేవీధి మండల తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు జరుపుకున్నారు. పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించటం శుభపరిణామమని ఇది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం అని అన్నారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని మొండి వైఖరిని మార్చుకొని రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని లేకుంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట నకిని కృష్ణ, టిడిపి మండల యువత అధ్యక్షుడు మర్రి కోటేశ్వరరావు, మాజీ జిల్లా మండలం ప్రధాన కార్యదర్శి ముక్కలి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు చెక్క నాగరాజు, వార్డు సభ్యులు శారద, టిడిపి నాయకులు అంపురంగి చంటిబాబు, అప్పన్న, మెట్టెడం బాలరాజు, వండలం రాధాకృష్ణ పాల్గొన్నారు.

## డా.జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణి

మోతుగూడెం/చింతూరు, మార్చి 24 ప్రభాతవార్త



చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో ఉన్న అల్లిన్ ఆయుర్వేద ప్రముఖ వైద్యులు డా. జమాల్ ఖాన్ రంజాన్ ఉపవాస పండుగ సందర్భంగా శుక్రవారం మండలంలోని 200 పేద ముస్లిం కుటుంబాల వారికి 25 కిలోల బియ్యం పంచదార కేజీ, గోధుమపిండి కేజీ, సేమ్యాలు కేజీ, పసుపు ఉప్పు కారం వంటి నిత్యావసర వస్తువులను అందజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ధనవంతులైన వారు తమ సంపదలోని నూటికి రెండు శాతం విధిగా జకాత్ పేరుతో తీసి ఆ డబ్బుతో పేద ముస్లింలకు రంజాన్ పండుగను సంతోషంగా నిర్వహించుకునేందుకు నిత్యవసర వస్తువులను పండగ పిండి వంటలను చేసుకునేందుకు వితరణగా అందజేస్తారు. దీనిలో భాగంగా జమాల్ ఖాన్ ప్రతి ఏడాది రంజాన్ నెలలో సుమారు 500 కుటుంబాల ముస్లిం పేదలకు రంజాన్‌తోఫాగా కిట్లను అందజేస్తున్నారు. ఒక్క కుటుంబానికి సుమారు రూ.2వేలు విలువైన బియ్యం సేమియా ఉప్పు పప్పులను అందజేస్తున్నారు. అంతేకాకుండా భర్తలను కోల్పోయిన వితంతువులకు ప్రత్యేకంగా ఫిత్ర పేరుతో ధన సహాయం చేస్తున్నారు. అందరిలాగానే అన్ని కుటుంబాల్లో పండుగ సంతోషం ఉండాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే ఒక మంచి ఆలోచన కలిగి ఉన్నది ఇస్లాం లక్ష్యం అని ఆయన తెలిపారు. ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఎస్కే సుబహాని పాల్గొన్నారు.

## చింతూరులో క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ

మోతుగూడెం/చింతూరు, మార్చి24, ప్రభాతవార్త



ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాని పురస్కరించుకొని చింతూరు ఉన్నత పాఠశాల నుండి పాఠశాల విద్యార్థులతో ర్యాలీకి చింతూరు సర్పంచ్ కారం కన్నారావు పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ చింతూరు జిల్లా ఉన్నత పాఠశాల నుండి మెడికల్ కాలనీ మీదుగా సి.పి.ఎం ఆఫీస్ చింతూరు మెయిన్ సెంటర్ మీదుగా డిప్యూటీ ఆఫీస్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కలిగే విధంగా క్షయ వ్యాధి లక్షణాలు వ్యాధి వ్యాపించిడానికి గల కారణాలు వీధులలో నినాదాలు ఇచ్చారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ టి.బి అంతం మన పంతం అనే నినాదంతో ప్రతీ ఒక్కరు టిబి వ్యాధిని అరికట్టడానికి కృషి చేయాలని తెలియ చేశారు. పిహెచ్‌సి తులసిపాక మెడికల్ ఆఫీసర్ డా.నికిల్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు జ్వరం ఆకలి మందగించడం అలసట బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉన్న వారిని క్షేత్ర స్థాయిలో ఏ ఎన్ఎం ఆశ కార్యకర్తలు వెంటనే గుర్తించి పి.హెచ్.సికి తీసుకుని వచ్చి తెమడ పరీక్ష చేయించి వెంటనే మందులు వాడించాలని తెలిపారు. రానుజనేయులు రామ్ ప్రసాద్ దారయ్య ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య ఉపాధ్యాయులు ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## 31న మూడవ విడత రుణమాఫీ కార్యక్రమం : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి మార్చి 24 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఈనెల31 వ తారీకున మూడవ విడత రుణమాఫీ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని గూడెంకొత్తవీధి మండల ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. మండలంలో 291 మహిళా సంఘాల గ్రూపులకు ఒక కోటి 16 లక్షల రూపాయలు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు, మహిళా సంఘాలు, పాత్రికేయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పోషణ పక్షోత్సవాలపై విద్యార్థులకు అవగాహన ర్యాలీ

మాడుగుల, మార్చి24 ప్రభాతవార్త



చోడవరం మండలం దామునాపల్లి గ్రామంలో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. రావికమతం సమగ్ర శిశు అభివృద్ధి పథకం చోడవరం అంగన్వాడి సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పోషణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్, గోపి శెట్టి వసుంధర నాగేశ్వరరావు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు మంచి ఆరోగ్యంగా ఉండాలని పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందిస్తుందనీ అన్నారు. గర్భిణులు, పిల్లలు, బాలింతలు, పోషక విలువల తో కూడిన పదార్థాలు తిని ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి అందరి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం చాలా సంతోషం అన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగన్వాడీ కార్యకర్త ఆర్ కామరాజు ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మశ్రీ చంద్రశేఖర్‌కు నక్కపల్లిలో స్వాగతం

### ఘనంగా సత్కారం.. డాక్టర్ అందరికి మార్గదర్శి : కోసూరి



నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

పద్మశ్రీ అవార్డు పొందిన తెలుగుతేజం కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు డా.చంద్రశేఖర్‌కు నక్కపల్లి పట్టణంలో బీజేపీ నాయకులు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకుని విశాఖ నుంచి స్వగ్రామమైన కాకినాడ వెళుతుండగా నక్కపల్లి వద్దకు వచ్చే సరికి మండల బీజేపీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఉపమాక వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ చంద్రశేఖర్‌కు పద్మశ్రీ రావడం ఉత్తర కోస్తా జిల్లా ప్రజలకు ఒక మంచి విశేషమని, అటువంటి వ్యక్తి సేవలు ఎంతోమందికి స్ఫూర్తి అన్నారు. కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా లక్షలాది మందికి కంటి చూపు అందించడమే కాకుండా తన సర్వస్వం ట్రస్టుకు అందజేసిన వ్యక్తిని ఈ సమాజం ఎన్నడూ మరచిపోదని కోసూరి శ్రీను అన్నారు. డాక్టర్ చంద్రశేఖర్‌ను ఈ విధంగా కలుసుకోవడం ఎంతో ఆనందరంగా ఉందని అందరికి ఆయన మార్గదర్శి అన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ చరిత్రలో నిలిచిపోయారని, అదే స్ఫూర్తితో ఈ సమాజం ముందుకు పోవాలన్నారు. డాక్టర్ చంద్రశేఖర్‌ను సన్మానించిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ నున్నా నూకేష్, తిరుపతి రామారావు, దార్ల శ్రీను, అప్పలరాజు, రాంబాబు, బాలంశివకృష్ణ, కోనేటి సురేంద్ర, కర్రి వాసు, చోడిపల్లి అప్పలరాజు, నక్కపల్లి మాజీ సర్పంచ్ మీసాల బాబులు, ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల అప్పారావు, మీగడ సత్యనారాయణ మూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ మూర్తి, అడ్డూరి భూషణం, పోలినాటి వీరబాబు, కోసూరి శ్రీను (సెల్ పాయింట్), గొర్ల శ్రీను, నున్నా కాశీ విశ్వనాథ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనువాసరావు ఆశీస్సులు అందించారు. శుక్రవారం ఉదయం మండలంలోని పెదఉప్పలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పినపాత్రుని గణేష్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదన్నారు. ఇప్పటినుండి చక్కని ప్రణాళికతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పదవతరగతి పరీక్షా విధానంపై మిగిలిన ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటి విభాగపు అధ్యక్షులను కలిసిన కొప్పిశెట్టి హరి



నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగపు అధ్యక్షులు పొన్నగంటి చైతన్యను అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు మర్యాదపూర్వకంగా శుక్రవారం విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో కలిశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కలిసిన కొప్పిశెట్టి హరిబాబు చైతన్యను, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు అంకంరెడ్డి నారాయణమూర్తిని ఘనంగా సత్కరించి, అనకాపల్లి జిల్లాకు సంబంధించిన విద్యార్థుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. హరితోపాటు ఉపమాక ఎంపిటిసి కొల్నాటి బుజ్జి, యెన్నెటి రాజులు ఉన్నారు.

## ప్రజా ప్రతినిధులు సహకరిస్తే పచ్చని పల్లెలను చూడగలం : డిపివో శిరీషా రాణి

నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త



ప్రతీ గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో గ్రామాల్లో ప్రజలను చైతన్య వంతులను చేస్తూ సంపూర్ణమైన ఆరోగ్యం పొందాలంటే పారిశుద్ధ్య నిర్మూనలలో భాగస్వామ్యులవ్వాలనేది గుర్తించాలని, ఆ విధంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని జిల్లా పంచాయితీలో అధికారి శిరీషారాణి సూచించారు. చెత్త నుంచి సంపదను ఏ విధంగా తయారు చేయవచ్చు అనేది జిల్లా స్థాయిలో శిక్షణ నిచ్చే నక్కపల్లి శిక్షణా కేంద్రం వద్ద ఎంపిక చేయబడిన కోటవురట్ల, నర్సీపట్నం, గొలు గొండ, నాతవరం, నక్కపల్లి మండలాలకు చెందిన సర్పంచ్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది రెండు రోజులు పాటు జిల్లా



కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి సారధ్యంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం ఎండివో దెందుకూరి సీతారామ రాజు ఆధ్వర్యంలో ఇవోపిఆర్డీ వెంకటనారాయణ పర్యవేక్షణలో నక్కపల్లి ఇవో పివిపి రాజశేఖర్ నేతృత్వంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని డిపివో శిరీషారాణి, డిఎల్‌పివో ఎస్ఎన్ఎన్ మూర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి, తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేయవచ్చు తద్వారా వచ్చే ఎరువులను ఏ మేరకు ఉపయోగించవచ్చు అనేది వివరించారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉంటున్నారని, తద్వారా రోడ్లపై చెత్తను వేసి అనారోగ్యాల పాలు చేస్తున్నారని, అది పూర్తిగా నిర్మూలన చేయాలని, ఆ విధంగా చైతన్య వంతులు చేయాలని సూచించారు. డిపివో శిరీషా రాణి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా గ్రామాల్లో పూర్తి స్థాయిలో నా ఇంటి ముందు, వీధుల్లో చెత్త ఉండకూడదు, చెత్త సం పద కేంద్రాలకు చేర్చాలనే ఆలోచన ప్రతీ ఒక్కరిలో రావాలని కోరారు. అలా చేసినప్పుడే రాష్ట్ర ప్రభు త్వం ఆశిస్తున్న ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ప్రతీ గ్రామం ఈ విషయంలో పోటీ పడాలన్నారు. నిర్లక్ష్యంగా ఏ ఒక్కరూ వ్యవహరించినా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు మజ్జి శ్రీను, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## డిపివో శిరీషా రాణి పనులు పరిశీలన



నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గ్రామంలో స్వామిత్రో కార్యక్రమంలో భాగంగా గ్రామమంతా జరుగుతున్న రీ సర్వేను జిల్లా పంచాయితీ అధికారి శిరీషారాణి శుక్రవారం పరిశీలించారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోపి ఆర్టీ వెంకట నారాయణలు ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి బచ్చులరాజు, వైకాపా మండల అధ్యక్షులు పొడగట్ల పాపారావులతో చర్చించారు. గ్రామంలో ఉన్న చెరువు సుందరీకరణ చేసిన విషయాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి నర్సింహరాజులు ఉన్నారు.



**రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషును విజయవాడ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించిన దృశ్యం... ఆయనతో పాటు ఉపమాక ఎంపిటిసి కొల్నాటి బుజ్జి ఉన్నారు. (నక్కపల్లి - ప్రభాతవార్త)**

## ప్రతీ ఒక్క ఓటరు ఆధార్ అనుసంధానం చేయాలి : ఆర్వో



నక్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

ప్రతీ ఒక్క ఓటరు ఆధార్ అనుసంధానం చేసుకున్నా రాలేదా అనేది తెలుసుకుని బిఎల్‌వోల ద్వారా అనుసంధానాలు చేసుకునే విధంగా సహకరించాలని పాయకరావుపేట నియోజకవర్గపు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సింహాచలం దేవస్థానం ఎస్‌డిసి రామలక్ష్మి సూచించారు. శుక్రవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నీరజ అధ్యక్షతన బిఎల్‌వోలు, వీఆర్వోలతో చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రత్యేక డ్రైవ్ అన్ని చోట్ల నిర్వహించి నూటికి నూరుశాతం పూర్తి చేయాలని ఆర్వో తెలిపారు. బిఎల్‌వోలు ఎవ్వరెవరికి కేటాయించిన ప్రాంతాల్లో సచివాలయ సిబ్బందిని అనుసంధానం చేసుకుని ఆధార్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. నక్కపల్లి మండలం వెనుకబడి ఉందని, ఒక్క రోజులో పూర్తి కావాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్షమించేది లేదని ఆర్వో రామలక్ష్మి హెచ్చరించారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏ క్షణమైనా జిల్లా కలెక్టర్ పరిశీలిస్తారని తెలిపారు. ఎన్నికల డిటి తాతాచార్యులు సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప, డిటి అశోక్, ఆర్ఐ శివలు ఉన్నారు.

## క్షయ నివారణపై అవగాహన కల్పించండి : ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ

పాడేరు, మార్చి 24,ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో ప్రాణాంతక అంటువ్యాధులలో ఒకటైన టి.బి వ్యాధి వల్ల వ్యక్తిగతంగా, ఆర్థికంగా, సామాజకంగా కలుగుతున్న దుష్పరిణామాలను ప్రజల్లో అవగాహన కల్పించడానికి, వినాసికారి టి.బి.ని అంతం చేయడానికి ప్రతీ సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ దినోత్సవం జరుగుతుందని అందులో భాగంగా శుక్రవారం టిబి అవగాహన ర్యాలీ స్థానిక అంబేద్కర్ కూడలి నుండి ఐటిడిఎ వరకు సాగిన ర్యాలీని శిక్షణ కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఐటిడిఎ సమావేశ మందిరమలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి గోపాల కృష్ణ క్షయ వ్యాధి నివారణ మందు కనుగున్న రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ, క్షయ వ్యాధిపట్ల నిరంతర అవగాహన కల్పించాలని, వారిని గుర్తించి సరైన చికిత్స అందించాలని సూచించారు. క్షయ వ్యాధి నుంచి స్వస్థత పొందిన పాత రోగులకు సన్మానము, బహుమతులు ఇవ్వటం జరిగింది. క్షయ నిర్మూలనే ధ్యేయంగా తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వటం జరిగింది. జాయింట్ కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జామాల్ భాషా, జిల్లా క్షయ నివారణ అధికారి డా.టి. విశ్వేశ్వరనాయుడు, జిల్లా మలేరియా అధికారి, జిల్లా విద్యా అధికారి షేక్ సలీం భాషా, జిల్లా ఆసుపత్రి వైద్యనిపుణులు డా.సర్వేశ్వర్, ఎన్‌జిఓ ప్రతినిధులు, వివిధ కార్పొరేట్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పోషణ పక్వాడ కార్యక్రమం

యలమంచిలి, మార్చి 24 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక మేజర్ పంచాయతీ గ్రామంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా బాలింతలు, కిషోర్ బాలికలకు పోషక ఆహారం లోపం రాకుండా చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల బాలింతలు కిషోర్ బాలికలకు వృద్ధి చెందుతుందని వివాహ వయస్సు కనీసం 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయకూడదని ఈ విషయంపై పెద్ద ప్రాతిపదిన అందరూ ఒక తాటిపై రావాలని ఆమె సూచించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ బేబీ వైసిపి ఎంపీటీసీ నాగిరెడ్డి అచ్చి నాయుడు వైసీపీ సీనియర్ నాయకులు కే రవి వి బంగారం కన్వీనర్లు భీమిలి రమణబాబు వై రమణ ఎంపీపీ స్కూల్ చైర్మన్ ఎం ప్రసాద్ జడ్పీటీ స్కూల్ చైర్మన్ డి రమణ రాజు కొప్పన బాబ్జి రాము గృహ సారుదులు వాలంటీర్లు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీపీ

రంపచోడవరం, మార్చి 24 ప్రభాతవార్త

రాబోయే పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ పదవ తరగతి స్టూడెంట్స్ అనే సరికొత్త కార్యక్రమానికి రంపచోడవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి శ్రీకారం చుట్టారు. శుక్రవారం ముసిరిమిల్లి ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తామని ఆమె అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆమె సొంత ఖర్చులతో పెన్నులు హాల్ టికెట్ కవర్స్, ఇస్తామని అన్నారు. టాప్ ర్యాంక్స్‌తో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు కూడా అందజేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తండా కుమారి ఎంపీటీసీ వంశీ కుంజం, ముచ్చట సాయిబాబా దొర, బచ్చల మంగమ్మ, ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు, ఎం.ఈ.ఓ కారం సత్యనారాయణ దొర, వైఎస్ఆర్సిపి నాయకులు బొబ్బ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ డి141 బిఎన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

మోతుగూడెం/ చింతూరు, మార్చి24 ప్రభాతవార్త

చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లిలో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధర్ ఆదేశాలు మేరకు శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపులో ఏడుగురాళ్లపల్లి పేగా, చుట్టుపక్క గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని బ్లడ్ టెస్ట్ లు నిర్వహించి 250 మందికి రోగులకు మందులు ఇచ్చారు. అలాగే పిల్లలకు ఆట వస్తువులు క్యాలిమ్ బోర్డ్ చెస్ వాలీబాల్ ఫుట్‌బాల్ తదితర సామాగ్రిని పంచారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ కమాండెంట్ ప్రశాంత్ ధర్, మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రజలకు సహాయపడటంలో సిఆర్పిఎఫ్ ఎప్పుడు ముందు ఉంటుందని ప్రజలు సహాయ సహకారాలు మంచిగా ఉన్నాయని ఇక ముందు కూడా గ్రామాలలోకి వెళ్లి మెడికల్ క్యాంపులు సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలు చేస్తామని తెలియజేశారు. సిఆర్పిఎఫ్ సెకండ్ హ్యాండ్ కమాండెంట్ శ్రీ కమల్ వీర్ యాదవ్ సిఆర్పిఎఫ్ ఎస్ఎంఒ డాక్టర్ కల్పన, ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ డాక్టర్ ప్రసన్న ఏడుగురాళ్లపల్లి సిఆర్పిఎఫ్ డి 141 ఓసి పసుపులేటి కాశయ్య, చింతూరు సీఐ అప్పల నాయుడు ఎస్సై శ్రీనివాసరావు సర్పంచులు సవలం సత్తిబాబు చంద్రయ్య, సిఆర్పిఎఫ్ సిబ్బంది మెడికల్ సిబ్బంది స్కూల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధుల స్పందన...

ఎటపాక, మార్చి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ లోని శ్రీరామ్ నగర్ కాలనీలోని మూడవ లైన్‌లో డ్రైనేజీ కాలువ చెత్త చెదారం చేరి డ్రైనేజీ నిండిపోవడంతో మురికినీరు పోవడానికి అవకాశం లేకపోవడంతో కాలనీ వాసులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్ళారు. దీంతో గ్రామపంచాయతీలోని సిబ్బంది తో నిండిపోయిన డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించి నీళ్లు పోయేటట్లు తగు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## టిడ్కో గృహ ప్రవేశానికి మోక్షం ఎప్పుడూ...?

### నర్సీపట్నం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, మార్చి 24 ప్రభాతవార్త


టిడ్కో గృహ ప్రవేశానికి మోక్షం ఎప్పుడని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉగాది నాటికి టిడ్కో గృహాలు ఇస్తా మని చెప్పి మోసం చేయడంపై శుక్రవారం సూర్య చంద్ర సాంప్రదాయ దుస్తులు ధరించి సత్యనారా యణ స్వామి చిత్రపటంతో పాటు గృహ ప్రవేశాలకు అవసరమైన సామగ్రిని చేత పట్టి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం. చేపట్టారు. శ్రీకన్య కూడలి నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయం చేరు కొని అక్కడ నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా గల రోడ్డుపై బైటా యించి నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలను ఉగాది నాటికే అప్పగిస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పి ఆ మాటను తప్పి మడమ తిప్పారన్నారు. ఇదిగో ఇస్తాం... అదిగో ఇస్తామని ప్రచారార్భాటం చేస్తున్నారే తప్పా లబ్ధిదారులకు ఇచ్చింది లేదన్నారు. ఇప్పటికే ఇళ్లకు సంబంధించిన రుణాల కోసం బ్యాంకర్లు లబ్ధిదారులను వేధించడం ప్రారంభించారు. ఇటు ఇంటి అద్దె కట్టుకోలేక, అటు బ్యాంక్ రుణాలు చెల్లించలేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నర్సీపట్నం మున్సిపాలిటీలో 2400 టిడ్కో గృహాలకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 600 మందికి అనర్హులుగా తేల్చారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగేళ్ల కాలంలో టిడ్కో గృహాలు అప్పగించకపోవడం. దారుణమన్నారు. తక్షణమే టిడ్కో గృహాలను లబ్ధి దారులకు అప్ప గించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు. రేగుబళ్ల శివ, తాత బాబు, సంతోష్ రమణబాబు, రామ శేఖర్, దొరబాబు, జీవి శ్రీను, శేషు, వెంకీ, చిరంజీవి, ఠాగూర్, ప్రసాద్, రమణ, బైన మురళీ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం

యలమంచిలి, మార్చి 24 ప్రభాతవార్త

యలమంచిలి పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం కార్యాలయ సమావేశంలో నిర్వహించినట్లు యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి తెలిపారు. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ రమకుమారి అధ్యక్షతన నిర్వహించబడుతుందని కౌన్సిలర్లు విధిగా హాజరు కావలసిందిగా కోరారు.

# యుద్ధాన్ని ఆపేందుకు స్పెయిన్ మధ్యవర్తిత్వాన్ని కోరనున్న చైనా



**బీజింగ్, మార్చి 24:** ఇటీవల రష్యాలో పర్యటించిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ యుద్ధాన్ని ఆపేందుకు తన శాంతి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌ను బీజింగ్ రావాల్సిందిగా ఆహ్వానించారు. రష్యా..ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిగా వ్యవహరించడానికి తమతోపాటు స్పెయిన్‌ను కూడా ముందుకు రావాలని చైనా కోరుతోంది. ఈ నేపథ్యంలోనే సాంచెజ్‌ను చైనా ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 30,31 తేదీల్లో సాంచెజ్ చైనాలో పర్యటించనున్నారు. ఈ యేడాది జులైలో రొటేషన్ పద్ధతిలో యూరోపియన్ యూనియన్ అధ్యక్ష స్థానాన్ని స్పెయిన్ స్వీకరించనున్నది. ఇప్పటికే యుద్ధం ఆపాలని పుతిన్‌కు జిన్‌పింగ్ సూచించారు. తన శాంతి ప్రణాళికను పుతిన్‌కు వివరించారు. అయితే, అందుకు నాటో దేశాలే అడ్డంకులు కల్పిస్తున్నాయని పుతిన్ ఆరోపిస్తున్నారు.

ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా యుద్ధం కొనసాగేందుకు కారణమవుతున్నాయని పుతిన్ విమర్శిస్తున్నారు.

# లోక్‌సభలో ఆర్థికబిల్లు ఆమోదం

## 27కు లోక్‌సభ వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 24:** కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆర్థిక బిల్లును కొన్ని సవరణలతో లోక్‌సభ ఆమోదించింది. ఎలాంటి చర్చలేకుండానే బిల్లును ఆమోదించడంతో ఈనెల 27వ తేదీకి సభ వాయిదా పడింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ క్రెడిట్‌కార్డులపై విదేశీ టూర్లకు చెల్లింపులు అన్న అంశం సరళీకృత జమల విధానం కింద ఆర్‌బిఐ పరిశీలనలో ఉందని, అయితే ఈ విదానం కింద పన్ను మూల వనరులనుంచే మినహాయించాలన్నది కూడా ఆర్‌బిఐ పరిశీలిస్తోందని లేనిపక్షంలో పన్ను ఎగవేతలకు ఆస్కారం ఉంటుందని మంత్రి తెలిపారు. రాయల్టీలపై పన్ను, సాంకేతికసేవలపై ఫీజులు ప్రవాసభారీయులకు ఇకపై పదినుంచి 20శాతానికి పెంచారు. బిల్లులోప్రధానంగా జిఎస్టఇ అప్పిలేట్‌ట్రిబ్యునల్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుకు నిర్ణయించారు. అంతేకాకుండా న్యూఢిల్లీలో ప్రిన్సిపల్ బెంచ్ ఏర్పాటుతోపాటు రాష్ట్రాల్లో బెంచ్‌లను ఏర్పాటుచేస్తారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు రిటైర్డ్ ఛీఫ్‌జస్టిస్‌లు ఈ అప్పిలేట్ ట్రిబ్యునళ్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. అలాగే ఫ్యూచర్స్ ఆప్షన్ల ట్రేడింగ్‌లో అనవసర అధిక ట్రేడింగ్, నిరోధించేందుకు ప్రతిపాదించింది. మార్కెట్లు అనిశ్చిత స్థితిలో ఉన్నపుడు ట్రేడర్లు సహజంగానే పన్ను చెల్లింపులు తగ్గింపుకోసం దారులు వెదుకుతారు. దీనికోసం సెక్యూరిటీ లావాదేవీల పన్నును పెంచేందుకు నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వానికి రాబడులుపెరగడంతోపాటు ఫ్యూచర్స్ ఆప్షన్లలో అక్రమాలకు కళ్లెంవేసేందుకు ఎస్‌టిటిని పెంచాలని నిర్ణయించింది.




డెట్‌మ్యూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు 35శాతం ఈక్విటీ షేర్లు దేశీయ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే వాటికి కూడా పన్ను వర్తిస్తుందని అంచనా అయితే ప్రస్తుతం ప్రభుత్వం దీర్ఘ కాలిక పన్ను ప్రయోజనాలను రద్దుచేసింది. అలాగే వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి సెక్యూరిటీల లావాదేవీలపన్నును పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 0.017గా ఉన్న ఈ పన్న ఇపుడు 0.021శాతంగా ఉంటుందనిఅంచనా. అలాగే అంతకుముందు ఫ్యూచర్స్‌లో 0.0125శాతంగా ఉన్న సుంకాలను ఇపుడు 0.01శాతానికి చేర్చింది.

# ఏ దేశంలోనైనా పుతిన్‌ను అరెస్ట్ చేస్తే

## ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తాం : రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 24:** అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసిసి) జారీ చేసిన వారెంట్‌తో ఏ దేశమైనా తమ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అరెస్ట్ చేసేందుకు యత్నిస్తే, ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తామని నాటో దేశాలనుద్దేశిస్తూ రష్యా హెచ్చరించింది. నాటోలోని 30 సభ్య దేశాల్లో అమెరికా కూడా ఒకటన్నది గమనార్హం. తమ



దేశంలోకి అడుగు పెడితే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అరెస్ట్ చేస్తామని ఇటీవల జర్మనీ మంత్రి ఒకరు ప్రకటించిన నేపథ్యంలో రష్యా భద్రతా మండలి ఉపకార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ ఈ హెచ్చరిక చేశారు. ‘పుతిన్‌ను అరెస్ట్ చేయాలన్న ఊహ ఎప్పటికీ నిజం కాదు. ఒవేళ వాస్తవమైందనే అనుకుందాం..ఉదాహరణకు పుతిన్ జర్మనీ వెళ్లారు. అక్కడ అరెస్ట్ చేశారనుకుందాం. అది రష్యా సమాఖ్యపై యుద్ధం ప్రకటించడమే. తక్షణమే మా క్షిపణులు, మిగతా ఆయుధాలన్నీ జర్మనీ ఛాన్సలర్ కార్యాలయంవైపు దూసుకుపోతాయ్ఞి అని మెద్వెదేవ్ హెచ్చరించారు. ప్రపంచానికి అణుముప్పు తప్పిపోయిందా..? అన్న ప్రశ్నకు..ఎక్కడా తగ్గలేదు. ఉక్రెయిన్‌కు వాళ్లు(నాటో దేశాలు) ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ ముప్పు తీవ్రమవుతూనే ఉంటుంద్ఞి అని మెద్వెదేవ్ అన్నారు. ఉక్రెయిన్‌కు రానున్న 12 నెలల్లో 10 లక్షల రౌండ్ల ఆర్టిలరీ ఆయుధాలను పంపాలన్న ప్రతిపాదనకు యూరోపియన్ యూనియన్(ఇయు) ఆమోదం తెలిపింది. ఇది రష్యాకు మరింత ఆగ్రహం తెప్పించింది.

# భవిష్యత్‌లో రేడియో ధార్మిక సునామీ సరికొత్త ఉపద్రవాన్ని సృష్టించిన కిమ్ జోంగ్

**ప్యాంగ్యాంగ్, మార్చి 24:** ఆధునిక నియంతగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, మరో సరికొత్త ఉపద్రవానికి కారణమయ్యారు. ఇప్పటికే వరుసగా



అణ్వాయుధాలను పరీక్షిస్తూ పొరుగునే ఉన్న దక్షిణ కొరియా, జపాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఆయన, ఇక కొత్తగా మరో సంచలనానికి తెరతీశారు. ఎప్పటికైనా మానవాళికి ప్రమాదకరంగా పరిణమించే అణ్వస్త్రాలను సృష్టించారు. అణ్వాయుధ పరీక్షలపై అగ్రరాజ్యం అమెరికా ఆంక్షలను విధించినప్పటికీ, ఉత్తరకొరియా ఏ మాత్రం వాటిని లెక్కచేయట్లేదు. ఇప్పటి వరకు సముద్రాల్లో సంభవించే పెను భూకంపాల వల్ల ఏర్పడే సునామీని చూశాం. తాజాగా కృత్రిమ సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు, అణ్వాయుధాలను తయారు చేసింది ఉత్తరకొరియా. అది కూడా రేడియో ధార్మిక శక్తి గత సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు కావడం ప్రాధ్యాతను సంతరించుకుంది. దీన్ని ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించింది కూడా. కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ పరీక్షలను పర్యవేక్షించారు. పరీక్ష సమయంలో ఈ అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ 80 నుంచి 150 మీటర్ల లోతులో సంచరించింది. 59 గంటలకుపైగా నీటి అడుగున ప్రయాణించింది. నిర్దేశిత గడువు ముగిసిన అనంతరం ఈ డ్రోన్ ఉత్తరకొరియా తూర్పు తీరంలో గల హంగ్యాంగ్ సమీపంలో సముద్ర జలాల్లో పేలిపోయింది. శత్రుదేశాలకు చెందిన యుద్ధనౌకలు, ఓడరేవులను రేడియో ధార్మిక సునామీలను సృష్టించడం ద్వారా నాశనం చేసే సామర్థ్యాలు గల న్యూక్లియర్ డ్రోన్లను ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించినట్లు నివేదిక తెలిపింది.

అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ పరీక్షలను కిమ్ జోంగ్ స్వయంగా పర్యవేక్షించినట్లు స్పష్టం చేసింది. ఆ సమయంలో ఆయన కుమార్తె కూడా అక్కడే ఉన్నట్లు పేర్కొంది.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ అయిన అజయ్ బంగాకు కరోనా

**న్యూఢిల్లీ, మార్చి 2:** ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి అమెరికా నామినేట్ చేసిన భారత సంతతి వ్యక్తి అజయ్ బంగాకు కరోనా సోకింది. దీంతో రెండు రోజుల భారత పర్యటనలో ఆయన కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. ప్రస్తుతం ఆయన క్వారంటైన్‌లో ఉన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ కావాల్సి ఉంది. కొవిడ్ కారణంగా ఇప్పుడు అవన్నీ రద్దు కానున్నాయి. రోజువారీ పరీక్షల్లో భాగంగా అజయ్ బంగాకు కరోనా నిర్థారణ పరీక్షలు చేయగా, కొవిడ్ సోకినట్లు నిర్ధారణ అయిందని అమెరికా ట్రెజరీ విభాగం ప్రకటించింది. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవని పేర్కొంది. కానీ నిబంధనల్లో భాగంగా ఒక్కరే క్వారంటైన్‌కు వెళ్లారని తెలిపింది. తన అభ్యర్థిత్వానికి మద్దతు కూడగట్టడం కోసం బంగా గత మూడు వారాలుగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన మార్చి 23, 24 తేదీల్లో భారత్‌లో పర్యటించాల్సి ఉండే. ఈ రెండు రోజుల పర్యటనలో భారత అభివృద్ధి, ప్రపంచ బ్యాంకు పాత్ర, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సవాళ్ల వంటి అంశాలపై బంగా ఇక్కడి నాయకులతో చర్చిస్తారని యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గతంలో ప్రకటించింది.

# రేపు షార్ నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 24 ప్రభాతవార్త** శ్రీహరికోటలో ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి శనివారం ఉదయం 8:30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 24 గంటల కౌంట్‌డౌన్ తర్వాత ఆదివారం

**- కమర్షియల్ లాభాల కోసం మరిన్ని ప్రయోగాలకు ఊతం**

**- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు**

ఉదయం 9 గంటలకు ఈ భారత బాహుబలి రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా షార్‌లో శాస్త్రవేత్తలు, ఇస్రో పెద్దలు ఎంఆర్‌ఆర్, ఎల్‌ఎబి సమావేశాలను నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లే ప్రయోగ సమయాన్ని ఈ నెల 26న ఉదయం 9 గంటలకు నిర్థారించారు. ఈ రాకెట్ యుకెకి చెందిన 36 ఉపగ్రహాలను 1182 సెకన్ల వ్యవధిలో అంతరిక్షంలోని కక్ష్యలో విడిచి పెట్టాల్సి ఉంది. భూమికి 450 కిలో మీటర్ల దూరంలోని సర్కు లర్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాలు ప్రవేశించిన తర్వాత ఇస్రో ఏర్పాటు చేసుకున్న భూకేంద్రాలకు సమాచారం అందుతుంది.



ఇటువంటి ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న కూడా జరిగి ఉంది. అయితే ప్రస్తుత రాకెట్ ఎల్‌విఎం3 విజయవంతమైన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాలు మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం వైపు దృష్టి మరల్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ము తున్నారు. గతంలో జిఎస్ఎల్‌వి మార్క్3గా పిలవబడిన ఈ భారీ బాహుబలి రాకెట్ ప్రస్తుతం ఎల్‌విఎం3గా పేరుపొందింది. ఆదివారం జరిగే రాకెట్ ఎల్‌విఎం3 - ఎం3 అనే పేరుతో వన్‌వెబ్ ఇండియా- 2 మిషన్‌గా శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ మిషన్‌ను విజయవంతం చేసేందుకు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, యుకె శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ ప్రతినిధులు సైతం షార్‌లోనే ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ ఈ తరహాలో రూపొందించిన 6వది కాగా, ఇందులో ప్రయోగిస్తున్న 36 ఉపగ్రహాల బరువు ఏకంగా 5805 కిలోలుగా ఉంది.

# 2025 వరకెల్లా దేశంలో క్షయవ్యాధి నిర్మూలన :వన్ వరల్డ్ టిబి సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**వారణాసి, మార్చి 24:** క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటంలో భారతదేశం ‘వసుధైక కుటుంబ్ఞ అన్న భావనతో పని చేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దేశంలో 2025 వరకెల్లా క్షయవ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన్ వన్ వరల్డ్ టిబి సమ్మిట్ఞ్‌లో ప్రధాని ప్రసంగించారు. ప్రపంచ క్షయవ్యాధి దినం సందర్భంగా ఈ సదస్సు జరిగింది. క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటానికి భారత్‌లోని శక్తిమంతమైన ఔషధ పరిశ్రమ గొప్ప బలమని ప్రధాని అన్నారు. ఈ వ్యాధిని నిరోధించే ఔషధాల్లో 80 శాతం భారత్‌లోనే తయారవుతున్నాయని ప్రధాని గుర్తు చేశారు. మన దేశంలో జరిగే ప్రతి నూతన ఆవిష్కరణ యావత్ ప్రపంచానికి మేలు చేయాలన్నది తన ఆకాంక్ష అని ప్రధాని అన్నారు. క్షయవ్యాధిని 2030నాటికి నిర్మూలించాలని ప్రపంచం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, ఈ వ్యాధిని 2025 వరకెల్లా తుదముట్టించాలన్నది భారత దేశ లక్ష్యమని ప్రధాని తెలిపారు. ఈ వ్యాధిపై పోరాటాన్ని 2014 నుంచి సరికొత్త ఆలోచనతో ప్రారంభించామని ప్రధాని తెలిపారు. క్షయవ్యాధి నిర్మూలన కోసం ప్రజల భాగస్వామ్యానికి పిలుపునివ్వగా అనూహ్య స్పందన లభించిందని ప్రధాని పేర్కొన్నారు. 10 లక్షలమంది టీబి రోగుల్ని సాధారణ పౌరులు దత్తత తీసుకున్నారని ప్రధాని తెలిపారు. టిబి రహిత భారత్ పేరుతో ఇచ్చిన ఆ పిలుపుతో 10, 12 యేళ్ల చిన్నారులు కూడా భాగస్వాములయ్యారని ప్రధాని తెలిపారు. 2018 నుంచి దాదాపు రూ.2000 కోట్లు నేరుగా టిబి బాధితుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు.75 లక్షలమంది బాధితులకు లబ్ధి చేకూరిందన్నారు.

# రూ.45లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సుమారు రూ.45,03,097 కోట్ల బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. అదానీ గ్రూప్ కంపెనీల వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్న విపక్షాలు తమ ఆందోళనను కొనసాగిస్తుండగానే బడ్జెట్ అంశాన్ని సభ చేపట్టింది. అంతకుముందు లోక్‌సభ రెండు మార్లు వాయిదా పడింది. తర్వాత సభాపతి ఓం బిర్లా ప్రభుత్వ వ్యయ ప్రణాళికపై విపక్షాలిచ్చిన కోత తీర్మానాన్ని చేపట్టగా సభ మూజువాణి ఓటుతో తిరస్కరించింది. అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023,24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యయ అంచనాలు, వినియోగ బిల్లులను చర్చ కోసం ప్రతిపాదించారు. ఆ తర్వాత సభాపతి వాటిపై ఓటింగ్ జరిపారు. విపక్ష పార్టీల సభ్యులు సభా మధ్యలోకి వెళ్లి నినాదాలు కొనసాగిస్తుండగానే అధికార పక్షం బిల్లులలన్నింటికీ ఆమోదం తెలిపింది. వార్షిక బడ్జెట్‌కు 2,3 వంతు మంది సభ్యుల మద్దతు లభించినట్లయింది. ఆ



సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా సభలో ఉన్నారు. బడ్జెట్ ఆమోదం ప్రక్రియ 12 నిమిషాల్లో ముగిసింది. లోక్‌సభ కార్యకలాపాలకు వరుసగా అంతరాయం కలగడంతో చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించినట్లయింది. బడ్జెట్ సంబంధిత బిల్లులన్నీ కూడా రాజ్యసభకు బదిలీ కానున్నాయి. చర్చించిన అనంతరం వీటికి ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండా ఆమోదించడం లేదా లోక్‌సభకు తిప్పిపంపించడం మాత్రమే ఎగువసభ చేయగలదు. బ్రిటన్ పర్యటనలో భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలకు గాను రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి, అదానీ కంపెనీలపై సంయుక్త పార ్లమెంటరీ కమితో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల సభ్యుల పోటాపోటీ నినాదాల మధ్య రాజ్యసభ ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకుండానే వాయిదాపడింది. ఎగువ సభ రెండు సార్లు సమావేశమైనా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సభను వాయిదా వేశారు. అదానీ గ్రూప్ కంపెనీలపై జెపిసితో దర్యాప్తు జరిపించాలని కోరుతూ పలు ప్రతిపక్ష పార్టీల ఎంపిలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంట్ హౌస్ ఒకటో నెంబర్ గేటు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వం వహించారు. జెపిసిని నియమించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని విపక్ష నేతలు ప్రకటించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1249, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,00,667

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1249 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,00,667కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,61,922 మంది కోలుకోగా 7927మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,818కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,677కి చేరగా,79,90,630 మంది వరకు కోలుకున్నారు. 1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,061కి చేరింది.అందులో 67,59,374మంది కోలుకున్నారు. 71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,853కి చేరింది.అందులో 40,34,902 మంది కోలుకున్నారు. 40,320మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,925కి చేరింది.అందులో 35,57,358 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకు 14 విపక్ష పార్టీలు

**న్యూఢిల్లీ, మార్చి 24:** రాజకీయ కుట్రలో భాగంగా సిబిఐ, ఇడి వంటి సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తున్న విపక్షాలు తాజాగా ఈ విషయంపై మూకుమ్మడిగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల వివక్షపూరిత వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో 14 రాజకీయ పార్టీలు శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలు, కేవలం బిజెపి ప్రత్యర్థులనే లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఈ పిటిషన్‌లో విపక్షాలు ఆరోపించాయి. ఒకవేళ సిబిఐ, ఇడి కేసులు ఎదుర్కొంటున్న నేతలు బిజెపిలో చేరితే, ఆ తర్వాత వారిపై ఉన్నకేసులు ముగిసి పోతున్నాయని దుయ్యబట్టాయి. 95 శాతం కేసులు ప్రతిపక్షాలపైనే. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్తు సంస్థలు పాటిస్తున్న మార్గదృకాలు ఏమిటీ? అని విపక్ష పార్టీలు ఈ పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్ సహా, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జనతా దళ్ యునైటెడ్ భారత్ రాష్ట్ర సమితి, రాష్ట్రీయ జనతా దళ్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన, నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, డిఎంకె పార్టీలు సంయుక్తంగా ఈ పిటిషన్ దాఖలు చేశాయి. మరోవైపు విపక్షాల ఆరోపణలను బిజెపి తోసిపుచ్చింది. దర్యాప్తు ఏజెన్సీలు స్వతంత్రంగానే పనిచేస్తున్నాయని మరోసారి స్పష్టం చేసింది.



# ప్రపంచదేశాల్లో 68.30 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు 68.24 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 24:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతున్నాయి. రోజురోజుకూ రకరకాల వేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా తోడవుతుండటంతో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లోశుక్రవారం నాటికి 68.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.24 లక్షలమందిచనిపోయారు. మరో 40,087 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.61 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.74 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లవరకూ నమోదుకాగా మరో 28.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.82 కోట్లమందికి కరోనాసోకి 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,779 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,030 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 26,570 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,051 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# లండన్‌లో ఖలిస్థానీ అనుకూలవాదుల దుశ్చర్య: కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఖలిస్థానీ అనుకూల వాదులు లండన్‌లోని భారత్ హైకమిషన్ భవనంపై ఎగురవేసిన జాతీయ జెండాను కిందికి దింపి దుశ్చర్యకు తెగబడిన ఘటన తీవ్ర దుమారానికి దారితీసింది. దీనిపై శుక్రవారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. హై కమిషన్ వద్ద జరిగిన ఘటనపై విదేశీ మంత్రిత్వ శాఖ నుంచి నివేదిక అందిన నేపథ్యంలో దానిపై చర్యలు తీసుకోవాలని హోం శాఖ ఢిల్లీ పోలీసుల్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే వారు కేసు నమోదు చేశారు. ఖలిస్థాన్ సానుభూతిపరుడు, ‘వారిస్ పంజాబ్ దే’ నాయకుడు అమృత్‌పాల్ సింగ్ అరెస్టుకు భారత్‌లో ముమ్మర యత్నాలు సాగుతున్న సమయంలో పలుదేశాల్లో ఖలిస్థాన్ అనుకూలురు భారత వ్యతిరేక చర్యలకు పూనుకున్నారు. ఆదివారం బ్రిటన్ రాజధాని లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద గల త్రివర్ణ పతాకాన్ని దించేయగా, అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై ఏకంగా దాడికే దిగారు. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో పార్లమెంటు ముందూ పెద్దఎత్తున నిరసన నిర్వహించారు.



లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద దుశ్చర్య నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. విధ్వంసానికి దిగిన వారలో ఓ అనుమానిత వ్యక్తిని స్కాట్లాండ్ యార్డ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రాహుల్‌పై వేటు, ఇది చీకటి రోజు

## విపక్షాల ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 24:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారి తీసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని పలువురు విపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చీకటి రోజు అని, ప్రజాస్వామ్యం మరింత పతనమైందంటూ ట్విటర్ వేదికగా మోడీ సర్కారును దుయ్యబడుతున్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంపై భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటువేయడం మోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగ సంస్థల్ని దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటును సైతం తన హేయమైన చర్యల కోసం మోడీ సర్కార్ వినియోగించుకోవడం గర్హనీయం. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురించింది. మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోతోంది. ప్రతిపక్ష నేతను వేధించడం పరిపాటిగా మారింది. నేరస్తులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారు. పార్టీల మధ్య ఉండే వైరుధ్యాలకు ఇది సందర్భం కాదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలి. బిజెపి దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలి అని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. రాహుల్‌గాంధీని లోక్‌సభ నుంచి అనర్హత వేటు వేయడం విస్మయం కలిగిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, యావత్ దేశాన్ని భయాందోళనలనకు గురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అహంకారంతో వ్యవహరిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా 130 కోట్ల మంది ప్రజలు ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాహుల్‌పై అనర్హత వేటు అనేది రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టించడమే.


**యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ**

**యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖలో యువజనులు-20 (Y20) కి సంబంధించి కన్సల్టెంట్ అద్దె ప్రాతిపదికన/నియామకం**

భారత ప్రభుత్వ యూత్ ఎఫైర్స్ మరియు స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ఈ క్రింది వాటికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

| క్ర. సం. | ఉద్యోగం | ఖాళీలు | వయోపరిమితి (అంతకంటే ఎక్కువ కాని) | కాలం |
|---|---|---|---|---|
| 1 | కన్సల్టెంట్ (Y20) | 3 | 32 | కాంట్రాక్చుయల్ బేసిస్‌పై 2024 ఫిబ్రవరి వరకు ఇండియా యొక్క G-20 ప్రెసిడెన్సీ కొరకు |

అర్హతా ప్రమాణాలు, పని యొక్క పరిధి, ప్రతిఫల చెల్లింపులు సంబంధిత మొదలగు వివరాలకు యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ యొక్క వెబ్‌సైట్ ఈ విధంగా ఉన్న url: https://yas.nic.in దయచేసి దర్శించండి. ఆసక్తి గల అభ్యర్థులు సెలక్షన్ కమిటీ ఎదుట వాక్-ఇన్-ఇంటర్వ్యూకు హాజరు కావలసి ఉంది. మంత్రిత్వం యొక్క వెబ్‌సైట్‌లో ఇంటర్వ్యూ స్థలం మరియు తేదీ ప్రకటించబడతాయి.

CBC 47101/11/0002/2223



# ఏ జీవిగా జన్మించినా నవ్వించే వరమివ్వమని దేవుణ్ణి కోరుకుంటా

2023 నూతన తెలుగు సంవత్సరం శోభకృత్ ఉగాది సందర్భంగా ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు... ఎఫ్ఎన్‌సిసి స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందను ఘనంగా సత్కరించారు.. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య

## 'హాస్యబ్రహ్మ' బ్రహ్మానందం

అతిథులుగా పాల్గొన్నారు.. తొలుత ఎఫ్ఎన్‌సిసి అధ్యక్షుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్,కమిటీ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈసందర్భంగా బ్రహ్మానందను శాలువా,గజమాలతో సత్కరించారు.. ఈసందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ, ఇవాళ జరిగిన సన్మానంతో హృదయం మొత్తం సంతోషంతో నిండిపోతే... నోరు మూగబోతుంది.. అనే సామెత గుర్తుకొస్తుందన్నారు .ఒక కళాకారుడు రంగస్థలంపై ఎపుడూ అబద్ధాలు చెప్పకూడదని, అంతకు మించిన దుర్మార్గం ఇంకోటి ఉండదన్నారు. నాకు జరిగిన సన్మానం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ఈ వేదిక నుంచి మనస్ఫూర్తిగా చెబుతున్నానని అన్నారు. ఇంత భారీగా ఈ కార్యక్రమం ఉంటుందని అస్సలు అనుకోలేదన్నారు. మన పండగలు పూర్వాపరాలు, హిందువుల సంస్కృతుల గొప్పతనాన్ని తెలియజేస్తూ కళాకారులు చేసిన నృత్యప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు.. ఇన్ని కోట్ల మందిని నవ్వించటం నేను పూర్వజన్మలో చేసుకున్న సుకృతం అన్నారు. అందరూ మోక్షం కోరుకుంటారని, అంటే జన్మరాహిత్యం, మరో జన్మ ఉండకూడదు అని. కానీ నేను దేవుడ్ని మోక్షం వద్దు. మళ్లీ మళ్లీ జన్మించాలని, ఆ జన్మల్లో నేను ఏ



జీవిగా పుట్టినా సరే నా తోటి జీవులను న్వించే వరం ప్రసాదించమని కోరుకుంటాను అన్నారు. ఉత్తేజ్ రాసిన సన్మానపత్రం చాలా గంభీరంగా ఉందన్నారు. నా హృదయాన్ని తాకిందన్నారు. ఇంతమంది మహామహుల మధ్య గడిపిన ఈ క్షణాలు నాకు ఎప్పటికీ మర్చిపోలేని తీపిగుర్తు అన్నారు.. నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. మంత్రి తలసాని మాట్లాడుతూ, గిన్నిస్ బుక్ రికార్డు సాధించి కోట్లాది ప్రేక్షకుల హృదయాల్లో బ్రహ్మానందంగారు స్థానం సంపాదించుకున్నారని అన్నారు.. బ్రహ్మానందంగారు మన తెలుగు చిత్ర పరిశ్రమకు చెందినవారు కావటం మనందరికీ గర్వకారణం అన్నారు.. త్రివిక్రమ్ మాట్లాడుతూ, మనకు భౌతికంగా కన్పించే బ్రహ్మానందంవేరు, మానసికంగా శిఖరాగ్రానికి చేరిన బ్రహ్మానందం వేరని అన్నారు. ఆయన చాలా లోతైన వ్యక్తి అన్నారు.. ఎంతో విజ్ఞానం ఉన్న ఉత్తములు అన్నారు.. మానసికంగా ఆయన స్థాయి నుంచి ఎన్నో మెట్లు దిగి ఈ కమెడియన్ పాత్రను పోషిస్తున్నారని అన్నారు. తుమ్మల రంగారావు, ముళ్లపూడి మోహన్, పి.రాజశేఖరరెడ్డి, కాజా సూర్యనారాయణ, వివిఎస్ఎస్ పెద్దిరాజు, తమ్మారెడ్డి భరద్వాజ, మురళీమోహన్ రావు, శైలజ జుజాల, బాలరాజ్, ఎ.గోపాల్‌రావు, ఏడిద రాజా, వడ్లపట్ల మోహన్,సామ ఇంద్రపాల్‌రెడ్డి, సిహెచ్ వరప్రసాదరావు, సురేష్ కొండేటి, వైవిఎస్ చౌదరి, వేణురాజు, చాముండేశ్వరీనాథ్, ప్రణీత్ గ్రూప్ చైర్మన్ నరేంద్ర, రాహుల్ సిప్లిగంజ్, నటుడు కృష్ణుడు, హైపర్ ఆది, శివారెడ్డి, డాక్టర్ కెవిఆర్ , ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, నటి రాగిణి, వందేమాతరం శ్రీనివాస్, ఎఫ్ఎన్‌సిసి పర్చేజ్ కమిటీ చైర్మన్ శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఏజెంట్' నుంచి 'ఏందే..ఏందే' పాట

యంగ్ అండ్ డైనమిక్ హీరోఅఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ కాంబినేషన్ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'.. ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. భారీస్థాయిలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. హిప్ హాఫ్ తమిళ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో ఫస్ట్ సింగిల్ మళ్లీ మళ్లీ పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. శుక్రవారం ఈచిత్రం నుంచి 'ఏందే ..ఏందే' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు.ఈ పాట లవ్లీగా రొమాంటిక్‌గా ఉంది.. ఆస్కార్ విజేత చంద్రబోస్ ఈపాటను రాశారు.. తెలంగాణ నుడికారం ఉట్టిపడేట్టు రాసిన పదాలు అద్భుతమైన సొగసును తీసుకొచ్చాయి.. అఖిల్ ఈ పాటలోన కూల్ అండ్ స్టైలిష్‌గా కన్పిం చారు. అఖిల్ , సాక్షివైద్య కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది..అందమైన విదేశీ లొకేషన్స్‌లో రూపొంది చాలా వండర్‌గాఉంది.. ఈచిత్రం మమ్ముట్టి కీలకపాత్రలోకన్పించనున్నారు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## నందమూరి కళ్యాణ్‌రామ్‌కు ఉత్తమ నటుడిగా ఉగాది పురస్కారం

మహాపురుషుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆరాధ్య దైవం ..తాతగారిలాంటి వారితో నన్ను పోల్చవద్దు..ఆయన స్థాయిని నేను చేరుకోలేను..అని ఎన్టీఆర్ మనుమడు, నందమూరి హరికృష్ణ కుమారుడు నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అన్నారు.. శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో25వ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం చెన్నై మ్యూజిక్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.. కళ్యాణ్‌రామ్, హాస్యనటుడు ఆలీ, డివివి దానయ్య, తదితరులు పాల్గొన్నారు.. సంస్థ వ్యవస్థాపకుడు బేతిరెడ్డి శ్రీనివాస్ స్వాగతం పలికారు.. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్



నరసింహన్ పాల్గొన్నారు.. విశిష్ట అతితులుగా ప్రముఖ గాయని పి.సుశీల, నిర్మాత మైత్రి రవి శంకర్, వ్యాపారవేత్త ముప్వా పద్మయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత బాపుబొమ్మ పురస్కారాన్ని నటీమణి ఈశ్వరీరావు, బాపూరమణల పురస్కారాన్ని సినీ దర్శకుడు హన రాఘవపూడి, మహిళా రత్న పురస్కారాన్ని వైద్యరంగానికి చెందిన స్వర్ణలత, నృత్యకారిణి మేనకా పిపి బోరా అందుకున్నారు... ఉత్తమ నటుడి అవార్డును బింబిసార చిత్రానికిగానూ నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అందుకున్నారు.. ఉత్తమ నటి అవార్డును నటీమణి సమంత తరపున ఆమె బంధువులు అందుకున్నారు. ఉత్తమచిత్ర అవార్డును బింబిసార ప్రతినిధులు అందుకున్నారు. లతా మంగేష్కర్ పురస్కారాన్ని శ్రీలేఖ, విఎస్ఆర్ స్వామి పురస్కారాన్నా సినిమాటోగ్రాఫర్ వంశీ పచ్చిపులుసు స్వీకరించారు. ప్రముఖ వ్యాపారవేత్త వల్లేపల్లి శశికాంత్, సుభాష్‌చంద్రబోస్ విశిష్ట అవార్డులు, ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ ప్రధాన నిర్వాహకులు రమేష్ జీవిత సాఫల్యపురస్కారాన్ని అందుకున్నారు..

## 'ఏందిరా ఈ పంచాయతీ'



సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు. రా అండ్‌రస్టిక్ కంటెంట్‌తో వచ్చే సినిమాలకు ఇపుడు ఫుల్ డిమాండ్ ఉంది.. ప్రస్తుతం మేకర్లంతా కూడ తమత మూలాల్లోకి వెళ్లి కథలు రాసుకుంటున్నారు. గ్రామీణ వాతావరణాన్ని తెరపైచూపించేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.. ఆడియెన్స్ సైతం అలాంటి సినిమాలను ఆదరిస్తున్నారు. కమర్షియల్‌గా విజయాన్ని కూడ అందిస్తున్నారు.. ఈ క్రమంలోనే 'ఏందిరా ఈ పంచాయతీ' అనే సినిమా రాబోతోంది.. ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్.ఎం నిర్మిస్తున్నారు. ఈ మూవీతో గంగాధర్.టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రంతో భరత్, విషికా లక్ష్మణ్‌లు హీరోహీరోయిన్లుగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా ఈమూవీ టైటిల్ లోగో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ టైటిల్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. ఊరి వాతావరణం, అందులో ఉండే గొడవలు, రకరకాల మనుషుల గురించి ప్రతీకంగా చూపించినట్టు అన్పిస్తోంది.. కత్తెర, కోడి, బోరింగ్, తాటి చెట్లు, మనుషులు పరిగెత్తటం , వంటివి టైటిల్ పోస్టర్‌లో కన్పిస్తున్నాయి. అంటే ఒక ఊళ్లో ఉండే సహజమైన వాతావరణాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నట్టు తెలుస్తోంది.. కాశీ విశ్వనాథ్, తోటపల్లి మధు, రవి వర్మ, ప్రేమ్‌సాగర్, సమీర్,విజయ్, చిత్తూరు కుర్రాడు తేజ తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఈవెంట్‌లుక్: తాజాగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కార్యక్రమంలో సౌత్‌స్టార్ భామ హనీ రోస్

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా రాబోతోంది. ఈసందర్భంగా కథ, డైలాగులు అందించిన రచయిత శ్రీకాంత్ విస్సా మీడియాతో మాట్లాడారు..



## అదే అంతిమ లక్ష్యం

**ఎక్కువగా రవితేజ సినిమాలకే పనిచేస్తుంటారు.. ఆ కిటుకు ఏంటి?**

కిటుకు లేదండి.. మా వేవ్ లెంగ్త్ మ్యాచ్ అవుతుందని అనుకుంటా.. నేను చెప్పే కథ ఆయనకునచ్చుతుంది.. ఇక టైగర్ నాగేశ్వరరావు విషయానికొస్తే..రవితేజగారు ప్రాజెక్టులోకి రాకముందే దర్శకుడు వంశీతో కలిసి ఈ ప్రాజెక్టుకు పనిచేస్తున్నాను.. దానికి నేను మాటల రచయితను.. అంతకు ముందు ఖిలాడి చిత్రంతో రవితేజగారితో కలిసిపనిచేశాను.

**ఇప్పటికే చాలా సినిమాలు రాశారు.. మీ బలం ఏంటి? మీ జర్నీ గురించి ?**

నాకు సినిమాపై మొదటి నుంచి ఇష్టం ఉండేది.. రైటింగ్ అంటే ప్యాషన్ .సినిమాలకు రాకముందే నేను రాసిన రెండు నవలలు పబ్లిష్ అయ్యాయి... ఇంజనీరింగ్ పూర్తిచేసిన తర్వాత కొన్నాళ్లు ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లాను.. తర్వాత సినిమాల్లో పనిచేయాలని హైదరాబాద్‌కు వచ్చాను.. మొదట కొండా కృష్ణంరాజు గారికి ఒక కథ చెప్పాను.. ఆయనకు నచ్చింది. ఆయన చైతన్య దంతులూరి గారికి విన్పించారు.. ఆయనికీ నచ్చింది.. ముందు ఆయన రాసుకున్న కథకి డైలాగులు రాయమన్నారు. అలా బసంతి మూవీకి రాశాను.. అక్కడి నుంచి ప్రయాణం మొదలైంది..

**రావణాసుర జోనర్ ఏంటి? ఎలాంటి కథ?**

రావణాసుర థ్రిల్లర్ మూవీ.. రవితేజగారిసినిమాలో ఉండే ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ,. సాంగ్స్, ఫన్, అన్నిఎలిమెంట్స్ ఉంటూనే మరో డిఫరెంట్ ఎలిమెంట్ ఉంటుంది.

**రావణాసురుడు కొందరు దృష్టిలో హీరో..ఇందులో రవితేజ నెగిటివ్ షేడ్ ఉన్న హీరో అనుకోవచ్చా?**

రావణాసురుడు కొన్ని మంచి లక్షణాలు ఉన్నాయి... అతను తపసున చేశాడు.. వీణ విద్వాంసుడు.. చెల్లెలు అంటే చాలా ఇష్టం.. తన రాజ్య ప్రజలను బాగాచూసుకున్నాడు.. కాంచన లంకను కట్టాడు.

**రవితేజ రచయితకి ఇచ్చే సలహాలు ఎలా ఉంటాయి? ఎలా హెల్ప్ అవుతాయి?**

రావణాసుర కథ ఐడియా రవితేజగారితో డిస్కస్ చేస్తున్నపుడే వచ్చింది. ఆయన ఇచ్చిన ఇన్‌పుట్స్ వలనే ఫారియా, రవితేజ గారి మధ్య వచ్చే సీన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చాయి..

**దర్శకత్వం చేయాలని ఉందా?**

దర్శకత్వం చేయాలని ఉంది. అదే అంతిమ లక్ష్యం కదా... కానీ అపుడే కాదు..రచయితగా చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయి.. ప్రస్తుతం రచనపై దృష్టిపెట్టాను.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

కళ్యాణ్‌రామ్‌గారి 'డెవిల్' విడుదలకు రెడీ అయ్యింది.. టైగర్ నాగేశ్వరరావు కి మాటలు రాశాను.. పుష్ప2 కోసం వర్క్‌చేస్తున్నా.. ఇంకొన్ని సినిమాలు చర్చల్లో ఉన్నాయి.

## డాక్టర్ నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'



నవరసరాయ డాక్టర్ నరేష్ వికె పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్న సందర్భంగా తాజాగా గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. ఈచిత్రంలో నరేష్‌కు జోడీగా పవిత్రా లోకేష్ నటిస్తున్నారు. మెగా మేకర్ ఎంఎస్ రాజు ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. తెలుగు, కన్నడ, భాషల్లో రూపొందుతున్న ఈచిత్రంలో లెజండరీ ప్రొడక్షన్ బ్యానర్ విజయ కృష్ణ మూవీస్‌ను నరేష్ పునఃప్రారంభించారు.. ఈచిత్రం టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనంగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మళ్లీ పెళ్లి అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఓ అందమైన ఇంటిముందు పవిత్ర లోకేష్ ముగ్గు వేస్తుండగా, సాంప్రదాయ దుస్తుల్లో నరేష్ ఆ ముగ్గు వేయటానికి అనందంగా చూస్తూ కన్పిస్తున్నారు.. ఈ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది.. సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది.. నరేష్,పవిత్ర అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోంది.. సీనియర్ నటి జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.. ఈ వేసవిలో సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

## 'యమ డ్రామా' టైటిల్ ఆవిష్కరణ



యముడి పాత్రను సెంటరన ఆఫ్ అట్రా క్షన్‌గా చేసుకుని సోసియో ఫాంటసీ కథాంశంతో వచ్చిన చిత్రాలన్నీ ప్రేక్షకుల ఆదరణ పొందాయి.. ఆ కోవలో అన్ని వయస్సుల వారిని ఆకట్టుకునేలా యమ డ్రామ చిత్రాన్ని మలిచిన యూనిట్‌కు అభి నందనలు తెలియజేస్తున్నానని ప్రముఖ నటి విజయశాంతి అన్నారు.. ఫిల్మీ మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య , సుదర్శన్ రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ, నేహాదేశ్ పాండే, హామీద హీరోయిన్లుగా నటిస్తున్నారు. టి.హర్షచౌదరి దర్శకత్వం వహిస్తున్నారు.. తోటకూర శివరామకృష్ణారావు నిర్మించిన ఈసినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది.. ఈచిత్రం టైటిల్ లోగోను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీనటి విజయశాంతి ఆవిష్కరించారు.. అనంతరం ఆమె మాట్లాడారు. నేటి ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని యూత్‌ఫుల్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టుగా తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు హర్షచౌదరి, నిర్మాత టి.శివరామకృష్ణారావు మాట్లాడారు. సాయికుమార్, పోసాని, శివన్నారాయణ, వేణు వండర్స్, జెన్ని, గౌతంరాజు నటిస్తున్నారు.

## యూత్‌ను టార్గెట్ చేస్తూ 'రేవ్ పార్టీ'



సినిమాకు నేడు గ్లోబల్ మార్కెట్ ఓపెన్ అయ్యింది.. పాన్ ఇండియా స్థాయి నుంచి పాన్ వరల్డ్ స్థాయికి ప్రాంతీయ సినిమా ఎదిగింది.. దానికి తగ్గట్టుగానే ప్రేక్షకుడి ఆలోచన మారింది.. సినిమాను చూసే కోణం మారింది... మూవీ లవర్స్ అభిరుచికి తగ్గట్టుగానే నేటి తరం దర్శకుడు తెరకెక్కించే చిత్రాల్లో ఆ వైవిధ్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది.. వినూత్నమైన సినిమాను అలరించే ప్రేక్షకుల కోసం వస్తున్న సినిమా రేవ్ పార్టీ.. బోనగాని ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బోనగాని దర్శకత్వ సారధ్యం లో పాన్‌ఇండియాస్థాయిలో తెరకె క్కుతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో చిత్రీకరణ జరుపుకోవటానికి సిద్ధ మైంది.. ఉగాది సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్, టైగర్‌నాగేశ్వర్ దర్శకుడు వంశీ, మేజర్, గూఢచారి డైరెక్టర్ శశికిరణ్ తిక్కా, యుఎఫ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ చిత్రంతో క్రిష్ సిద్ధిపల్లి హీరోగా నటిస్తున్నారు.. దర్శకుడు రాజు మాట్లాడుతూ, ఒకే షెడ్యూల్‌లో ఈచిత్రాన్ని పూర్తిచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

## 'నారాయణ అండ్ కో'

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల ప్రస్తుతం చిన్న పాపిశెట్టి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం టైటిల్‌ను విడుదల చేశారు.. ఈచిత్రానికి నారాయణ అండ్ కో అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హీరో, అతని కుటుంబాన్ని పరిచయం చేస్తోంది. ఇది ఒక విలక్షణ మైన కుటుంబ కథా చిత్రం.. ఆమని, దేవిప్రసాద్ ఇద్దరు అబ్బాయిల తల్లిదండ్రులుగా నటించారు. హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ పార్ట్‌పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది..



## రాహుల్‌గాంధీపై తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గపు చర్య

రణస్థలం, మార్చి 24 ప్రభాతవార్త



కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గపు చర్యని ఆపార్టీ ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ కొత్తకోట్ల సింహాద్రినాయుడుఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అవినీతి అక్రమాలనరాహుల్‌గాంధీ ఎదురిస్తున్నాడనే అక్కసుతో రెండేళ్ల జైలు శిక్ష పడేలా తీర్పు ఇప్పించారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ తాత, తండ్రప్రజల కోసం జైలు జీవితం గడిపినవారన్నది చరిత్ర చెబుతోందన్నారు. బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీపై తప్పుడు కేసులు బనాయించడంపెసరికాదని తక్షణమే కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీకి ఎటువంటి ఇబ్బంది ఎదురైనాతీవ్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ కొత్తకోట్ల లక్ష్మి, ఎచ్చెర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆబోతులజగదీష్‌నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ మీసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులను సన్మానించిన పాణీకుమార్

రణస్థలం, మార్చి 24 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లిలో శ్రీ ఫార్చ్యూన్ గ్రాండ్‌లో శుక్రవారం ఆత్మీయ సమావేశంజరిగింది. ఈ సందర్భంగా వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్యను శ్రీకాకుళం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజిల్లా వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగమూడు జిల్లా అధ్యక్షులు పృద్వీ, సుబుది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీ....



రణస్థలం, మార్చి 24 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలో సుగ్గు గోవింద ఇంట్లో శుక్రవారం ఉదయం 11గంటల సమయంలో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలోముగ్గురు వ్యక్తులు వచ్చి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న బీరువాను పగలుకొట్టి 10తులాల బంగారం, అరకేజి వెండి, రూ.20నగదఅపహరించారు. ఈ విషయాన్ని పక్కంటి మహిళ గుర్తించడంతో చోరీకి పాల్పడిన వ్యక్తులు పరారయ్యారు. చోరీ విషయాన్ని జెఆర్‌పురంపోలీస్‌స్టేషన్‌కు బాధితుడు గోవింద పిర్యాదు చేయడంతో జెఆర్‌పురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శ్రీకాకుళం డీఎస్పీమహేంద్ర చోరీ కాబడ్డ ఇంటిని పరిశీలించారు. క్లీస్‌టీమ్ వేలిముద్ర వివరాలను సేకరించారు. జెఆర్‌పురం ఎస్ఐ రాజేష్ కేసు నమోదు

## పాతపట్నం అమ్మవారి మండప నిర్మాణానికి 'గోగుల' ఆర్థిక వితరణ

కొత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ అపోజిట్ కాలనీ పరిధిలోని భీమవరంలోని శ్రీశ్రీశ్రీ పాతపట్నం అమ్మవారిఆలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం కొత్తూరు గ్రామానికి చెందిన స్వర్గీయ గోగుల చెల్లంనాయుడు కుమారుడు గోగుల వరప్రసాదరావు నాయుడు మాధవి (ఎఎంసి చైర్మన్) దంపతులు తన తండ్రి జ్ఞాపకార్థం శ్రీశ్రీశ్రీ పాతపట్నం అమ్మవారి మండప నిర్మాణానికి రూ.50వేల రూపాయలను గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు చేతుల మీదుగా భీమవరం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు గూనభద్ర ఆర అండ్‌ఆర్ సర్పంచ్ భీమవరం గ్రామస్తులు మరియు అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు 'గోగుల' కుటుంబానికి పాతపట్నం అమ్మవారి ఆశీస్సులు నిత్యం చేకూరాలని ఆకాంక్షించినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు.

## కృష్ణవేణి కుటుంబానికి బాసటగా ఎన్‌పిహెచ్‌ఆర్‌సి

కవిటి,మార్చి24(ప్రభాతవార్త):



మండలం పొందూరుపుట్టుగ గ్రామానికి చెందిన పొందూరు కృష్ణవేణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది.భర్త వలసబాట పట్టి సుదూర ప్రాంతాలో కుటుంబ భారాన్ని మోయలేకపోతున్నాడు.దీంతో ఆ కుటుంబం ఆర్థికంతో అలమటిస్తుంది.పరిస్థితిని తెలుసుకున్న నేషనల్ పెడరేషన్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి జగన్ స్పందించి కృష్ణవేణి కుటుంబానికి బాసటగా నిలిచారు.ఈమేరకు శుక్రవారంనాడు పొందూరుపుట్టుగ గ్రామానికి చేరి ఆ కుటుంబానికి రెండునెలలకు సరిపడే నిత్యావసర వస్తువులు అందజేసారు.ఈ కార్యక్రమములో బల్ల జానకిరావుతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అరుణ కుటుంబానికి వెన్నుదన్నుగా ఎస్‌జిఐఎఫ్

కవిటి,మార్చి24(ప్రభాతవార్త):



మండలం రాజపురం మోడల్‌పాఠశాలలో వంటమనిషిగా పనిచేస్తూ గుండెపోటుతో మృతిచెందిన అరుణ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచారు ఎస్‌జిఐఎఫ్.మండలం రాజపురంలో మోడల్‌పాఠశాలలో పనిచేస్తున్న అరుణ జబేలకలలో ఉండగా గుండెపోటుతో మృతిచెందింది.భర్తకూడా వృద్ధాప్యంలో ఉండడంతో ఆకుటుంబం రోడ్డున పడింది. వీరికి ఇద్దరు కుమార్తెలు మాత్రమే.పెద్దకుమార్తె సీనియర్ ఇంటర్,చిన్న కుమార్తె పదవతరగతి.వీరి కుటుంబం అంతా నేటివరకు అరుణ జీతంపైనే.ఆటువంటి అరుణ మరణించడంతో ఆకుటుంబం యావత్తు రోడ్డున పడింది.పరిస్థితిని తెలుసుకున్న ఎస్‌జిఐఎఫ్ శుక్రవారంనాడు వెళ్ళి అరుణ కుటుంబానికి 8వేల రూపాయల ఆర్థిక సహకారం అందించింది.అలానే దాతలు ఎవరైనా ఉంటే ఈ కుటుంబానికి ఆదుకోవాలని ఎస్‌జిఐఎఫ్ ప్రతినిధులు కోరారు.

## భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే



కవిటి,మార్చి24(ప్రభాతవార్త):

భవిష్యత్తు అంతా తెలుగుదేశంపార్టీదేనంటూ మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్ అన్నారు.ఈమేరకు శుక్రవారంనాడు గురువారంనాడు ఎమ్మెల్యేలనుంచి ఎన్నికొబడ్డ ఎంఎల్‌సి తెలుగుదేశం అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపు సందర్భముగా వారంతా కవిటిబాపూజీసెంటర్‌లో శుక్రవారంనాడు సంబరాలు నిర్వహించి బాణసంచాలు కాల్చారు.ఈ సందర్భముగా మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,అలానే మాజీ జిల్లాకోఆప్షన్ సభ్యులు చంద్రబాబునాయుడులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కావడం ఖాయం అంటూ వారంతా తెలిపారు.ఇందుకు నిదర్శనం పట్టభద్రుల ఎన్నికలు నేడు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎన్నికలే నిదర్శనమంటూ వారంతా ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసి పొందల ప్రకాష్‌రావు,మండలపార్టీ అధ్యక్షులు మణిచంద్రప్రకాష్,మాజీ మండలకోప్షన్ బాబాదేవరాజ్,ఎంపిటిసి ప్రతినిధి సంతోష్ పట్నాయక్,మాజీ ఎంపిటిసి బార్ల చిన్నబాబు,దేశంనేతలు బెందాళం సురేష్,గొరకల రామారావులతోపాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.అలానే తిరుమలరావుకు బదులు చంద్రబాబునాయుడుపార్టీ ప్రధానకార్యదర్శి పదవిని అందించారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త



2023-24 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని మాట్లాడారు. అభివృద్ధివరంగా అట్టడుగున ఉన్న పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పారదర్శక పాలనలో తన నియోజకవర్గంలో అభివృద్ధిని వివరించారు. మహిళా సాధికారతకు జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న చారిత్రక నిర్ణయాలను వివరిస్తూ ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అనివార్య కారణాల వలన పాతపట్నం నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను సత్వరమే పరిష్కరించమని అసెంబ్లీలో కోరారు.

## ఎఫ్‌పిఒ సభ్యులకు సంఘ బలోపేతానికి అవసరమయ్యే అంశాలపై శిక్షణ

కొత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల బాపూజీ స్వచ్ఛంద సేవా సంస్థ (బెడ్స్) శిక్షణ కార్యాలయంలో శుక్రవారం సంస్థ (బెడ్స్) హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ పరిధిలోని పాతపట్నం, కొత్తూరు, మెళియాపుట్టి మండలాలకు చెందిన శ్రీకూర్మలక్ష్మి మరియు గిరి చైతన్య రైతు ఉత్పత్తిదారుల సంఘాల బిఒడిలు సభ్యులతోపాటు పలువురు గిరిజన రైతులకు ఎఫ్‌పిఒ బలోపేతానికి అవసరమయ్యే పలు అంశాలపై శిక్షణ కల్పించారు. బి.ఆనందరావు, జె.వి.రమణ శిక్షణ కల్పించారు. ఈ మేరకు ప్రధానంగా ఎఫ్‌పిఒ పటిష్టానికి అవసరమయ్యే యాజమాన్య పద్ధతులు, పుస్తక నిర్వహణ విధులు, బాధ్యతలు తదితర అంశాలపై హాజరైన సభ్యులకు అవగాహన కల్పించారు. వీటితో పాటుప్రాజెక్ట్ ద్వారా గిరిజన రైతుల సుస్థిర జీవనోపాదుల మెరుగుదలకు గత రెండేళ్లుగా సంస్థ అందించిన జీడి, మామిడి మొక్కల సంరక్షణ పద్ధతుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మండల గత శిక్షణలో ఇచ్చిన అంశాలపై పునశ్చరణ చేశారు. కార్యక్రమంలో బెడ్స్ కార్యదర్శి వేమకోటి సాంబమూర్తి రెడ్డిగారు పర్యవేక్ష బి.ఆనందరావు, జె.వి.రమణ, బెడ్స్ హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ టీమ్ లీడ్ జగన్నాథ్ బెహరా, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు ఆర్.హేమలత, ఎస్.అప్పన్నలతో పాటు మూడు మండలాలకు చెందిన 31 మంది గిరిజన రైతులు హాజరయ్యారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

సంతబొమ్మాళి, మార్చి 24 ప్రభాతవార్త



ప్రపంచ క్షయ టిబి నివారణ దినం సందర్భంగా మండలంలో దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన వారు భయపడకుండా ఉండాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్నవారికి ప్రభుత్వమే మందులు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. వ్యాధిగ్రస్తుడు దగ్గుతున్నప్పుడు, తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా గాలిలో మైక్రో బాక్టీరియా ట్యూబర్ క్యూలోసిస్ వ్యాధి కారక క్రిముల ద్వారా ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. క్షయ వ్యాధిక బలమైన మందులతో నివారణ ఉందని అవగాహన కల్పించారు. ఛాతినొప్పి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, జ్వరం, వారానికి మించి దగ్గు లక్షణాలు ఉన్నచో దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో తేమ పరీక్ష ద్వారా ఉచిత వ్యాధి నిర్ధారణ చేసుకోవచ్చని సూచించారు. ఈ ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని దండుగోపాలపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధిని అంతమొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గతంలో కన్నా క్షయపై అవగాహన కల్పించడంతో గ్రామాల్లో తగ్గుముఖం పట్టిందని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుధీర్, ఎంపీ హెచ్ఈఓ ప్రసాదరావు, ఫార్మాసిస్ట్ సుబ్రహ్మణ్యం, స్టాఫ్ నర్సులు సావిత్రి, శ్రీదేవి, ఎఎన్ఎం నాగవేణి, కళ్యాణి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. :

## కంచిలిలో తెలుగుదేశం విజయోత్సవ వేడుకలు

కంచిలి, మార్చి 24 ప్రభాతవార్త



నిన్న జరిగిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కోటాలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించినందుకు కంచిలి మండల దేశం పార్టీ నాయకులు విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు బుడ్డెపుకామేష్‌రెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలంతా వైఎస్సార్ పాలనపై విసిగి వేసారిపోయారని చంద్రబాబు నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్ని కుతంత్రాలు పన్నినా తెలుగుదేశం పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. కార్యక్రమంలో మాదిన రామారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, మద్దిల భాస్కరరావు, బొడ్డ హరిబాబు, పైల సూర్యనారాయణరెడ్డి, మురళీమోహన్ పట్నాయక్, పూర్ణచంద్ర, పైల మన్మధరావు, పూనా రవికుమార్, సనపల కామేష్, పూర్ణ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా వైఎస్సార్ ఆసరా సంబరాలు

మందస, మార్చి 24 ప్రభాతవార్త



సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా బేతాళపురం గ్రామంలో శ్రీపెద్దమ్మతల్లి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎపిఎం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నామని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు. బేతాళపురం డ్వాక్రా మహిళలకు సిఎం జగన్మోహన్‌రెడ్డి మూడు విడతల ద్వారా ఒక కోటి 12 లక్షల 77వేల 402 రూపాయలను జమ చేయడం జరుగుతుంది. ఒక్క రూపాయి కూడా అవినీతికి త్రోవ లేకుండా ఇత మంచి సంక్షేమ పాలన అందిస్తున్నందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి, స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి, జగన్నాయకులు విగ్రహాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. మంత్రి డాక్టర్ అప్పలరాజు మరో రెండు నెలల్లో 50కోట్ల రూపాయలతో 200 పడకల ప్రభుత్వ కిడ్నీ ఆసుపత్రి ప్రారంభిస్తున్నందుకు పంచాయతీ ప్రజలు తరపున పాదాభివందనం తెలుపుతున్నాము. కార్యక్రమంలో సర్పంచ్ సింహాద్రి, పాపారావు, మనోజ్, కపిల్, నారాయణ, మోహన్ పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4,37,519లు

జలుమూరు, మార్చి 24 ప్రభాతవార్త



దక్షిణకాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి వారి హుండీని శుక్రవారం ఉదయం 11 గంటలకు హుండీ లెక్కింపు ద్వారా రూ.4,37,519లు ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ ప్రభాకరరావు తెలిపారు. మూడు నెలల ఇరవై రోజులకు గాను ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు, గ్రామస్తులు సత్యసాయి సేవా సమితి కోమనాపల్లి వారి సమక్షంలో హుండీ తెరిచి లెక్కింపు జరిగిందని ఇఒ ప్రభాకరరావు తెలిపారు.



## అకాల వర్షంతో అపార నష్టం

గార, మార్చి 24 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలతో పెసర, జొన్న, మిరప పంటలు దెబ్బతిన్నాయి. రైతులు పండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో ఈ దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి చేసి మదుపులు పెట్టన పంట దెబ్బ తినడంతో రైతులు పూర్తిగా నష్టపోయారు.

## ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

వీరఘట్టం, మార్చి 24 ప్రభాతవార్త



ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ఇక వైకాపా ప్రభుత్వానికి ఇంటి బాట తప్పదని పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆరాచక వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. శాసనసభ కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందిన పంచుమర్తి అనురాధ విజయంతో తెలుగుదేశం పార్టీలో నూతనోత్సవంతో ప్రజల్లో మార్పు మొదలైందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోరుకునే వారందరూ తెలుగుదేశం పార్టీ గెలవాలనీ కోరుకుంటున్నారన్నారు. దాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం అవినీతి, దోపిడీ, అక్రమాలను ప్రజలంతా గమనిస్తున్నారనీ అన్నారు. ఈ శాసన మండలి ఎన్నికల్లో తేటతెల్లం కావడంతో వైసిపి నేతల్లో గుబులు మొదలైందన్నారు. ప్రధానరహదారిలో సైకో పోవాలి... సైకిల్ రావాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ ఉత్సహంగా కేక్‌ను కట్ చేసి ఆనందాని ్న పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్నేన అప్పలనాయుడు, పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మండల శాఖ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్, బల్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఒత్తిడిని జయించండి

సోంపేట, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలో సిరిమామిడి పంచాయతీ పరిధిలో గల ఎర్రముక్కాం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిపారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు చక్కగా రాసి పాఠశాల స్థాయిని జిల్లాస్థాయిలో చాటి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఉత్తరాంధ్రలో పేరుపొందిన శ్రీబాసర విద్యాసంస్థల చైర్మన్ పూడి రమేష్ సుమారు 45 మంది విద్యార్థులకు పరీక్షలు రాసే అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు మరియు పొడవు స్కేళ్లు అందేలా పాఠశాలప్రధానోపాధ్యాయులు రమేష్‌కి 45 సెట్స్ అందజేశారు. శ్రీబాసర సంస్థల అధినేతకి సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ పుక్కళ్ల సరోజిని మరియు ఉపాధ్యాయులు అభినందించారు. 10వ తరగతి విద్యార్థులతో మిగతా తరగతిలో విద్యార్థులు జ్ఞాపకాలను పంచుకున్నారు. భోజన విరామం అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మహిళా రైతులే మహారాణులు : ఎపిఎం కూర్మారావు

ఆమదాలవలస, మార్చి 24 ప్రభాతవార్త



నాడు గ్రామీణ ప్రాంతంలో రైతే రైజు అన్న నానుడి. నేడు మహిళా రైతులే మమారాణులుగా మారిపోతున్నట్లు వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో రేణుకా మొహరాన్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి వ్యవసాయ అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం లిమిటెడ్ రిజిస్ట్రేషన్ కోసం మండలంలో గల అన్ని గ్రామాల నుంచి సమావేశమైన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగులో పాల్గొని మాట్లాడారు. నేడు ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ, ప్రతి కుటుంబంలో మహిళను యజమానురాలుగా భావించి రేషన్‌కార్డులు, గృహనిర్మాణ ఇళ్ల పట్టాలు, మహిళల పేరున కేటాయించినట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఈ రోజు సమాజంలో తలెత్తుకుని జీవించేలా, తమ పిల్లలను చక్కగా చదివిచుకోవడానికి వీలు కలిగేలా ప్రభుత్వం అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత వంటి ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేవలం మహిళలకే ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నేడు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ ఆధార కుటుంబాలలో జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి వ్యవసాయంతో పాటు పశుపోషణ, ఉద్యాన పెరటి తోటల పెంపకం, చిరుధాన్యాలను పండించడం, నాబార్డ్ వారి సహకారంతో వ్యవసాయ మరియు గ్రామీణ ఉత్పత్తుల ఉత్తమ మార్కెటింగ్ సౌకర్యం, సులభమైన పరపతి, ప్రభుత్వ పథకాలు లభ్యత, ఎంపిక చేయబడిన వ్యవసాయ ఉత్పత్తులకు విలువల పెంపు ద్వారా సభ్యుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించుట ద్వారా మహిళా రైతులే మమారాణులు కావాలన్న ఆశయం అందరూ సమిష్టి కృషితో సాధించాలని వివరించారు. మెరుగైన యాజమాన్యం, యాంత్రీకరణ చేపట్టడానికి అవసరమైన అవగాహన కల్పించడం మరియు పరపతి నిధుల సమకూర్పునకు వీలుగా అన్ని గ్రామాల్లో మహిళా రైతులతో సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, మండల సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చంద్రబాబు నాయకత్వం కోరుకుంటున్నారు

గార, మార్చి 24 ప్రభాతవార్త

ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మాజీ ఎంపిటిసి జల్లు రాజీవ్ అన్నారు. శుక్రవారం గారలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలు తర్వాత మళ్లీ ఎంఎల్‌సి ఎన్నికల్లో దేశం పార్టీ విజయం సాధించడంతో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో దేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈయనతో పాటు పొట్నూరు కృష్ణమూర్తి, ఎల్.రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## గ్రామీణ పరిశ్రమలపై అవగాహన సదస్సు

నరసన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త



పట్టణంలోని గొండువీధిలో శుక్రవారం ఖాధీ మరియు గ్రామీణ పరిశ్రమల కేంద్రాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ అవగాహన సదస్సుకు విచ్చేసిన కెవిఐసి నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మరింత ఉత్సాహాన్ని కలిగించారు. ఖాదీ బోర్డు ఎడి ధర్మారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన గూర్చి వివరించారు. నరసన్నపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు రుణాలు మంజూరు చేయుటకు వివరాలు తెలియజేస్తూ సహకారం అందిస్తామని చెప్పారు. మురపాక సన్యాసిరావు ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన వారికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందడుగు వేసేటట్లుగా ప్రోత్సహించాలని కోరారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ఔత్సాహిక పారి శ్రామికవేత్తలకు శ్రీరామదాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తర్ర రామదాసు తమ ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలు అందించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## పోలీసుల తీరుకు వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన

కొత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త



విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో న్యాయవాది అత్తమూరి వెంకటభగవాన్‌పై పోలీసుల తీరుకు నిరసనగా కొత్తూరు బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. కొత్తూరు బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపిన సమాచార ప్రకటన మేరకు అత్తమూరి వెంకట భగవాన్ కుమార్తె (మైనర్ బాలిక)పై ఇటీవల జరిగిన లైంగిక దాడిపై ఓ వ్యక్తిపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన న్యాయవాది వెంకట భగవాన్‌కు భవానీపురం స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దిశా పోలీసులకు రిపోర్ట్ చేయమని సలహా ఇచ్చి వెనక్కి పంపిన సిఐ తిరిగి న్యాయవాదిపై అక్రమ కేసు బనాయించడాన్ని కొత్తూరు బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా పోలీసుల తీరును తీవ్రస్థాయిలో తప్పుబట్టారు న్యాయవాది పట్ల పోలీసుల తీరును ఆక్షేపిస్తూ జరిగిన ఘటనకు నిరసనగా విధులు బహిష్కరిస్తూ కొత్తూరు కోర్టు ఆవరణలో ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. ధర్నా సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు మాట్లాడుతూ సదరు న్యాయవాదిపై బనాయించిన అక్రమ కేసును తక్షణమే ఎత్తి వేయాలన్నారు. అలాగే న్యాయవాది కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతోపాటు రాజస్థాన్ మాదిరి న్యాయవాదుల రక్షణ చట్టాలు తీసుకు రావాలని ప్రభుత్వాన్ని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.సుధాకర్ సభ్యులు ఆర్.ఉమామహేశ్వరరావు రాద రాజు, ఎ.ధర్మారావు, జి.ఫల్గుణరావు, సిహెచ్.రవికిరణ్, వి.ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

కోటబొమ్మాళి, మార్చి 24 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థి విజయం సాధించడం, అలాగే ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా పంచుమర్తి అనూరాధ విజయం సాధించడంతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సహం కలిగింది. గురువారం రాత్రి నూతనంగా నిర్మాణం చేపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కోటబొమ్మాళి ప్రధాన రోడ్డు కూడలిలో నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు యలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గుండు లక్ష్మణరావు, సిమ్మ నారాయణరావుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.



## ఇంగ్లీష్ పరిజ్ఞానం ఎంతో అవసరం

ఇచ్ఛాపురం, మార్చి 24 ప్రభాతవార్త

ఇంగ్లీష్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ అన్నారు. స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ఇంగ్లీష్ టెస్ట్ నిర్వహించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులకు పోటీ పరీక్షలకు ఇంగ్లీష్ అవశ్యమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికేట్లును అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి, హెచ్ఎం సురేఖ పట్నాయక్, ఇందిరారెడ్డి, కెసిపూరి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిసోలలో అగ్నికుల క్షత్రియ మహాయజ్ఞం

ఇచ్ఛాపురం, మార్చి 24 ప్రభాతవార్త



ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు గ్రామం గిరిసోలలో అఖిలోక్కల అగ్నికుల క్షత్రియ మహామండలి సంఘం 7వ మహాసభ పురస్కరించుకుని యజ్ఞం నిర్వహించారు. గంజాం జిల్లా గొలబంద కేంద్రంగా ఉన్న ఈ సంఘం రెండు రోజుల పాటు మహాసభలు నిర్వహిస్తున్నాయి. కులరాజు మర్ల నాగరాజువర్మ ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహిస్తున్నారు. సుమారు 50 పరిసర గ్రామాల అగ్నికుల క్షత్రియులు యజ్ఞంలో పాల్గొన్నారు.



## పట్టణంలో కుక్కల స్వైరవిహారం

పాలకొండ, మార్చి 24 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలో గత కొన్ని నెలలుగా కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఏ వీధిలో చూసినా శునకాలు భయాందోళన కలిగిస్తున్నాయి. శుక్రవారం తెల్లవారు జామును కుక్కలు స్వైరవిహారం చేసి ఏలాం జంక్షన్‌కు చెందిన జోలయ్య మేకల పెంపకం దారుడు పెంచుకున్న సుమారు 10 మేకపిల్లలపై దాడి చేశాయి. దీంతో మేకపిల్లలు అన్నీ మృతిచెందగా పెంపకం దారుడు లబోదిబోమని వాపోతున్నారు. ఇక పట్టణంలో ఎక్కడ చూసినా కుక్కలు, పందుల విహారం కనిపిస్తోంది. స్థానిక ఏలాం కూడలి నుండి దుర్గగుడి జంక్షన్ వరకు మెయిన్‌రోడ్డుపైనే రోడ్డుకు ఇరువైపులా పదుల సంఖ్యలో కుక్కలు విహారం చేస్తూ నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వాహనాలు నడిపేటపుడు ఈ కుక్కలు అడ్డగా రావడంతో ఎన్నోమార్లు పలు ప్రమాదాలు సంభవించడం పలువురు తీవ్రగాయాల పాలవ్వడం ఇక్కడ షరా మామూలైంది. ఇక ప్రజలు నడకదారిన వెల్లాలంటే ఎక్కడ దాడికి పాల్పడతాయోనన్న ఆందోళనలో జనావాసాలు తిరుగాడుతున్నారు. ఇంత తెలిసినా పాలకొండ నగరపంచాయతీ అధికారులు వీటిపై చర్యలు తీసుకోవడం లేదన్న వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలు ప్రమాదాలు సంభవిస్తున్నా, పలు దాడులు జరుగుతున్నా, ఆస్తినష్టం సంభవిస్తున్నా నగరపంచాయతీ అధికారులు చీమకుట్టినట్టయినా లేకపోవడంతో పలువురు ఆక్షేపిస్తున్నారు. అలాగే పలు కాలనీల్లో, వీధుల్లో కుక్కలు ఎక్కడ చిన్నారులపై, జనావాసాలపై దాడులకు పాల్పడుతాయోనన్న ఆందోళనల మధ్య జీవనం కొనసాగిస్తున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు పంచాయతీ కమిషనర్‌ను కోరుతున్నారు. మరో వైపు జంతువులపై క్రూరత్వాని ప్రదర్శించరాదని అధికారులు చెబుతుండడం విశేషం

## జంతువులపై అమానుష ప్రవర్తన ప్రదర్శించవద్దు

పాలకొండ, మార్చి 24 ప్రభాతవార్త



జంతువుల పట్ల క్రూరత్వాన్ని, అమానుష ప్రవర్తనను ప్రదర్శించరాదని పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో జంతువుల సంక్షేమ, నిరోదక చట ంపై పశుసంవర్ధకశాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్షించారు. జంతుసంరక్షణ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. 1960 చట్టం ప్రకారం జంతువుల అక్రమ రవాణా చేయడం చట్టవిరుద్ధమన్నారు. మండలాల వారీగా ఎస్‌పిసిఎ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జంతువుల జనన నమోదు వివరాలు తెలపాలన్నారు. ప్రతి ఒక్కరు జంతువుల పట్ల స్నేహబావంతో మెలగాలని, వాటికి ఎటువంటి హానీ కలింగంచరాదన్నారు. కార్యక్రమంలో డిఎసపి జివి క్రిష్ణారావు, ఎడి పి.మాణిక్యారావు, వెటర్నరీ అసిస్టెంట్ బి.సిద్దార్ధ, కమిటీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ సరే ్వశ్వరరావు, పాలకొండ సిఐ కె.మురళీధర్, డిఎల్‌పిఒ జె.రామప్రసాదరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ.లావణ్య, అదనపు ల్యాబర్ అధికారి కిరణ్ చంద్ర, దేవాలయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎస్.రామారావు తదితరులున్నారు.

## నీలమణి దుర్గ అమ్మవారి ధర్మహుండీ లెక్కింపు

పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం దేవాదాయ ధర్మదాయ శాఖ శుక్రవారం 84 రోజులకు గాను హుండీ లెక్కించగా 10,11,709 రూపాయలు భక్తుల ద్వారా ఆదాయం వచ్చింది. ఈ లెక్కింపు శ్రీకాకుళం సహాయ కమిషనర్ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ జివిబిఎస్ రవికుమార్ సమక్షంలో జరగ్గా ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వాసుదేవరావు, ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృ ష్ణారావు, ఆలయ అర్చకులు, జి.సంతోష్‌కుమార్, ఎక్స్ అఫీ షియో, ప్రదీప్ యువసేన సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


**పేరు మార్పు**

నేను సర్వీస్ నెంబర్ : 15209102N, ర్యాంక్ Hav, (OPR) పేరు : మూకళ్ళ శ్రీనివాసరావు, (MUKALLA SRINIVASA RAO) ప్రస్తుత సర్వింగ్ నెం.191 FD Regt కార్గిల్ జమ్ము & కాశ్మీర్ వద్ద. నా భార్య పేరు : మూకళ్ళ విజయ బదులుగా (MUKALLA VIJAYA) మూకళ్ళ విజయలక్ష్మి (MUKALLA VIJAYA LAKSHMI) అని తప్పుగా నా ఆర్మీ సర్వీస్ రికార్డులలో నమోదు చేయబడింది. ఆమె సరియైన పేరు మూకళ్ళ విజయ (MUKALLA VIJAYA), W/o మూకళ్ళ శ్రీనివాసరావు అని నా ఆర్మీ రికార్డులలో సరి చేయవలెనని కోరుచున్నాను. అఫిడవిట్ నెం.DB 532993 తేదీ : 24-03-2023 అన్ని ప్రయోజనాల కోసం.





Electric Sunroof


Head Up Display


Wireless Charging Dock


360 View Camera


SmartPlay Pro+ with Surround Sense


6 Airbags


Interior Ambient Lighting


Next Gen Suzuki Connect

BREZZA

*E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP*

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI**: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.